PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 211 | విజయవాడ, బుధవారం 6 మార్చి 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 6 March 2024 | Rs

అరటి రైతు దిగాలు

- కర్పూర రకం రూ.150 నుంచి రూ.200
- ఊరటనివ్వని శివరాత్రి, పెళ్లిళ్ల సీజన్

లోపలి పేజీల్లో..

ఉత్తరప్రదేశ్‌లో దళితులపై బిజెపి దమనకాండ



యుపిలో పోలీసు కాల్పుల్లో చనిపోయిన పదో తరగతి విద్యార్థి సోమేష్ కుమార్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు సుభాషిణి అలీ

- పార్క్ అభివృద్ధి పేరిట జరిగిన దారుణంపై సిపిఎం దిగ్భ్రాంతి
- పోలీసు కాల్పుల్లో చనిపోయిన విద్యార్థి కుటుంబానికి పరామర్శ

7

మెగా సిటీగా విశాఖ

పదేళ్లలో రూ.1.05 లక్షల కోట్ల పెట్టుబడులు

- విజన్ విశాఖ డాక్యుమెంట్ విడుదలలో సిఎం జగన్
- రెండవ సారి సిఎంగా ఇక్కడే ప్రమాణం, పాలన



విజన్ విశాఖ డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తున్న సిఎం జగన్, మంత్రులు బూడి ముత్యాలనాయుడు, అమర్‌నాథ్, బొత్స, రజని తదితరులు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

రానున్న పదేళ్ల కాలంలో రూ.1.05 లక్షల కోట్ల పెట్టుబడులకు వేదికగా విశాఖను తీర్చిదిద్దనున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించారు. మంగళవారం విశాఖపట్నంలోని రుషికొండ బీచ్, రాడిసన్ బ్లూ హోటల్‌లో మంగళవారం ఆయన విజన్ విశాఖ డాక్యుమెంటును ఆవిష్కరించారు. వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు హాజరైన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని అత్యుత్తమ ప్రగతి కేంద్రాలతో చేయి కలిపి తూర్పు తీరంలో మెగా సిటీగా విశాఖను అభివృద్ధి చేస్తామన్నారు. అగ్రగామి పారిశ్రామికవేత్తలంతా వైజాగ్‌ను ఫిన్-టెక్ క్యాపిటల్‌గా చూస్తున్నారని, అమరావతితో పోలిస్తే వైజాగ్‌ను రాజధానిగా చేయడానికి సహజమైన భౌగోళిక వెసులుబాటు ఉందన్నారు. హైదరాబాద్ - వైజాగ్ - విజయవాడ - బెంగళూరు మధ్య హైస్పీడ్ రైల్ కారిడార్ల కోసం సంప్రదిస్తున్నట్లు తెలిపారు. వీటన్నింటితోపాటు విశాఖకు ముఖ్యమంత్రి వస్తే రానున్న పదేళ్లలో వైజాగ్ దేశంలోని అత్యుత్తమ నగరాలతో పోటీపడుతుందన్నారు. 'వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలుస్తా. సిఎంగా రెండవసారి విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేస్తా. ఎన్నికల తర్వాతే రాష్ట్ర రాజధానిగా విశాఖ ఉంటుంది. ఇక్కడ నుంచే పాలన సాగిస్తా' అని చెప్పారు. ఉత్పత్తి రంగంలో దేశంలోనే మన రాష్ట్రం మెరుగ్గా ఉందని చెప్పారు. విశాఖను 'ఎకనమిక్ గ్రోత్ ఇంజన్'లా మార్చే బాధ్యత తమ ప్రభుత్వానిదన్నారు. దేశాన్ని ఆకర్షించే 'ఐకానిక్ సెక్రటేరియట్' విశాఖలో నిర్మిస్తామన్నారు. రామాయపట్నం, కాకినాడ, మూలపేట, మచిలీపట్నం పోర్టులు భవిష్యత్ ప్రగతిలో ఎంతో కీలకంగా మారనున్నాయని పేర్కొన్నారు. పదేళ్లలో పెట్టుబడుల రాకతోపాటు కారిడార్‌ల అభివృద్ధి, మెట్రో లైన్ ఏర్పాటు, భోగాపురం ఎయిర్‌పోర్టు, ఇవన్నీ రావడం ద్వారా హైదరాబాద్, చెన్నయ్, బెంగళూరుతో పోటీగా విశాఖ ఎదుగుతుందన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం పెరిగిందని, గత నాలుగేళ్లలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. గతేడాది విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్‌లో రూ.13 లక్షల కోట్లకుపైగా 352 ఎంఒయులు జరగ్గా ఆరు లక్షల మందికి ఉపాధి లభించిందని పేర్కొన్నారు. 39 శాతం ఒప్పందాలు ప్లాంట్ల ఏర్పాటు ద్వారా కార్యరూపంలోకి వచ్చాయన్నారు. అనంతరం నగరంలోని పిఎం.పాలెంలో ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యాన జరిగిన 'భవిత' కార్యక్రమాన్ని సిఎం ప్రారంభించారు. పారిశ్రామిక నైపుణ్యాలను అందిపుచ్చుకునే శ్రామికశక్తిని అభివృద్ధి చేయాలన్నారు.

రూ.1,500 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మంత్రులు బొత్స సత్యనారాయణ, అమర్‌నాథ్, విడదల రజని తదితరులు పాల్గొన్నారు.



బిసి డిక్లరేషన్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న చంద్రబాబు, పవన్, అచ్చెన్నాయుడు, కొణతాల తదితరులు

బిసిలకు

50 ఏళ్లకే పింఛను

- పెళ్లి కానుక రూ.లక్షకు పెంపు
- రూ.5 వేల కోట్లతో ఆదరణ
- చట్టబద్ధంగా కులగణన
- డిక్లరేషన్ ప్రకటించిన చంద్రబాబు, పవన్ కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తాము అధికారంలోకి వస్తే బిసిలకు 50 సంవత్సరాలకు పింఛను ఇస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రకటించారు. గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా ఉన్న మైదానంలో మంగళవారం జరిగిన జయహో బిసి సభలో ఈ మేరకు రూపొందించిన బి.సి డిక్లరేషన్‌ను వారు విడుదల చేశారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటామని చెప్పేందుకే సమిష్టిగా డిక్లరేషన్‌ను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో బిసిల దశ, దిశలను మార్చడమే తమ లక్ష్యమని అన్నారు. బిసిలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు చేయడంతో పాటు నెలకు పెన్షన్ రూ.4వేలకు పెంచుతామని చెప్పారు. ఎస్‌సి, ఎస్‌టి తరహాలో ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామని, సామాజిక న్యాయ పరిశీలన కమిటీ ఏర్పాటు చేసి హక్కులను కాపాడతామని అన్నారు. బిసి సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్లలో లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామన్నారు. సబ్‌ప్లాన్ నిధులు బిసిల కోసమే వినియోగించేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్‌ను వైసిపి ప్రభుత్వం 34శాతం నుంచి 24శాతానికి తగ్గించడంతో 16,800 పదవులు బిసిలకు దూరమయ్యాయని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 34శాతం రిజర్వేషన్‌ను పునరుద్ధరిస్తామని తెలిపారు. చట్ట సభల్లో బిసిలకు 33శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. తక్కువ జనాభాతో, ఎన్నికల్లో పోటీచేయలేని వర్గాలను కో ఆప్షన్ సభ్యులుగా, నామినేటెడ్ పోస్టుల్లో అవకాశాలు కల్పిస్తామన్నారు. జనాభా ప్రాతిపదికన కార్పొరేషన్ల ఏర్పాటు, దామాషా ప్రకారం నిధులు కేటాయింపులతోపాటు స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. జగన్ ప్రభుత్వం రద్దు చేసిన ఆదరణ పథకాన్ని తిరిగి రూ.5 వేలకోట్లతో పునరుద్ధరిస్తామన్నారు. హడావిడిగా కాకుండా చట్టబద్ధంగా కులగణను నిర్వహిస్తామని చెప్పారు. శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు జారీ, నియోజకవర్గాల్లోని రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కాలేజీలుగా

మిగతా 7లో

మంత్రి గుమ్మనూరు బర్తరఫ్

- గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం
- టిడిపిలో చేరిక

2

ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి

- ఆయనతో పాటు మరో ఐదుగురు కూడా నిర్దోషులే
- బొంబాయి హైకోర్టు తీర్పు



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ యూనివర్శిటీ మాజీ ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబాకు ఊరట లభించింది. మావోయిస్టులతో సంబంధాలు ఉన్నయన్న కేసులో 90 శాతం అంగ వైకల్యం ఉన్న ప్రొఫెసర్ సాయిబాబాతోపాటు మరో ఐదుగుర్ని బొంబాయి హైకోర్టు (నాగపూర్ ధర్మాసనం) నిర్దోషులుగా ప్రకటించింది. 54 ఏళ్ల సాయిబాబాతోపాటు మహేష్ తిర్కి, హేమ్ మిశ్రా, పాండు నారోట్, విజయ్ తిర్కి, ప్రశాంత్ రహీని 2017 మార్చిలో సెషన్స్ కోర్టు దోషులుగా ప్రకటిస్తూ ఇచ్చిన తీర్పును జస్టిస్ వినయ్ జోషి, జస్టిస్ వాల్మీకి ఎస్.ఎ మెనిజేస్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం పక్కన పెట్టింది. నిందితులపై ఆరోపణలను రుజువు చేయడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని, ఎటువంటి ఆధారాలను చూపించలేకపోయిందని పేర్కొంది. యుఎపిఎ కింద నిందితుల్ని బుక్ చేయాలని చేసిన వాదనను తోసిపుచ్చింది. రూ.50 వేల పూచీకత్తుపై నిందితులను విడుదల చేయాలని ధర్మాసనం తెలిపింది. హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దేశంపై యుద్ధం చేస్తున్నారని ఆరోపిస్తూ 2014లో వీల్ ఛైర్‌కు పరిమితమైన సాయిబాబాను, మరో ఐదుగురిని మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు విచారణను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) చేపట్టింది. 2017 మార్చిలో గడ్చిరోలి సెషన్స్ కోర్టు.. నిందితులందరికీ జీవిత ఖైదు విధించింది. అప్పటి నుంచి సాయిబాబా నాగ్‌పూర్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు. నిందితులు హైకోర్టును ఆశ్రయించగా, 2022 అక్టోబర్ 14న వారిని నిర్దోషులుగా ప్రకటించింది. వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని ఆదేశించింది. తీర్పు వెలువడిన రోజే మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 2022 అక్టోబర్ 15న విచారణ జరిపిన సుప్రీంకోర్టు నిందితుల విడుదలపై స్టే విధించింది. సుదీర్ఘ విచారణ తరువాత, 2023 ఏప్రిల్ 19న సుప్రీం ధర్మాసనం హైకోర్టు నిర్దోషిగా ప్రకటించిన తీర్పును పక్కన పెట్టి, ఈ కేసును మొదటి నుంచి విచారించాలని హైకోర్టును ఆదేశించింది. విచారణ చేపట్టిన బొంబాయి హైకోర్టు.. సాయిబాబా సహా మిగతా నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ నేడు తీర్పు వెలువరించింది. పదేళ్ల పోరాటం తరువాత తమకు న్యాయం జరిగిందని సాయిబాబా భార్య వసంత కుమారి అన్నారు. న్యాయ పోరాటంలో మద్దతుగా నిలిచిన న్యాయవాదులు, కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

సిబిఐకి సందేశ్‌ఖలి కేసు విచారణ

- కోల్‌కతా హైకోర్టు తీర్పు
- సుప్రీంకు మమతా ప్రభుత్వం

కోల్‌కతా : సందేశ్‌ఖలిలో టిఎంసి నాయకుడు షేక్ షాజహాన్ దురాగతాల కేసు విచారణను సిబిఐకి అప్పగిస్తూ కోల్‌కతా హైకోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఈ నిందితుడు షాజహాన్‌ను మంగళవారం సాయంతం 4:30 గంటల్లోగా సిబిఐ కస్టడీకి అప్పగించాలని కూడా పశ్చిమ బెంగాల్ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. నాజత్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ నంబర్ 8, 9తోనూ, బంగావ్ పోలీస్ స్టేషన్‌లోని ఎఫ్ఐఆర్ నంబర్ 18లతో ఈ కేసు విచారణను కొనసాగించాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి టిఎస్ శివజ్ఞానంతో కూడిన డివిజన్ బెంచ్ మంగళవారం ఆదేశించింది. గత విచారణలో హైకోర్టు సందేశ్‌ఖలి ఘటనపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. మంగళవారం ఆ సిట్‌ను రద్దు చేసి, సిబిఐ విచారణకు ఆదేశించింది. అయితే ఈ తీర్పుపై మమతా బెనర్జీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. షాజహాన్‌ను సిబిఐ అధికారులకు అప్పగించడానికి నిరాకరించింది. మరోవైపు మనీలాండరింగ్ కేసులో షాజహాన్‌కు చెందిన రూ.12.78 కోట్ల విలువైన ఆస్తులను ఇడి మంగళవారం జప్తు చేసింది.

కర్ణాటక డిప్యూటీ సిఎం శివకుమార్‌పై

మనీలాండరింగ్ కేసు కొట్టివేత

న్యూఢిల్లీ : కర్ణాటక ఉపముఖ్యమంత్రి, ఆ రాష్ట్ర పిసిసి చీఫ్ డి.కె. శివకుమార్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) నమోదు చేసిన మనీలాండరింగ్ కేసును సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసింది. ఈ మేరకు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు వెలువరించింది. శివకుమార్ కుట్రపూరితంగా ఆదాయపన్నును ఎగవేయడానికి ప్రయత్నించినట్లు 2018లో ఆదాయపు పన్ను శాఖ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ మనీలాండరింగ్ కేసును ఇడి నమోదు చేసింది. ఈ కేసుకు వ్యతిరేకంగా శివకుమార్ తొలుత కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తూ, ఇడి సమన్లను సమర్థిస్తూ హైకోర్టు 2019 ఆగస్టులో తీర్పు ఇచ్చింది. దీనికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో శివకుమార్ పిటీషన్ వేశారు. ఈ కేసు రాజకీయ ప్రేరితమని పేర్కొన్నారు. దీంతో 2019 అక్టోబర్‌లోనే శివకుమార్‌పై బలవంతపు చర్యలు తీసుకోవద్దని ఇడిని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇప్పుడు ఈ కేసును సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టివేసింది.

ఎన్నికల బాండ్ల రద్దు ప్రక్రియకు విఘాతం కల్గించడమే

- వివరాల వెల్లడికి గడువు పొడిగించాలని ఎస్‌బిఐ కోరడంపై సర్వత్రా ఆందోళన
- చివరిక్షణాన గడువు కోరడం కోర్టు ధిక్కరణే : సిపిఎం
- నేటితో ముగియనున్న సుప్రీంకోర్టు గడువు

న్యూఢిల్లీ : ఎన్నికల బాండ్ల రద్దు ప్రక్రియకు విఘాతం కల్గించడానికి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ఐబి) ద్వారా బిజెపి ప్రభుత్వం కొత్త నాటకాలు ఆడుతోందని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల బాండ్లను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించిన సర్వోన్నత న్యాయస్థానం ఆ బాండ్లు ఎవరెవరు కొన్నారు..ఎవరికి ఇచ్చారు అనే అంశాలతో పూర్తి వివరాలను మార్చి 6లోగా ఎన్నికల సంఘానికి నివేదించాలని, ఎన్నికల సంఘం మార్చి 13 కల్లా వాటిని ప్రచురించాలని ఈ ఏడాది ఫిబ్రవరి 14న ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే ఈ గడువు బుధవారంతో ముగియనున్న నేపథ్యంలో చివరాఖరులో గత సోమవారం మరింత గడువు కావాలంటూ ఎస్‌బిఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. డేటా డీకోడింగ్, దాతలు, విరాళాలను సరిచూడటమనేది

మిగతా 7లో

లోపలి పేజీల్లో..

ప్రపంచానికి భారత్ ఆశాకిరణం

- పటేల్‌గూడ బహిరంగ సభలో ప్రధాని మోడీ

పది గ్రాముల బంగారం రూ.65 వేలు

- రికార్డు స్థాయికి చేరిక



కేసుల వివరాలివ్వండి

- డిజిపికి చంద్రబాబు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత తనపై నమోదైన కేసుల వివరాలు ఇవ్వాలని డిజిపికి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. లేఖను మంగళవారం మీడియాకు విడుదల చేశారు. 2019 తరువాత తనపై పోలీసులు పెట్టిన కేసుల వివరాలు ఇవ్వాలని కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నామినేషన్ పత్రంపై ఆ కేసుల వివరాలు పేర్కొనాల్సి ఉందని అన్నారు. ఏ క్షణంలో అయినా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున ముందుగా వివరాలు తెలపాలని కోరారు. వ్యక్తిగతంగా ప్రతి పోలీస్ స్టేషన్ నుంచి సమాచారం పొందడం అనేది ఆచరణ సాధ్యం కాదని వివరించారు. రహస్యంగా ఉంచిన అక్రమ కేసులతో ప్రభుత్వం కుట్రలు చేసే అవకాశం ఉన్నందున ముందుగానే లేఖ ద్వారా వివరాలు కోరినట్లు పేర్కొన్నారు.

ఇండియా వేదిక సభ వాయిదా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇండియా కూటమి ఆధ్వర్యంలో గుంటూరులో ఈ నెల 7న జరగాల్సిన న్యాయసాధన సభను వాయిదా వేసినట్టు పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి తెలిపారు. గుంటూరులోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 8న మహాశివరాత్రి పర్వదినం ఉండటం వల్ల సభను వాయిదా వేసినట్టు తెలిపారు. తిరిగి సభ ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు.

మహిళపై అత్యాచారం

ప్రజాశక్తి- లావేరు (శ్రీకాకుళం)

శ్రీకాకుళం జిల్లా లావేరు మండలంలోని పెదరావుపల్లి పంచాయతీ యాతపేట గ్రామంలో మహిళపై ఓ కీచకుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. లావేరు ఎస్ఐ స్వామినాయుడు కథనం ప్రకారం... యాతపేటకు చెందిన మహిళ తమ సొంత పొలంలో పనులు చేసుకుంటుండగా.. అదే గ్రామానికి చెందిన పెంటిమాని వేణుగోపాల్ అత్యాచారానికి ఒడిగట్టాడు. దీంతో బాధిత మహిళ లావేరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు జెఆర్‌పురం సిఐ జి.రామచంద్రరావు తెలిపారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు. అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

కస్టమ్స్ గుర్తింపు కార్గో సెంటర్ కావాలి

- ఎఎఐ ఛైర్మన్‌కు ఎపి ఛాంబర్స్ లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ నోటిఫైడ్ కార్గో సెంటర్‌ను నెలకొల్పాలని ఎపి ఛాంబర్స్ విజ్ఞప్తి చేసింది. ఎపి ఛాంబర్స్ అధ్యక్షులు భాస్కరరావు ఈ మేరకు ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియాకు మంగళవారం ఒక లేఖ రాశారు. విజయవాడ ఎయిర్‌పోర్టును ఇంటర్నేషనల్ కేంద్రంగా మార్చినా కస్టమ్స్ గుర్తింపు లేకపోవడంతో కార్గో ఎగుమతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రపంచంలో ఆక్వా, వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతిచేసే రాష్ట్రాల్లో దేశంలో ఎపి ముందంజలో ఉందని తెలిపారు. ఇక్కడ నుండి షార్జాకు మూడు టన్నుల వస్తువులను తీసుకెళ్లగలిగే కార్గో విమానాలు ఉన్నాయని, అయినా అనుమతులు లేకపోవడంతో సరుకు తీసుకెళ్లలేకపోతున్నాయని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడికన్నా వస్తువులు తీసుకెళ్లాలంటే హైదరాబాద్ లేదా చెన్నై వెళ్లాల్సి వస్తోందని అన్నారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి విజయవాడకు కస్టమ్స్ గుర్తింపు ఉన్న కార్గో కేంద్రానికి అనుమతి ఇవ్వాలని భాస్కరరావు కోరారు.

తెలంగాణ ఎస్ఐబి డిఎస్‌పి ప్రణీత్‌పై వేటు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాజకీయ నాయకుల ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి) డిఎస్‌పిగా పనిచేసిన ప్రణీత్ కుమార్‌పై వేటు పడింది. ఈ కేసులో కీలక విషయాలు బయటకు రావడంతో ఆయన్ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ప్రణీత్ సిరిసిల్ల జిల్లా క్రైం రికార్డ్స్ బ్యూరో డిఎస్‌పిగా ఉన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్ఐబి డిఎస్‌పిగా ప్రణీత్ పనిచేశారు. ప్రతిపక్ష నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఆయనపై తీవ్ర ఆరోపణలు రావడంతో విచారణకు సిఎం రేవంత్ ఆదేశించారు. కంప్యూటర్లలోని 42 హార్డ్‌డిస్క్‌లను మార్చినట్లు, సిసి కెమెరాలు ఆఫ్ చేసి హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేయించినట్లు విచారణలో తేలింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని నిర్ధారణ కావడంతో ఆయన్ను సస్పెండ్ చేయడమే కాకుండా అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్‌ను విడిచి వెళ్లకూడదని ఆదేశాలు జారీ చేశారు.



అరటి రైతు దిగాలు

కర్పూర రకం రూ.150 నుంచి రూ.200 • ఊరటనివ్వని శివరాత్రి, పెళ్లిళ్ల సీజన్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

అరటి రైతులకు సీజన్‌లోనూ ఊరట లభించడం లేదు. ఒకవైపు పెళ్లిళ్ల మరోవైపు, శివరాత్రి పండగ ఉన్నప్పటికీ ధరలు ఆశాజనకంగా లేవు. గత సీజన్‌లో కర్పూర రకం అరటి గెల రూ.400 నుంచి రూ.600 వరకూ విక్రయం జరిగింది. ప్రస్తుతం ధర రూ.150 నుంచి రూ.200 మించడం లేదు. చక్రకేళి రకం గెల గత సీజన్‌లో రూ.550 ఉంది. ప్రస్తుతం రూ.350కు, అమృతపాణి గెల ధర రూ.350 నుంచి రూ.250కు పడిపోయింది. ఉభయ తూర్పుగోదావరి జిల్లాల్లో అరటిని రైతులు విస్తృతంగా సాగు చేస్తున్నారు. రావులపాలెం, అంబాజీపేట మార్కెట్లు ప్రధానమైనవి. పెరవలి, కొవ్వూరు తోటల నుంచి రాజమహేంద్రవరం, తాడేపల్లి మార్కెట్లకు తరలిస్తుంటారు. తోటలకెళ్లి రైతుల నుంచి అరటిని దళారులు మార్కెట్‌కు తీసుకొచ్చినందుకు గెలకు రూ.50 చొప్పున కమీషన్ తీసుకుంటున్నారు. మరి కొంతమంది బడా వ్యాపారులు నేరుగా తోటలలోకి లారీలతో వచ్చి కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు తరలిస్తుంటారు. ప్రస్తుతం ధరలు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కోనసీమ జిల్లాలో రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట, అంబాజీపేట మండలాల్లో విస్తారంగా అరటి సాగవుతోంది. తూర్పు గోదావరి జిల్లాలో కొవ్వూరు, పెరవలి, ఉండ్రాజవరం, తాళ్లపూడి మండలాల్లో అరటి సాగు అధికం. అధికారుల గణాంకాల ప్రకారం ఉభయ తూర్పుగోదావరి జిల్లాల్లో సుమారు 45 వేల ఎకరాల్లో అరటి తోటలు సాగవుతున్నాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా 25 వేల మంది రైతులు ఈ పంటపై ఆధారపడి జీవిస్తున్నారు. రావులపాలెం మార్కెట్ నుంచి ఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కోల్‌కత్తా తదితర రాష్ట్రాలకు కూడా ప్రతి రోజూ ఎగుమతులు అవుతుంటాయి. రావులపాలెం, ఆత్రేయపురం అరటికి మంచి డిమాండ్ ఉంది. సైజు, లావు, నాణ్యతతో పాటు రుచి, సువాసన కలిగి ఉంటుంది. ప్రధానంగా కర్పూరం, తెల్ల చక్రకేళి, బుసావళి, ఎర్ర చక్రకేళి, బొంత తదితర రకాల అరటిని రైతులు సాగు చేస్తున్నారు. ఎకరాకు రూ.70 వేల నుంచి రూ.90 వేలు ఖర్చు అవుతోంది.

తగ్గిన ఎగుమతులు

సీజన్‌లో రోజూ సుమారు 150కిపైగా లారీల అరటి ఎగుమతి అవుతుంటాయి. ఇందులో 80 లారీల సరుకు ఇతర రాష్ట్రాలకు వెళ్తుంది. ప్రస్తుతం ఎగుమతులు వంద లారీలకు మించడం లేదు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల్లో 45 వేల ఎకరాల్లో అరటి సాగవుతోంది. సుమారు ఎనిమిది లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా. ధరలో నిలకడ లేకపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. గెలకు రూ.250 వరకూ లభిస్తే కొంత మిగులు ఉంటుందని, లేకపోతే నష్టపోతామని వారు చెప్తున్నారు. ప్రస్తుతం ధర ఆశాజనకంగా లేకపోవడంతో గిట్టుబాటు కావడం లేదని వాపోతున్నారు. మహారాష్ట్రలో అత్యధికంగా అరటి సాగవుతోంది. శబరి నదీ పరివాహక ప్రాంతాల్లోనూ ఈ ఏడాది దిగుబడి ఆశాజనకంగా ఉండడంతో లోకల్ అరటికి ఆశించిన స్థాయిలో డిమాండ్ లేదని వ్యాపారులు చెప్తున్నారు. అరటిని నిల్వ చేసుకొనే సౌకర్యాలు కల్పించాలని, ఆ దిశగా అధికార యంత్రాంగం చొరవ చూపించాలని రైతులు కోరుతున్నారు.

సీజన్‌లోనూ ధరలు లేవు



గత 20 సంవత్సరాలుగా అరటి సాగు చేస్తున్నాను. ఈ ఏడాది కర్పూర రకం అరటి వేశాను. పది టన్నుల దిగుబడి వచ్చింది. రూ.95 వేలకు విక్రయించాను. గెల ధర రూ.150 మించలేదు. మార్కెట్లో ఒక్కో రోజు ఒక్కో ధర ఉంటోంది. ధర బాగా ఉందని అధిక సంఖ్యలో గెలలు దించితే ఒక్కసారిగా ధరలు పడిపోతున్నాయి. అరటిని నిల్వ చేసుకునే సౌకర్యాలు లేకపోవడంతో వ్యాపారులు అడిగిన ధరకు విక్రయించక తప్పడం లేదు. గెలకు కనీసం రూ.250 వస్తేగానీ గిట్టుబాటు కాదు.

-గూడాల వెంకటేశ్వరరావు, కౌలు రైతు, ముక్కాముల, పెరవలి మండలం

మంత్రి గుమ్మనూరు బర్తరఫ్

- గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మంత్రివర్గం నుంచి కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్‌ను బర్తరఫ్ చేశారు. ముఖ్యమంత్రి సిఫార్సుకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదముద్ర వేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి, గవర్నర్ అబ్దుల్ నజీర్ పేరుమీద గెజిట్ నెంబరు 309 విడుదల చేశారు.

సాధారణ పరిపాలనశాఖ జిఓ నెంబరు 23 ఆధారంగా గెజిట్ విడుదల చేసినట్లు అందులో పేర్కొన్నారు. అంతకుముందు తాను మంత్రి పదవికి, వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. పార్టీ రాజీనామా ఆమోదించకముందే మంగళవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు. దీంతో పార్టీ మారినందున అతన్ని కేబినెట్ నుండి బర్తరఫ్ చేస్తున్నట్లు గవర్నర్‌కు సిఎం పంపిన సిఫార్సులో పేర్కొన్నారు.

జగన్ విధానాలతో విసుగు చెందా : గుమ్మనూరు

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి విధానాలతో విసుగుచెంది రాజీనామా చేస్తున్నట్లు గుమ్మనూరు తెలిపారు. తాడేపల్లిలో ఇద్దరు పూజారులు అంతా నడుపుతున్నారని, గుడిలో శిల్పం మాదిరి సిఎం జగన్ తయారయ్యారని అన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డికి, ధనంజయరెడ్డికి తప్ప ప్రభుత్వంలో, పార్టీలో ఎమ్మెల్యేల, మంత్రుల మాటలకు విలువ లేదని అన్నారు. ఆలూరు నుంచి రెండు పర్యాయాలు గెలిచిన తనను ఇష్టం లేకున్నా పార్లమెంటుకు పోటీ చేయాలంటే ఎలా చేయగలనని ప్రశ్నించారు. గుంతకల్లు నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు.

అవినీతిపరుడంటూ ప్రచారం చేసి జయరామ్‌ను ఎలా చేర్చుకుంటారు?: సజ్జల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అవినీతిపరుడంటూ ప్రచారం చేసిన టిడిపి.. ఇప్పుడు ఆయన వైసిపికి రాజీనామా చేయగానే పార్టీలోకి ఎలా చేర్చుకుంటుందని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. చంద్రబాబుకు ప్రజల్లో బలం వుంటే పొత్తుల కోసం ఎందుకు పాకులాడుతున్నారో సమాధానం చెప్పాలని నిలదీశారు.

తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో వడ్డెరల ఆత్మీయ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. రాష్ట్రంలో చంద్రబాబు ప్రజా విశ్వాసాన్ని కోల్పోయారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బిసిలకు ఏమీ చేయని చంద్రబాబు.. ఇప్పుడు బిసి డిక్లరేషన్ అంటూ మభ్య పెట్టే కార్యక్రమాన్ని చేపట్టారని విమర్శించారు.

వైసిపిలో పోటీ చేసేందుకు అవకాశం దక్కని వారు బయటకు వెళ్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు చంద్రగిరి ఏసురత్నం, లేళ్ల అప్పిరెడ్డి, వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ దేవళ్ళ రేవతి, వైసిపి నాయకులు నారాయణమూర్తి పాల్గొన్నారు.

నేడు 'వెలుగొండ' జాతికి అంకితం

- ప్రారంభించనున్న సిఎం జగన్
- నిర్వాసితులకు అందని ప్యాకేజీలు
- ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసమే హడావుడి అంటూ విమర్శలు

ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో

పశ్చిమ ప్రాంత రైతులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న వెలుగొండ ప్రాజెక్టును ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గురువారం నాడు ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లనూ అధికారులు పూర్తి చేశారు. అయితే, నిర్వాసితులకు ఇప్పటికీ ప్యాకేజీలు అందలేదు. రెండు సొరంగాల్లో ప్రస్తుతం ఒకటి మాత్రమే పూర్తయింది. రెండో సొరంగం పనులు ఇంకా కొనసాగుతున్నాయి. కాలువ పనులు పూర్తి కాలేదు. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తున్న నేపథ్యంలో హడావుడిగా దీన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. నిర్వాసితులను కొందరిని అధికారులు ఎంపిక చేసి సిఎంతో భేటీ ఏర్పాటు చేశారు. ప్యాకేజీలపై ప్రశ్నిస్తారనే భయంతో బహిరంగ సభ నిర్వహించడం లేదు. దీన్ని దాచిపెట్టేందుకు శివరాత్రి పండగకు శ్రీశైలం వెళ్లే యాత్రికులకు ఇబ్బందులు కల్పించకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్తున్నారు. 4.50 లక్షల ఎకరాలకు సాగు నీరు, 15 లక్షల మంది జనాభాకు తాగునీరు అందించే ప్రాజెక్టు ఇది. మూడు జిల్లాల రైతులకు ప్రయోజనం కలగనుంది. నిర్వాసితులు ఏడు వేల మంది వరకూ ఉన్నారు. ఇప్పటికీ 11 ముంపు గ్రామాలు అక్కడే ఉన్నాయి. ఈ పరిధిలోని రైతులు తమ భూములను సాగు చేసుకుంటున్నారు. పరిహారం ఇస్తే అక్కడి నుంచి ఖాళీ చేసి వెళ్తామని చెప్తున్నారు. ప్యాకేజీల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఒక్కొక్కరికీ రూ.12.50 లక్షలు వన్‌టైం సెటిల్‌మెంటును ప్రభుత్వం ఖరారు చేసింది. దీనికోసం రూ.1,200 కోట్లు వరకూ అవసరం. 'నిధులు వస్తాయి... ప్యాకేజీలు ఇస్తాం' అంటూ అధికారులు, పాలకపక్ష నేతలు చెప్తూ వచ్చారు. గత బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.100 కోట్లు మాత్రమే కేటాయించింది. ఈ ప్రాజెక్టును ప్రారంభించినా నీటిని విడుదల చేసే పరిస్థితి లేదు. శ్రీశైలం ఎగువ భాగాన కృష్ణా నది నుంచి నీరు సొరంగాల ద్వారా రావాలి. అక్కడ నీళ్లు లేవు. ఇప్పుడు శిలాఫలకాన్ని మాత్రమే ఆవిష్కరిస్తారు.



వెలిగొండ రెండో టన్నెల్ సొరంగం



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న రామస్వామి

'ఉక్కు' రక్షణకు సంఘటిత పోరాటం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం కార్మికులు సంఘటితంగా పోరాడుతున్నారని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు వి.రామస్వామి అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1118వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్‌లోని పలు విభాగాల కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా కార్మికులు పోరాడుతున్నా కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి పట్టకపోవడం దారుణమన్నారు. ప్రయివేటీకరణను విరమించే వరకూ ప్రజా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ప్లాంట్ అభ్యున్నతి కోసం కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు చెల్లించకుండా యాజమాన్యం కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దుర్మార్గమన్నారు.

బిఆర్‌ఎస్, బిఎస్‌పి దోస్తీ

- పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పని చేయాలని నిర్ణయం



కెసిఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్, బిఎస్‌పికి దోస్తీ కుదిరింది. ఎన్నికల పొత్తుల అంశంపై బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మంగళవారం హైదరాబాద్ నందినగర్‌లోని కెసిఆర్ నివాసంలో ఆయనను కలిశారు. ఎన్నికల పొత్తు, రాష్ట్రంలో కేంద్రంలో రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అనంతరం ఇద్దరు నేతలు మీడియాతో మాట్లాడారు. సిద్ధాంతపరంగా బిఎస్‌పి, బిఆర్‌ఎస్ ఒకే రకమైన విధానాలతో ఉన్నాయని కెసిఆర్ అన్నారు. సీట్ల పంపకం, విధివిధానాలను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. బిజెపి పాలనలో దేశంలో లౌకికవాదం ప్రమాదంలో పడిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా బిజెపిలాగే వ్యవహరిస్తోందని విమర్శించారు. బిఎస్‌పి అధినేత మాయావతితో కెసిఆర్ మాట్లాడిన తర్వాత సీట్లపై స్పష్టత వస్తుందని ఆయన తెలిపారు.

కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసరావుకు డి.లిట్ ప్రదానం

ప్రజాశక్తి- విజయవాడ అర్బన్



కేంద్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కృత్తివెంటి శ్రీనివాసరావుకు ప్రతిష్ఠాత్మకమైన డి.లిట్ లభించింది. భారతీయ భాషలకు, సాహిత్యానికి విశేషమైన సేవలు అందించినందుకు, రెండు దశాబ్దాలుగా కేంద్ర సాహిత్య అకాడమీని అభివృద్ధిపథంలో నడిపించిన పరిపాలనా దక్షతకూ గుర్తింపుగా ఆయనకు డాక్టర్ ఆఫ్ లిటరేచర్ డిగ్రీ ప్రదానం చేస్తున్నట్టు షహీద్ మహేంద్ర కర్మా విశ్వవిద్యాలయం, బస్తర్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో శ్రీనివాసరావుకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని జగదల్పూర్‌లోగల విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆ రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్... డాక్టర్ ఆఫ్ లిటరేచర్ డిగ్రీని ప్రదానం చేశారు. విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ మనోజ్ కుమార్ శ్రీ వాస్తవ, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు డాక్టర్ శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు. కృష్ణా జిల్లా పెదప్రోలు గ్రామానికి చెందిన ఆయన తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి ఇంగ్లిషులో డాక్టరేట్ చేశారు. పలు గ్రంథాలు వెలువరించారు. దేశవిదేశాల్లో వందలాది సాహిత్య కార్యక్రమాల్లో ప్రసంగించారు. భారత సాంస్కృతిక శాఖకు చెందిన ఢిల్లీలోని కేంద్ర సాహిత్య అకాడమీకి కార్యదర్శి హోదాలో దాదాపు రెండు దశాబ్దాలుగా విశేషమైన సేవలందిస్తున్నారు.

మన్యం బంద్‌కు సంపూర్ణ మద్దతు : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతానికి స్పెషల్ డిఎస్‌సి నిర్వహించాలని, జిఓ నెంబర్ 3ను పునరుద్ధరించాలని కోరుతూ ఈ నెల 10న జరిగే మన్యం బంద్‌కు డివైఎఫ్ఐ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండే ఆదివాసీల పట్ల తీవ్ర వివక్ష చూపుతున్నాయని విమర్శించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డిఎస్‌సిలో మొత్తం 6,100 పోస్టులకుగానూ 38 పోస్టులు మాత్రమే ఏజెన్సీ ప్రాంతాలకు కేటాయించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఆదివాసీల కోసం స్పెషల్ డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలపై బిజెపి ఏలుబడిలో భౌతిక దాడులు పెరిగాయని, రక్షణ చట్టాలను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆర్ఎస్ఎస్, బిజెపి మతోన్మాద సంస్థలు గిరిజనుల మధ్య గొడవలు సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో ఆదివాసీలకే వంద శాతం ఉద్యోగాలివ్వాలని, జిఓ నెంబర్ 3 రిజర్వేషన్ చట్టబద్ధత కోసం టిఎసి ఆమోదించిన నూతన రెగ్యులేషన్ ముసాయిదాను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాలని, ఆదివాసీ మాతృభాష వలంటీర్లను రెన్యువల్ చేయాలని కోరుతూ ఈ నెల 10న జరిగే మన్యం బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు.

ఈ ఏడాది భారీగా ఐఎఎస్‌ల ఖాళీలు

- ఉద్యోగ విరమణ చేయనున్న 15 మంది

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఈ ఏడాది రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఐఎఎస్ ఉద్యోగాలు ఖాళీలు ఏర్పడనున్నాయి. పలువురు అధికారులు ఉద్యోగ విరమణ చేయనుండటంతో ఈ పరిస్థితి ఏర్పడనుంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు ఏకంగా 14 మంది ఐఎఎస్ అధికారులు రిటైర్ కానున్నట్లు సమాచారం. మే నెలాఖరు నుంచి ఏర్పడనున్న కొత్త ప్రభుత్వానికి ఈ పరిస్థితి కొంత ఇబ్బందికరంగా ఉంటుందని భావిస్తున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 18 మంది ప్రత్యేక ప్రధాన కార్యదర్శుల స్థాయి అధికారులు ఉండగా, వారిలో జవహర్‌రెడ్డి సిఎస్‌గా ఉన్నారు. మరో సీనియర్ అధికారి సుమితా దావ్రా కేంద్ర సర్వీసుల్లో ఉన్నారు. ఈ జాబితాలో నీరబ్‌కుమార్ ప్రసాద్, పూనం మాలకొండయ్య, రజత్ భార్గవ, కె.ప్రవీణ్‌కుమార్, బి.రాజశేఖర్, గోపాలకృష్ణ ద్వివేది ఈ ఏడాదిలోనే ఉద్యోగ విరమణ చేయనున్నారు. వీరు కాకుండా ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శుల స్థాయి అధి కారులు మరో తొమ్మిది మంది కూడా జాబితాలో ఉన్నారు. వీరిలో ప్రశాంతి ఆంధ్రాకు కేటాయించబడినా ఇప్పటికీ తెలంగాణలోనే పనిచేస్తున్నారు. మరో అధికారి శివశ్రీనివాస్ గత నెల్లోనే ఉద్యోగ విరమణ చేశారు. ఇక బి.శ్రీధర్, గిరిజా శంకర్ ముఖ్య కార్యదర్శుల హోదాలో, హెచ్.అరుణ్ కుమార్, ధనుంజయరెడ్డి కార్య దర్శుల హోదాలో, పి.కోటేశ్వరరావు, వెంకట రమణారెడ్డి, సుబ్బారావు ఇతర స్థాయిలో పదవీ విరమణ చేయనున్నారు.

పాలనపై ప్రభావం

ఇలా ఒక్కసారిగా 15 మంది సీనియర్ ఐఎఎస్‌లు రిటైర్ అవుతుండడంతో దాని ప్రభావం పాలనపై పడుతుందని అంటున్నారు. వీరి స్థానంలో ముఖ్య కార్యదర్శులుగా ఉన్న వారికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా పదోన్నతి లభించినప్పటికీ, కింద స్థాయిలో మళ్లీ కొరత పెరుగుతుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి కొత్త ఐఎఎస్‌ల కేటాయింపులను పెంచాలని కోరేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత కేటాయింపులు పెంచాలని రెండు తెలుగు రాష్ట్రాలు కోరినప్పటికీ, ఆంధ్రాకు పెద్దగా పెరుగుదల కనిపించలేదని అధికారులు చెబుతున్నారు. అందుకే తాజా పరిణామాల నేపథ్యంలో ఈసారైనా ఎక్కువ మందిని కేటాయించేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

కూలి రేట్లను పెంచండి

ఎపిబిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ డిపోస్ హమాలీ యూనియన్ ధర్నా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



రాష్ట్రంలోని అన్ని మద్యం గోడవున్‌లలో వున్న హమాలీలకు కూలీ రేట్లను పెంచాలని సిఐటియు అనుబంధ సంఘం ఎపిబిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ డిపోస్ హమాలీ యూనియన్ డిమాండ్ చేసింది. మంగళవారం విజయవాడలోని ఎపిబిసిఎల్ కార్యాలయం ముందు ఎగుమతి రేట్లను పెంచాలని డిమాండ్ చేస్తూ హమాలీలు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి ఎపిబిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ డిపోస్ హమాలీ యూనియన్ గౌరవాధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎం మదన్‌మోహన్ మాట్లాడారు. ఎగుమతి కూలీ రేట్ల సంబంధించి ఒప్పంద గడువు ముగిసి ఐదు నెలలు కావస్తున్నా పెంచడం లేదని అన్నారు. కొత్తగా ప్రసాద్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ కాంట్రాక్టు తీసుకున్నప్పటి నుండి ఎగుమతి కూలీల రేట్లను ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. తక్షణం ప్రసాద్ ట్రాన్స్‌పోర్టు కంపెనీతో ఒప్పందం చేయించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు దిగుతామని తెలిపారు. ఇటీవల కాలంలో ముగ్గురు హమాలీలు మృతి చెందితే ఇన్సూరెన్స్ లేని కారణంగా వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. ప్రతి హమాలీకి ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేశారు. అలాగే యూనిఫామ్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎగుమతి కూలీ రేట్లకు సంబంధించి ప్రసాద్ ట్రాన్స్‌పోర్టు కంపెనీతో ఐదారు రోజుల్లో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి పరిష్కరిస్తామని ఓఎస్‌డి వేణుగోపాలరావు, డిజిఎం చరణ్‌కుమార్‌లు హామీ ఇచ్చారు. అలాగే యూనిఫామ్, ఇన్సూరెన్స్‌కు సంబందించిన ఫైల్‌ను బోర్డు మీటింగ్‌కు పెట్టామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎపిబిసిఎల్, ఐఎంఎఫ్ఎల్ డిపోస్ హమాలీ యూనియన్ అధ్యక్షులు ఎస్‌వి సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు ఎన్ ప్రసాదరావు, కార్యదర్శులు తిరుపాలు, కొండారావు, రామారావు, వెంకట్రావ్, రమేష్, అప్పల రాజు పాల్గొన్నారు.

వికలాంగుల అంశాలను మ్యానిఫెస్టోల్లో పెట్టండి

- రాజకీయ పార్టీలకు ఎన్‌పిఆర్‌డి డిమాండ్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

వికలాంగుల అంశాలను రాజకీయ పార్టీలు వారి మ్యానిఫెస్టోల్లో పెట్టాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమావేశం డిమాండ్ చేసింది. రాష్ట్రంలోని 25 లక్షల మంది వికలాంగులు కష్టాల్లో ఉన్నారని, వికలాంగుల చట్టం - 2016 అమలు కాకపోవడంతో భద్రత కరువైందని, సంక్షేమ పథకాల్లోనూ పాలకులు కోతపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. నేటికీ వివక్షత కొనసాగుతోందని తెలిపింది. ఇటువంటి తరుణంలో అన్ని విధాలా ఆదరవుగా నిలిచే వారికే ఎన్నికల్లో వికలాంగుల మద్దతు ఉంటుందని స్పష్టం చేసింది. విశాఖలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం వేదిక ప్రాంతీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు ఎం అడివయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగుల చట్టాన్ని, పథకాలను నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రస్తుతం ఇస్తున్న రూ.3000 పింఛనును రూ.6000కు పెంచాలని డిమాండ్ చేశారు. వికలాంగుల చట్టం - 2016ను పటిష్టంగా అమలు జరపాలని కోరారు. అర్హులందరికీ ఎటువంటి నియమ నిబంధనలూ పెట్టకుండా మోటారు వాహనాలు, ఇతర ఉపకరణాలు అందజేయాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల బస్సు సర్వీసుల్లో వికలాంగులు ఉచితంగా ప్రయాణించేలా చర్యలు చేపట్టాలని, బడ్జెట్‌లో ఐదు శాతం నిధులు కేటాయించాలని కోరారు.


మ్యానిఫెస్టోలో పెట్టాల్సిన అంశాలతో కూడిన డిమాండ్ల పత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎన్‌పిఆర్‌డి నాయకులు

సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరు అప్పలనాయుడు మాట్లాడుతూ వికలాంగుల కార్పొరేషన్ ద్వారా పూర్తి సబ్సిడీతో రూ.పది లక్షల రుణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల వివాహ ప్రోత్సాహకాన్ని రూ.ఐదు లక్షలకు పెంచాలని కోరారు. వైసిపి హయాంలో పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహక మొత్తాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి వికలాంగునికి/ వికలాంగురాలికి వివాహంతో సంబంధం లేకుండా అంత్యోదయ కార్డు ఇచ్చి 35 కిలోల బియ్యం పంపిణీ చేయాలని, ఇతర నిత్యావసరాలను, ఏడాదికి ఆరు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వాలని కోరారు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇస్తున్న ఇళ్లు, ఇళ్ల స్థలాల్లో ఐదు శాతం రిజర్వేషన్‌ను విధిగా అమలు చేయాలని, నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలని, ప్రతి వికలాంగుని కుటుంబానికీ 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి తులసీదాస్ మాట్లాడుతూ పాలకులు వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించడం శోచనీయమన్నారు. తక్షణమే అన్ని రాజకీయ పార్టీలూ వికలాంగుల డిమాండ్లపై స్పందించి మ్యానిఫెస్టోల్లో పొందుపరచాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల మ్యానిఫెస్టోల్లో పెట్టాల్సిన వికలాంగుల అంశాలతో కూడిన డిమాండ్ల పత్రాన్ని నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ఉత్తరాంధ్ర ప్రాంత నాయకులు బి నూకప్పారావు, పాల వెంకయ్య, జి వెంకటరమణ, బాలకృష్ణ, శ్రీనివాస్, వరలక్ష్మి, వి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులో నకిలీ బంగారం

- అప్రైజర్ చేతివాటం

ప్రజాశక్తి-బాపట్ల

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బాపట్ల శాఖలో రూ.కోటిన్నరకు పైగా నకిలీ బంగారం ఉన్నట్లు గుర్తించారు. మంగళవారం వెలుగు చూసిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బాపట్ల బ్యాంకు శాఖలో ఖాతాదారులు బంగారాన్ని తాకట్టు పెట్టుకుంటే బ్యాంకులో తనఖా పెడుతున్న బంగారం నకిలీదా? నాణ్యమైందా.? అని పరిశీలించే ప్రతినిధిగా వెల్లటూరి రాఘవేంద్ర (అప్రైజర్) అనే వ్యక్తిని 2023 మార్చి 21న బ్యాంకు అధికారులు నియమించారు. కొంతకాలం వరకు సక్రమంగానే పనిచేసిన సదరు ప్రతినిధి.. మూడు నెలల పాటు తన చేతివాటాన్ని ప్రదర్శిస్తూ 41 ఖాతాల ద్వారా నకిలీ బంగారాన్ని తాకటు పెట్టించి రూ.1.77 కోట్లు దోచుకున్నారు. గంజాయి కేసులో రాఘవేంద్ర పట్టుబడడంతో బ్యాంకు మేనేజర్‌కు అనుమానం వచ్చి బంగారాన్ని పరిశీలించగా నకిలీది బయటపడింది. ఈ విషయాన్ని బాపట్ల పట్టణ పోలీసులకు బ్యాంక్ మేనేజర్ శ్రీహరిష్ ఫిర్యాదు చేశారు. మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టామని, త్వరలోనే కేసును ఛేదిస్తామని సిఐ శ్రీనివాసులు చెప్పారు. ప్రస్తుతం రాఘవేంద్ర గంజాయి కేసులో జైల్లో ఉన్నాడని పేర్కొన్నారు.

శివరాత్రికి సిద్ధమైన శ్రీశైలం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

శివరాత్రికి నంద్యాల జిల్లాలోని శ్రీశైలం ఆలయం సిద్ధమైంది. సందర్శకుల సౌకర్యార్థం ఉచిత దర్శనం, శీఘ్ర దర్శనం, అతిశీఘ్ర దర్శనానికి మూడు క్యూలైన్లుగా ఏర్పాటు చేశారు. వృద్ధులు, చంటి బిడ్డ తల్లులు, వికలాంగులకు ప్రత్యేక క్యూలైన్, శివదీక్షను స్వీకరించిన వారికి ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు. శివదీక్షా శిబిరాలు, బసవవనం, బాలగణేశ వనం, రుద్రాక్షవనం, శివాజీ పార్కు, రుద్రాపార్కు, మల్లమ్మకన్నీరు మొదలైన చోట్ల సందర్శకులు సేద తీరేందుకు చలువ పందిర్లు వేశారు. సాక్షిగణపతి, పార్కింగ్ ప్రదేశాలు, అన్నదానభవనం, కల్యాణకట్ట, చండీశ్వరసదనం తదితర ఆరు బయట ప్రదేశాలలోనూ చలువ పందిర్లు వేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మొత్తం 30 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచనున్నారు. మొత్తం 15 శాశ్వత కౌంటర్ల ద్వారా లడ్డుప్రసాదాలు అందజేయనున్నారు. దేవస్థాన అన్నప్రసాద వితరణ భవనం వద్ద నాలుగు తాత్కాలిక కౌంటర్లు, గణేశ సదనం ఎదురుగా రెండు తాత్కాలిక కౌంటర్లు ఏర్పాటు చేశారు. పాతాళగంగ నీటిమట్టం తగ్గుతున్న కారణంగా స్నానాల ఘాట్ ఎగువ భాగంలో జల్లుస్నానానికి కూడా అవకాశం కల్పించారు. ఆలయ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇతర జిల్లాల నుంచి సందర్శకులు రాకపోకలకు 300 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు

ఎయుఎస్ఎఫ్‌బిలో ఫిన్‌కేర్ ఎస్ఎఫ్‌బి విలీనానికి ఆర్‌బిఐ ఆమోదం

ముంబయి : ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఫిన్‌కేర్ ఎస్ఎఫ్‌బి) విలీనానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపింది. దీంతో ఫిన్‌కేర్ ఎస్ఎఫ్‌బిలో ఉన్న ప్రతీ 2000 ఈక్విటీ షేర్లకు ఎయుఎస్ఎఫ్‌బిలో 579 ఈక్విటీ షేర్లను వాటాదారులకు కేటాయించనున్నారు. విలీనం తర్వాత ఎయు ఎస్ఎఫ్‌బిలో ఖాతాదారుల సంఖ్య కోటికి చేరనుంది. 25 రాష్ట్రాల్లో 43,500 కంటే ఎక్కువ ఉద్యోగులు. 2,350 శాఖల నెట్‌వర్క్‌కు విస్తరించనుంది. డిపాజిట్లు రూ.89,854 కోట్లకు, బ్యాలెన్స్ షీట్ పరిమాణం రూ.1,16,695 కోట్లకు చేరనుంది.

ఎఫ్‌డిలపై బంధన్ బ్యాంక్ 7.85 శాతం వడ్డీ

న్యూఢిల్లీ : ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్‌డి), సేవింగ్ ఖాతాలపై అత్యుత్తమ వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తున్నట్లు బంధన్ బ్యాంక్ తెలిపింది. ఎఫ్‌డిలపై సీనియర్ సిటిజన్లకు వార్షికంగా 8.35 శాతం వరకు, ఇతరులకు 7.85 శాతం వరకు వడ్డీ రేటు అందిస్తున్నట్లు పేర్కొంది. సేవింగ్స్ ఖాతాలపై 7 శాతం వరకు వడ్డీని ఆఫర్ చేస్తున్నామని వెల్లడించింది. ఐదేళ్ల కాలవ్యవధి గల ట్యాక్స్ సేవర్ ఫిక్సిడ్ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు 7.5 శాతం వడ్డీ ఇస్తున్నట్లు పేర్కొంది.



గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు అడ్డగింత

- న్యాయం చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరిక
- కలెక్టర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్ (పశ్చిమగోదావరి జిల్లా)

దేవరాపల్లి టూ సత్తిపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే భూనిర్వాసిత రైతులు మంగళవారం రోడ్డెక్కారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం పేరంపేట-పంగిడిగూడెం మధ్యలోని గ్రీన్‌ఫీల్డ్ హైవే అండర్ పాస్ వద్ద పనులను అడ్డుకున్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే భూనిర్వాసిత రైతుల పోరాట కమిటీ, ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. హైవే పనులు అడ్డుకుంటే చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించినా ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్బిట్రేషన్ ద్వారా పరిహారం పెంచి ఇస్తామని కలెక్టర్ హామీ ఇచ్చి విచారణ పూర్తయినా ఆర్బిట్రేషన్ జడ్జిమెంట్లు ఇవ్వకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఆర్బిట్రేషన్ జడ్జిమెంట్లు ఇచ్చి రైతులకు న్యాయమైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. హైవే పనుల వల్ల దుమ్ము ధూళితో పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, బోర్లు కోల్పోయిన వారికి వెంటనే జలకళ పథకంలో బోర్లు వేయాలని కోరారు. సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని, వాటిని బిటి రోడ్లుగా నిర్మించాలని డిమాండ్ చేశారు. తగినంత ఎత్తులో అండర్ పాస్‌లు నిర్మించాలని కోరారు. రైతులకు న్యాయం చేయకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. టిడిపి చింతలపూడి నియోజకవర్గ అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్, నేతలు రావూరి కృష్ణ, పెనుమర్తి రామ్‌కుమార్ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, గ్రీన్‌ఫీల్డ్ భూనిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు గోలి నర్సిరెడ్డి, వందనపు సాయిబాబా, పి సోమిరెడ్డి, పి సత్తిరెడ్డి, గూడపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్లలో అవకతవకలపై విచారణ

కమిషనర్‌కు కెవిపిఎస్ వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శ్రీకాకుళం జిల్లా ఐటిడిఎ పరిధిలో పనిచేస్తున్న గిరిజన ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి కోరారు. ఈ మేరకు మంగళవారం నాయకులు సబిత, రాజు, బాధిత ఉపాధ్యాయులు ముఖందరావు, ఆనందరావుతో కలిసి గిరిజన సంక్షేమశాఖ కమిషనరు వెంకట మురళికి వినతిపత్రం సమర్పించారు.


సంక్షేమశాఖ కమిషనరు వెంకట మురళికి వినతిపత్రం అందజేస్తున్న మాల్యాద్రి తదితరులు

శ్రీకాకుళం జిల్లాలో ప్రధానోపాధ్యాయులుగా అర్హత ఉండి గిరిజనులకు చెందాల్సిన ప్రమోషన్లను ఇతర కులాల వారికి ఇవ్వడం అభ్యంతరకరమని అన్నారు. గిరిజన హక్కులను కాపాడాల్సిన అధికారులు వారికి అన్యాయం చేయడం దారుణమైన కుల దురహంకార చర్య అని, దీనిపై సమగ్ర విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన మురళి సమగ్ర సమాచారం తీసుకుని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సమస్యను పరిష్కరించాలని అడిషనల్ డైరెక్టరుకు సూచించగా, నాలుగు రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పెంచాలి

- విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి కూర్మనాథ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పరిశ్రమల్లో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా భద్రతా ప్రమాణాలను పాటించాలని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి కూర్మనాథ్ తెలిపారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆధ్వర్యాన డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 7న కెమికల్ డిజాస్టర్స్ మీద మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించేందుకు సన్నాహక సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రిటైర్డ్ కమాండెంట్ ఆదిత్య కుమార్, విపత్తుల సంస్థ ఎమ్‌డి కూర్మనాథ్, డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డిఎస్‌సి వర్మ, ఇడి సి నాగరాజు అన్ని జిల్లాలకు చెందిన అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో రసాయన, గ్యాస్ వినియోగించే ఫ్యాక్టరీలు 22 వరకు వున్నాయని, వీటిలో భద్రతా ప్రమాణాలు జాతీయ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మార్గదర్శక సూచనల మేరకు వున్నాయా లేదా అనేది తనిఖీలు చేయాలని కూర్మనాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, ఆరోగ్య, విద్యా, రవాణాశాఖలు, ఎస్‌డిఆర్‌ఎఫ్, ఎన్‌డిఆర్‌ఎఫ్ శాఖలను సమన్వయం చేసుకోవాలని సూచించారు.

సఫాయి కార్మికుల సంక్షేమానికి కృషి

- గంధం చంద్రుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సఫాయి కార్మికుల సంక్షేమం కోసం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎమ్‌డి గంధం చంద్రుడు అన్నారు. విజయవాడలోని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో సఫాయి మిత్ర యాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పురపాలక సంఘాల, మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న సఫాయి కార్మికుల కృషి అజరామరమని తెలిపారు. వారి జీవనోపాధిని పెంపొందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ప్రతి గ్రామం, పట్టణాల్లో పనిచేసే సఫాయి కార్మికుల గుర్తింపు ప్రక్రియలో భాగంగా సఫాయి మిత్ర యాప్‌ను ప్రారంభించామన్నారు. కార్మికుల వివరాలను సచివాలయాల సెక్రటరీలు ఈ యాప్‌లో నమోదు చేస్తారని, వారికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పారిశుధ్య కార్మికులు సేవలు అందించేటప్పుడు ఎటువంటి మరణాలూ సంభవించకుండా ప్రమాద రహిత వాతావరణం ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సఫాయి కార్మికుల అత్యవసర సేవలు అందించేందుకు కనీస వేతనాలు నిర్ధారించడంతోపాటు అధిక ప్రమాదం ఉన్న కార్మికుల ఆరోగ్య భద్రతను మెరుగుపరచడానికి ఈ యాప్ ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు అజేయ్ కల్లం

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయండి

- న్యాయవాదుల డిమాండ్
- అపోహలు వద్దు : అజేయ్ కల్లం

ప్రజాశక్తి-శ్రీకాకుళం ప్రతినిధి

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రూపొందించిన చట్టాలతో ఆస్తి బదలాయింపు, వారసత్వపు హక్కులకు ఎటువంటి ఇబ్బందీ లేదని, కొత్తగా ఇప్పుడు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకురావాల్సిన అవసరం ఏమొచ్చిందని పలువురు న్యాయవాదులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'హక్కులకు హామీ - రైతుకు భరోసా' పేరుతో ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైట్లింగ్ చట్టం- 2023 అంశంపై మంగళవారం శ్రీకాకుళం కలెక్టరేట్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు అజేయ్ కల్లం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ సదస్సులో పలువురు న్యాయవాదులు, భూ యజమానులు తమ అభ్యంతరాలను, సందేహాలను వ్యక్తం చేశారు. ఈ చట్టం వల్ల ప్రజల ఆస్తి కబ్జాలకు గురయ్యే పరిస్థితి కనిపిస్తోందని తెలిపారు. భూ వివాదాలపై అప్పీళ్ల కోసం హైకోర్టుకు వెళ్లాల్సి వస్తే భూ యజమానులకు తీవ్ర వ్యయప్రయాసలు తప్పవని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అజేయ్ కల్లం మాట్లాడుతూ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌పై ఎటువంటి అపోహలూ వద్దని అన్నారు. భూ వివాదాలు, మోసాలను అరికట్టి యాజమాన్య హక్కుపై పూర్తి భరోసా కల్పించే అవకాశం ఈ చట్టం ద్వారా ఉంటుందని తెలిపారు. ల్యాండ్ రికార్డుల్లో ఎవరైనా మార్పులు, చేర్పులకు ప్రయత్నిస్తే మనకు సమాచారం కూడా వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వేలో భాగంగా ఆరు వేల గ్రామాల్లో సర్వే పూర్తి చేస్తే, కేవలం రెండు శాతం వివాదాలు మాత్రమే వ్యక్తమయ్యాయని తెలిపారు. సదస్సులో కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, సర్వే లాండ్ రికార్డ్స్ అడిషనల్ కమిషనర్ అర్.గోవిందరావు, ఐలు రాష్ట్ర నాయకులు బొడ్డేపల్లి మోహనరావు తదితరులు పాల్గొన్నారు

పది గ్రాముల బంగారం రూ.65 వేలు

- రికార్డు స్థాయికి చేరిక

న్యూఢిల్లీ : దేశంలో బంగారం ధరలు జిగేల్ మంటున్నాయి. దిగువ స్థాయి మధ్యతరగతి ప్రజలు కొనలేని స్థితికి చేరాయి. ఇది వరకు ఎప్పుడూ లేని విధంగా మంగళవారం పది గ్రాముల పసిడి ధర రూ.65వేలకు చేరడం విశేషం. ఈ ఏడాది జూన్‌లో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గింనుందన్న ఊహాగానాల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర భారీగా పెరిగింది. దేశీయంగా పెళ్లిళ్లు, శుభ కార్యాలయాల సమయం కావడంతోనూ డిమాండ్ నెలకొంది. ఈ క్రమంలోనే దేశీయ మార్కెట్‌లోనూ బంగారం ధర పెరుగుతుందని బులియన్ నిపుణులు అంచనా వేస్తున్నారు. చెన్నయ్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.800 పెరిగి 65,000 గరిష్ట స్థాయికి చేరింది. గత ట్రేడింగ్ సెషన్‌లో బంగారం రూ.64,200 వద్ద ముగిసింది. మరో వైపు కిలో వెండిపై సైతం రూ.900 పెరిగి రూ.74,900కు ఎగిసింది. గుడ్‌రిటర్న్ ప్రకారం.. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.760 పెరిగి రూ.64,850 వద్ద ముగిసింది. 22 క్యారెట్ల పసిడిపై రూ.700 ఎగిసి రూ.59,450 వద్ద నమోదయ్యింది. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.800 పెరిగి రూ.65వేల వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరుందని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ (కమోడిటీస్) సౌమిల్ గాంధీ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో కామెక్స్‌లో గోల్డ్ స్పాట్ ధర ఔన్స్‌కు 2110 డాలర్లకు చేరింది. గత మూడు రోజు ల్లోనే ఎంసిఎక్స్‌లో బంగారం ధర రూ.2400 వరకు పెరిగింది. యూఎస్‌లో పారి శ్రామిక, నిర్మాణ వ్యయం తగ్గడంతో పాటు ద్రవ్యోల్బణంపై ఒత్తిడి తగ్గించడంతో బంగారం ధరలు పెరిగాయని ఎల్‌కెపి సెక్యూరిటీస్‌కు చెందిన వీపీ రీసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేది పేర్కొన్నారు. అదే విధంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తలు సైతం బంగారం ధరల పెరుగుదలకు దారి తీస్తున్నాయన్నారు. మరో వైపు అమెరికా బులియన్ మార్కెట్‌లో వెండి ధర ఔన్స్‌కు 23.88 డాలర్లు పెరిగింది. క్రితం సెషన్‌లో వెండి ఔన్స్‌కు 23.09 డాలర్ల వద్ద కొనసాగింది. యుఎస్ ఫెడరల్ వడ్డీ రేట్ల తగ్గింపు ఊహాగానాల మధ్య పెట్టుబడిదారులు బంగారంలో పెట్టుబడులను సరక్షితమైనవని భావిస్తున్నారని.. ఈ నేపథ్యంలోనే బంగారానికి డిమాండ్ పెరుగుతుందని జతిన్ త్రివేది తెలిపారు.



PUTTUR MUNICIPALITY

Roc.No. 537/E1/2013 DATE: 05.03.2024

Invitation for Expression of Interest for Quality Control

The Commissioner, Puttur Municipality invites sealed Expression Of Interest from interested Reputed firms/Organizations for Third Party Quality Control to inspect all the developmental works about the quality and issue certificate.

The last date of Receipt of EOIs with the Offer latter of Consultancy fee in the prescribed format in the O/o Commissioner, Puttur Municipality is on or before 4.00 PM 12-03-2024. Interested firms may apply with the following Documents.

1. The Consultancy firms should have 10 years previous experience in similar assignment. The Experience Certificate issued by the competent authority either from state Government or from Government of India should be produced along with bid verification.
2. The Tendered must produce the copy of PAN.
3. The Bidder Should have Consultancy service Charges for similar nature of works value not less than Rs.1.00 Crore for every last three Financially Years the tendered should submit latest audit balance sheet duly cerrified by the Charted Accountant.
4. The Consultancy firm shall have valid Registration for GST.
5. The Consultant should have own NAB. Lab in Andhra Pradesh only.
6. The Selection of the consultant base on previous experience, lab facilities and experience of technical personnel and offered rate.
7. The consultant shall submit list of lab equipment having.

For further details contact the Commissioner, Puttur Municipality (Mobile No. 9849906686 & Assistant Engineer Mobile No. 9390129840, Email ID: putturmc@yahoo.com)

Commissioner,
Puttur Municipality

ఇక రైళ్లలోనూ స్విగ్గీ ఆహారం

- ఐఆర్‌సిటిసితో ఒప్పందం
- తొలుత విశాఖ, విజయవాడలో ప్రారంభం

హైదరాబాద్ : రైలు ప్రయాణికులు ఇకపై తమకు కావాల్సిన అహ్వారాన్ని ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీలో ఆర్డర్ చేసుకోవచ్చు. ఇందుకోసం మంగళవారం ఆ సంస్థ ఐఆర్‌సిటిసితో ఒప్పందం కుదర్చుకుంది. ఎంపిక చేసిన స్టేషన్లలో ఈ మార్చి 12 నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీని ప్రకారం ఇకపైన రైళ్లలో ప్రీ ఆర్డర్ చేసిన ఆహారాన్ని స్విగ్గీ డెలివరీ చేయనుంది. ఈ సర్వీసును తొలుత విశాఖపట్నం, విజయవాడ, బెంగళూరు, భువనేశ్వర్ రైల్వే స్టేషన్లలో అందుబాటులోకి తేనుంది.



రానున్న రోజుల్లో 59 కంటే ఎక్కువ రైల్వే స్టేషన్లకు ఈ సర్వీసును విస్తరించనుంది. రైళ్లలో ప్రయాణించే సమయంలో నచ్చిన అహారాన్ని ఐఆర్‌సిటిసి యాప్‌లో ఆర్డర్ చేయాల్సి ఉంటుంది. తాము ఏ స్టేషన్‌లో అయితే ఆహారాన్ని తీసుకోవాలనుకుంటున్నామో ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. ఆలా ఎంచుకున్న ఫుడ్‌ను స్విగ్గీ డెలివరీ బాయ్స్ తీసుకొచ్చి అందిస్తారు. "స్విగ్గీతో ఏర్పడిన ఈ భాగస్వామ్యం ప్రయాణీకు లకు మరింత సౌలభ్యంగా ఉంటుంది. వారు కోరుకునే ఆహారం ఎంపిక చేసుకునే అవకాశం ఇందులో లభిస్తుంది. ఇది వారి ప్రయాణాన్ని మరింత సంతోషంగా మార్చడంలో ఉపయోగపడుతుంది." అని ఐఆర్‌సిటిసి సిఎండి సంజయ్ కుమార్ జైన్ తెలిపారు. ప్రయాణికుల నుంచి మంచి స్పందన వస్తుందని ఆశిస్తున్నామని స్విగ్గీ సిఇఒ రోహిత్ కపూర్ విశ్వాసం వ్యక్తం చేశారు.

పోడు పట్టాలివ్వాలని గిరిజనుల ధర్నా

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

పోడు పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ ఎపి వ్యవసాయ సంఘం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరి జనులు మంగళ వారం పార్వతీపురం కలెక్టరేట ఎదుట ధర్నా చేశారు. తరతరాలుగా పేదలు, దళితులు సాగుచేస్తున్న భూములకు డి-పట్టాలు ఇవ్వాలని, అన్యాక్రాంతమైన భూములు తిరిగి పేదలకు ఇవ్వాలని, పోడు సాగు చేస్తున్న గిరిజనులకు పది ఎకరాల వరకు ఒక కుటుంబానికి పోడు పట్టా ఇవ్వాలని నినాదాలు చేశారు. తొలుత పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలో వేల మంది గిరిజనులకు పోడు పట్టాలు, డి పట్టాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వంగానీ, అధికారులుగానీ సక్రమంగా సర్వేలు చేయడం లేదని తెలిపారు. పాచిపెంట మొదలుకొని పార్వతీపురం వరకు ఏజెన్సీ ప్రాంతం షెడ్యూల్డ్ కాకపోవడంతో గిరిజనేతరులు వచ్చి గిరిజనుల వద్ద కొంత భూమిని కొనుగోలు చేసి ఇంకొంత ఆక్రమణలు చేశారని తెలిపారు. అంతేకాక, దౌర్జన్యంగా గిరిజనుల డి పట్టా భూములు ఆక్రమించేశారన్నారు. వీటిని వెంటనే గుర్తించి సమగ్ర సర్వే చేసి గిరిజన ప్రాంతంలో ఉన్న మిగులు, ప్రభుత్వ భూములు గిరిజనులకు పంచి పెట్టాలని, పట్టాదారులకు తిరిగి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రెడ్డి ఈశ్వరరావు, కొల్లి గంగు నాయుడు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండంగి లక్ష్మణరావు, కోల అవినాష్, నాయకులు మర్రి శ్రీనివాసరావు, సింహాచలం, కోరంగి సీతారాం, సాంబమూర్తి పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న గిరిజనులు

ఎంపి టికెట్ వివాదమే వివేకా హత్యకు కారణం : దస్తగిరి

ప్రజాశక్తి - కడప అర్బన్


మాట్లాడుతున్న దస్తగిరి

ఎంపి టికెట్ వివాదమే వివేకా హత్యకు దారి తీసిందని అప్రూవర్ దస్తగిరి తెలిపారు. వివేకా హత్య కేసులో శిక్ష పడేది తనకే అని తెలుసని, చేసిన తప్పుకు పశ్చాత్తాపపడుతున్నానని చెప్పారు. కడప ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. సాక్షి దినపత్రికలో వచ్చిన వివేకా హత్య కథనంలో గొడ్డలి నా చేతిలో పెట్టడం కంటే హత్యను ప్రోత్సహించిన సిఎం జగన్, ఎంపి అవినాష్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి చేతిలో పెట్టి ఉంటే బాగుండేదని పేర్కొన్నారు. అవినాష్‌రెడ్డిని సిబిఐ అరెస్టు చేస్తోందనే సమాచారం వచ్చిన వెంటనే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీకి వెళ్తారని విమర్శించారు. జైలులో దస్తగిరిని బిటెక్ రవి కలవకూడదని జైలు సూపరింటెండెంట్ నోటీసు అతికించారని, మరి చైతన్యరెడ్డికి ఎలా అనుమతించారని ప్రశ్నించారు. సిసి పుటేజ్‌ను భద్రపరచాల్సిన బాధ్యత జైలు అధికారులదేనన్నారు. వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న ఉమాశంకర్ వీడియోను సిబిఐ బయటకు తీసిందని, అలాంటిది ఈ సిసిపుటేజ్ తియ్యడం ఒక లెక్కకాదన్నారు. నా భార్య మానసిక పరిస్థితి బాగోలేదని జైలు అధికారులు లేఖ రాయమన్నారని, అందుకు నేను తిరస్కరించానని తెలిపారు. అయితే ములాఖత్ ఇవ్వబోమని జైలు అధికారులు బెదిరించారని ఆరోపించారు. వివేకాను చంపింది ఎవరో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలని కోరారు. ప్రస్తుత పరిణామాలను సిబిఐ, జైళ్ల శాఖ డిజి దృష్టికి తీసుకువెళ్తానన్నారు. జైబీమ్ పార్టీ తరపున పులివెందుల నుంచి అసెంబ్లీ స్థానానికి పోటీచేస్తానని, హత్యను ప్రోత్సహించే వారు ఎన్నికల్లో ఓట్లు అడుగుతుంటే తాను ఎందుకు అడగకూడదో చెప్పాలని ప్రశ్నించారు. వివేకానంద అభిమానులకు, ఎర్రగుంట్ల సంఘటన విషయంలో దళితులకు క్షమాపణ చెబుతున్నానని చెప్పారు.



సంపాదకీయం

మరో మంచి తీర్పు

రాజకీయ పార్టీల నిధుల సమీకరణలో పారదర్శకతకు పాతరేసిన ఎలక్టొరల్ బాండ్ల స్కీమ్‌ను రద్దు చేసిన సుప్రీం కోర్టు తాజాగా 1998 జెఎంఎం ఎంపీల ముడుపుల కేసులో తీర్పును కొట్టివేస్తూ మరో మంచి తీర్పు ఇచ్చింది. ఈ రెండు తీర్పులు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేవేననడంలో సందేహం లేదు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు మోడీ అండ్ కో బరితెగిస్తున్న ఈ తరుణంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు ముడుపులు తీసుకుని చట్టసభల్లో ఓటేయడం, మాట్లాడడం వంటివి చేస్తే బోనెక్కాల్సిందేనని, ఈ విషయంలో వారికి ఎలాంటి పార్లమెంటరీ ప్రత్యేక రక్షణలు ఉండవని ఏడుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం వెలువరించిన తీర్పు ముమ్మాటికీ సరైనదే. ఇంతవరకు జెఎంఎం ఎంపీల ముడుపుల కేసులో అయిదుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును రక్షా కవచంగా చేసుకుని సభలో ఓటు వేయడానికి లేదా మాట్లాడడానికి ముడుపులు తీసుకుని దర్జాగా దొరల మాదిరిగా తిరిగే అవినీతిపరులైన కొందరు ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఈ తీర్పు ఓ గట్టి హెచ్చరిక అనే చెప్పాలి. రాజకీయాల్లో వికృత సంస్కృతి ఊడలు వేయడానికి ఆస్కారమిస్తున్న ఆ తీర్పు చెల్లదని తాజాగా ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు ఇవ్వడం హర్షణీయం.

1993లో అప్పటి ప్రధాని పివి నరసింహారావు నేతృత్వంలో మైనారిటీ కాంగ్రెస్ ప్రభుత్వం లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం నుంచి గట్టెక్కడానికి జెఎంఎం ఎంపీలకు ముడుపులు ముట్టజెప్పారన్న కేసులో నిందితులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 105, 194ను ఉటంకిస్తూ, చట్టసభల్లో చేసే సభ్యుల చర్యలు న్యాయ సమీక్ష పరిధిలోకి రావని వాదించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు నిర్భయంగా, స్వేచ్ఛగా సభలో మాట్లాడేందుకు, ఓటు వేసేందుకు ఈ అధికరణలు ప్రత్యేక రక్షణ కల్పిస్తున్నాయి. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై చట్ట సభలో సభ్యులు నిర్భీతిగా, నిస్సంకోచంగా మాట్లాడడానికి, ఓటింగ్‌లో పాల్గొనే వాతావరణం కల్పించేందుకు ఈ రక్షణలు ఉద్దేశించినవే తప్ప, సభ్యుల అవినీతికర ప్రవర్తనకు రక్షా కవచాలు కావు అని సుప్రీం కోర్టు తాజా తీర్పు స్పష్టం చేసింది. ఇటీవల హిమాచల్ ప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో తగినంత బలం లేకున్నా కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం ద్వారా అక్కడ బిజెపి ఎలా గెలిచిందీ అందరికీ ఎరుకే. ఇదొక్కటే కాదు, అదానీ అక్రమాల గురించి సభలో ప్రశ్నించినందుకు ఎంపీల ఇళ్లపైకి ఇడిని పంపి బెదిరించిన ఉదాహరణలు ఉన్నాయి.

వీటన్నిటిని దృష్టిలో పెట్టుకునే సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం చట్ట సభల్లో సభ్యుల భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రాధాన్యతను నొక్కి చెబుతూనే, అవినీతికర చర్యలకు పాల్పడినప్పుడు వారెంతటివారైనా బోనెక్కక తప్పదని స్పష్టం చేసింది. ముడుపులు తీసుకుని ఓటు వేసిన ఎమ్మెల్యేలు, ఎంపీలను అవినీతి నిరోధక చట్టం కింద ప్రాసిక్యూట్ చేయడానికి ఇది వీలు కల్పించింది. ఆ విధంగా శాసన నిర్ణాయక ప్రక్రియలో ధనబలం పాత్రను నిరోధించేందుకు ఈ తీర్పు ఉపయోగపడుతుంది. జెఎంఎం వ్యవస్థాపకుడు షిబు సోరెన్ కోడలు, జెఎంఎం మాజీ ఎమ్మెల్యే సీతాసోరెన్ 2012 రాజ్యసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి నుంచి లంచం తీసుకుని, ఓటు వేశారన్న కేసులో ఆర్టికల్ 105, 194ను ప్రస్తావించి, నిందితులు ఈ కేసు నుంచి బయటపడాలని చూడడంతో సుప్రీం కోర్టు దీనిలో జోక్యం చేసుకుని లోపభూయిష్టమైన పాత తీర్పును కొట్టేసింది. తాము ఎన్నుకున్న ప్రతినిధులు ప్రజా ప్రయోజనాల కోసం పాటుపడతారని ప్రజలు ఆశిస్తారు. వారి విశ్వాసాన్ని వమ్ము చేసి డబ్బులకు అమ్ముడుపోయే ప్రజా ప్రతినిధులను బోనులో నిలబెట్టాల్సిన అవసరాన్ని ఈ తీర్పు నొక్కి చెబుతోంది. మొత్తంగా ఈ తీర్ప శాసన నిర్మాణ ప్రక్రియ స్వచ్ఛంగా ఉండేందుకు, బేరసారాలు, వంటి తప్పుడు పనులకు పాల్పడకుండా సభ్యులను కట్టడి చేసే దిశగా వేసిన ఒక గొప్ప ముందడుగుగా నిలిచిపోతుంది.

మహనీయుల మాట



పురుషుల శాసనాపరమైన ప్రత్యేక హక్కులు...
మహిళలను దిగలాగుతున్నంత కాలం...
సమానత అనేది ఉండదు.
- వి.ఐ.లెనిన్

ఎక్కడి గొంగళి అక్కడే : డబ్ల్యుటిఓ అబుదాబి చర్చలు!


అంతర్జాతీయం

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజధాని అబుదాబీలో ఫిబ్రవరి 26 నుంచి మార్చి ఒకటవ తేదీ వరకు ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) మంత్రుల పదమూడవ సమావేశం (ఎంసి13) జరిగింది. 166 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. చిన్నాచితకా అంశాల మీద కొన్ని ఒప్పందాలు జరిగాయి తప్ప కీలకమైన వ్యవసాయం, మత్స్య సంపద సబ్సిడీలు, తదితర అంశాలపై ఎలాంటి ముందడుగు పడలేదు. ఉమ్మడి ప్రకటన కోసం నాలుగవ రోజు మూడు సార్లు సమావేశం వాయిదా పడింది. కుదరలా. మరో రోజు పొడిగించారు. చివరికి మరిన్ని చర్చలు కొనసాగిద్దాం అనే అంశం మీద తప్ప మరొక ఏకాభిప్రాయం లేదు. పేద వర్ధమాన దేశాలు తమ ప్రయోజనాల కోసం పట్టుబడితే, ధనిక దేశాలూ అంతకంటే గట్టిగా ఉడుం పట్టు పట్టాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందాలలో సంధికాలం నిబంధన (పీస్ క్లాజ్) ప్రకారం మన వంటి దేశాలు యథాతథ స్థితిని కొనసాగించేందుకు లభించిన ఊరట తప్ప కొత్తగా ఒరిగిందేమీ లేదు.

వాణిజ్య వివాదాల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉండే విధంగా సంస్కరించాలన్నది ఒక ప్రతిపాదన. ఇప్పుడున్న వ్యవస్థనే పని చేయనివ్వకుండా 2019 నుంచి అమెరికా, దాని వెనుక ఉన్న ఇతర ధనిక దేశాలు మోకాలడ్డుతుండటంతో ఎలాంటి కార్యకలాపాలు లేవు. ఎలక్ట్రానిక్ (ఇ) కామర్స్‌లో జరిగే లావాదేవీలపై సభ్యదేశాలు కస్టమ్స్ సుంకాలు విధించకూడదన్న నిర్ణయాన్ని 1998 నుంచి ప్రతి సమావేశంలో పొడిగించినట్లుగానే అబుదాబీలో కూడా 2026 వరకు అనుమతించారు. ఇది ఎగుమతుల్లో అగ్రస్థానంలో ఉన్న దేశాలకే లబ్ధి చేకూర్చుతుందని వేరే చెప్పనవసరం లేదు. మన వంటి దేశాలు 'ఎప్పుడైనా వాటి సరసన చేరకపోతామా, మార్కెట్లలో ప్రవేశించకపోతామా, మన కార్పొరేట్లకూ లబ్ధి చేకూర్చలేకపోతామా' అనే ఆశతో ఎదురుచూస్తున్నాయి. ఇదే సమయంలో అభివృద్ధి చెందిన దేశాలు వర్ధమాన దేశాల సబ్సిడీలకు గండికొట్టేందుకు చూడటంతో పాటు తమ సబ్సిడీలను మరింతగా పెంచుకుంటున్నాయి. వాటిని ప్రతిఘటించే స్థితిలో మిగతా దేశాలు లేవు. అయినా ఎండమావుల వెంట పరుగెత్తినట్లుగా మన వంటి దేశాల పరిస్థితి ఉంది. ఒకవైపు లబ్ధి కోసం రాజీ పడుతున్నాయి, మరోవైపు జనం నుంచి వ్యతిరేకతను చూసి ప్రతిఘటిస్తున్నాయి. మన రైతాంగానికి రక్షణ కల్పించేందుకు గాను కొన్ని పంటలకు కనీస మద్దతు ధర విధానం, ఆహార భద్రతకు భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) ద్వారా ప్రభుత్వమే



ఎం. కోటేశ్వరరావు



ఎలక్ట్రానిక్ (ఇ) కామర్స్‌లో జరిగే లావాదేవీలపై సభ్యదేశాలు కస్టమ్స్ సుంకాలు విధించకూడదన్న నిర్ణయాన్ని 1998 నుంచి ప్రతి సమావేశంలో పొడిగించినట్లుగానే అబుదాబీలో కూడా 2026 వరకు అనుమతించారు. ఇది ఎగుమతుల్లో అగ్రస్థానంలో ఉన్న దేశాలకే లబ్ధి చేకూర్చుతుందని వేరే చెప్పనవసరం లేదు. మన వంటి దేశాలు 'ఎప్పుడైనా వాటి సరసన చేరకపోతామా, మార్కెట్లలో ప్రవేశించకపోతామా, మన కార్పొరేట్లకూ లబ్ధి చేకూర్చలేకపోతామా' అనే ఆశతో ఎదురుచూస్తున్నాయి. ఇదే సమయంలో అభివృద్ధి చెందిన దేశాలు వర్ధమాన దేశాల సబ్సిడీలకు గండి కొట్టేందుకు చూడటంతో పాటు తమ సబ్సిడీలను మరింతగా పెంచుకుంటున్నాయి. వాటిని ప్రతిఘటించే స్థితిలో మిగతా దేశాలు లేవు. అయినా ఎండమావుల వెంట పరుగెత్తినట్లుగా మన వంటి దేశాల పరిస్థితి ఉంది. ఒకవైపు లబ్ధి కోసం రాజీ పడుతున్నాయి, మరోవైపు జనం నుంచి వ్యతిరేకతను చూసి ప్రతిఘటిస్తున్నాయి.

ఆహారధాన్యాల సేకరణ విధానాన్ని అమలు జరుపుతున్నాం. ఈ రెండూ కూడా డబ్ల్యుటిఓ నిబంధనలకు విరుద్ధమని వాటిని ఎత్తివేయాలని అమెరికా, ఐరోపా దేశాలు 2013 నుంచి పెద్ద ఎత్తున ఒత్తిడి తెస్తున్నాయి. వాటిని సంతుష్టీకరించేందుకు 2020లో నరేంద్ర మోడీ తెచ్చిన మూడు సాగు చట్టాలు రాజీలో భాగమైతే, రైతుల ప్రతిఘటనతో క్షమాపణలు చెప్పి మరీ తోక ముడవటం రెండోదానికి నిదర్శనం. మొదటిది వాస్తవం, రెండవది వంచన. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించేందుకు మొరాయించటమే దీనికి నిదర్శనం. అంతిమ ఫలితం ఏమంటే ధనిక దేశాల ఒత్తిడే ఎక్కువగా పని చేస్తున్నది. ముందే చెప్పుకున్నట్లుగా సంధికాలం నిబంధన (పీస్ క్లాజ్) ఇంకా అమల్లో ఉన్నందున ఎఫ్‌సిఐ, ప్రజా పంపిణీ వ్యవస్థలు ఇంకా కొనసాగుతున్నాయి. ప్రపంచంలో వివిధ దేశాలు రైతాంగానికి ఏటా లక్ష కోట్ల డాలర్ల మేర సబ్సిడీలు ఇస్తున్నాయి. వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసే దేశాలు వీటిని ఎత్తివేసి మార్కెట్లో ప్రవేశించే హక్కు తమకు కల్పించాలని పట్టుబడుతున్నాయి. ఇదే సమయంలో నిబంధనలకు వక్రభాష్యాలు చెప్పి పెద్ద ఎత్తున అవి సబ్సిడీలు ఇస్తున్నాయి. ఐరోపా దేశాలు ఇస్తున్న సబ్సిడీలను ఎత్తివేస్తే ప్రపంచంలో వ్యవసాయ ఉత్పత్తుల ధరలు ఎనిమిది శాతం పెరుగుతాయని, అది న్యూజిలాండ్ రైతులకు ఎంతో మేలు చేస్తుందని ఒక సంస్థ చేసిన విశ్లేషణను న్యూజిలాండ్ ప్రతినిధి ఉటంకించారు.

అబుదాబీలో తేలని మరొక అంశం సముద్ర ఉత్పత్తులకు సబ్సిడీలు. ప్రపంచంలో 26 కోట్ల మంది వీటి వేటలో ఉపాధి పొందుతున్నారు. చిన్న స్థాయిలో చేపలను పట్టే దేశాల వారు సబ్సిడీల వలన నష్టపోతున్నారు. ఆయా దేశాల సముద్ర తీరానికి రెండు వందల నాటికల్ మైళ్ల అవతల ఎవరైనా చేపలు పట్టవచ్చు. చైనా, ఐరోపా లోని ధనిక దేశాల దగ్గర భారీ నౌకల ద్వారా చేపలను పట్టే సంస్థలు ఉన్నాయి. వాటితో చిన్నవారు పోటీ పడలేరు. భారీ నౌకలకు వ్యతిరేకంగా వర్ధమాన, పేద దేశాలు తెస్తున్న ఒత్తిడికి ఎలాంటి ఫలితమూ కనిపించటం లేదు. రెండవది సముద్ర ఉత్పత్తుల నిర్వచనాల్లో ఉన్న లొసుగులను ఆధారం చేసుకొని ధనిక దేశాలు వ్యవసాయానికి ఇస్తున్నట్లుగానే వీటికి భారీ సబ్సిడీలు ఇస్తున్నాయి.రెండు సంవత్సరాల క్రితం కుదిరిన ఒప్పందం ధనిక దేశాల సంస్థలకు మేలు చేకూర్చేదిగా ఉంది. చట్టవిరుద్ధంగా, వివరాలు వెల్లడించని, నియంత్రణ విధానం లేకుండా పట్టినవాటికి, పరిమితికి మించి నిల్వలు ఉన్న చేపలకు సబ్సిడీ ఇవ్వకూడదన్న నిబంధనను 2022లో ఆమోదించారు. ఈ ఒప్పందాన్ని నూట పది దేశాలు ఆమోదిస్తేనే అమల్లోకి వస్తుంది, మరొక 39 దేశాలు సంతకాలు చేయాల్సి ఉంది. దీని నిబంధనల్లో ఉన్న లోపాల కారణంగా ఏకీభావం కుదరలేదు. ఈ ఒప్పందం మీద జరిగిన ప్రజా విచారణలో పాల్గొన్న వారు ఇప్పటి వరకు కార్పొరేట్లు భూములను కొల్లగొట్టారని, ఇది అమల్లోకి వస్తే సముద్రాలను ఆక్రమిస్తారని, నియంత్రణలు లేకపోతే దోపిడీకి హద్దే ఉండదని హెచ్చరించారు. పేద దేశాలు ప్రపంచ వాణిజ్య సంస్థ నుంచి వెలుపలికి వచ్చి ప్రత్యామ్నాయం గురించి ఆలోచించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ పేరుతో పెట్రోలియం ఉత్పత్తుల మీద ఇస్తున్న సబ్సిడీని ఎత్తివేయాలన్న ధనిక దేశాల డిమాండ్‌కు అబుదాబీలో మరో అడుగు ముందుకు పడింది. మన దేశంలో నరేంద్ర మోడీ సర్కార్ సబ్సిడీలను ఎత్తివేయటమేగాక, సెస్సుల రూపంలో జనం జేబులను కొల్లగొడుతున్న సంగతి తెలిసిందే.

ప్రపంచ వాణిజ్య సంస్థ ద్వారా కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడటం కంటే తక్షణమే ప్రత్యామ్నాయంగా పేద దేశాలకు ఆహార సర్వసత్తాక హక్కు, సామాజిక న్యాయం, అంతర్జాతీయ సౌహార్ద్రతల ప్రాతిపదికన సంస్కరణలు జరగాలని అబుదాబీ సమావేశాలను ఉద్దేశించి అనేక రైతు, వ్యవసాయ కార్మిక, ఇతర వ్యవసాయ సంబంధ సంస్థలు కోరాయి. బహుముఖ సంక్షోభాలు తలెత్తిన వర్తమానంలో వాటిని పరిష్కరించేందుకు డబ్ల్యుటిఓ పనికిరాదని, ప్రత్యామ్నాయం గురించి ఆలోచించాలని కోరాయి. ఆసియా, ఐరోపా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలలోని 65 దేశాల్లో 2023లో రైతులు పోరుబాట పట్టారని వారిలో ఉన్న అశాంతికి ఇది నిదర్శనమని పేర్కొన్నాయి. ధనిక దేశాల నుంచి చౌకగా వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులతో అనేక దేశాల్లో రైతులు నష్టపోతున్నారు. కొన్ని చోట్ల పర్యావరణ రక్షణ పేరుతో వ్యవసాయం మీద ఆంక్షలు విధిస్తున్నారు. పంజాబ్, హర్యానాల్లో వరుసగా వరి వేయకుండా పంటల మార్పిడి పద్ధతిని అనుసరిస్తే మూడు పప్పుధాన్యాలు, పత్తి, మొక్కజొన్నలను కనీస మద్దతు ధరలకు ఐదు సంవత్సరాల పాటు కొనుగోలు చేస్తామని తాజాగా కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను రైతులు తిరస్కరించిన సంగతి తెలిసిందే.

అబుదాబీలో మన దేశం వ్యవహరించిన తీరుతెన్నులను చూద్దాం. ఆహార ధాన్యాల సేకరణ, నిల్వలు, కనీస మద్దతు ధరల విధానాన్ని కొనసాగించాలని కోరటం తప్ప వాటిని వ్యతిరేకిస్తున్న అమెరికా, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి దేశాల మీద గట్టిగా ఒక్క మాట కూడా మాట్లాడలేదంటే అతిశయోక్తి కాదు. వ్యాపారేతర అంశాలను ఎజెండాలో చేర్చకుండా చూడటంలో, దేశ ప్రయోజనాలను కాపాడటంలో విజయవంతం అయినట్లు మన దేశ అధికారులు వర్ణించినట్లు వార్తా సంస్థలు తెలిపాయి. చైనాతో 120 దేశాలు ముందుకు తెచ్చిన "అభివృద్ధి కోసం పెట్టుబడుల ఒప్పంద" ప్రతిపాదనను మన దేశంతో పాటు దక్షిణాఫ్రికా అడ్డుకున్నాయి. ఈ పెట్టుబడులు డబ్ల్యుటిఓ ద్వారా వస్తే అభ్యంతరం లేదని, వేరే మార్గంలో ప్రతిపాదించినందున వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నాయి. అదే విధంగా ఎగుమతులకు లింగవివక్షను ముడి పెట్టటాన్ని కూడా అడ్డుకున్న వాటిలో మనదేశం ఒకటి. ఆహార సబ్సిడీకి 1986-88 సంవత్సరాల ధరలను ప్రాతిపదికగా తీసుకుంటున్నారని, దీన్ని తాజా ధరలతో నవీకరించాలని మన దేశం కోరింది. విదేశాల్లో ఉన్న వలస కార్మికులు (వీరికి అతిథి కార్మికులని ముద్దుపేరు) తమ దేశాలకు పంపే పొదుపు మొత్తాల ఖర్చు ఆరు శాతానికి మించి ఉంటోంది. దీన్ని తగ్గించాలని ఆ యా దేశాలు కోరుతుండగా వీల్లేదని ధనిక దేశాలు పట్టుబడుతున్నాయి. ఎందుకు అంటే నగదును బదిలీ చేసే సేవా సంస్థలన్నీ అక్కడే ఉన్నాయి, వాటి లాభాలు తగ్గకూడదన్నది వాటి వాదన. మన కార్మికులు 2023లో విదేశాల నుంచి 125 బిలియన్ డాలర్లు పంపారు. దీన్నిబట్టి విదేశీ సంస్థలకు దాదాపు ఎనిమిది బిలియన్ డాలర్ల మేర లబ్ధి చేకూరినట్లే.

అంతా మీరే చేశారంటూ అబుదాబీ సమావేశాల వైఫల్యం గురించి ఐరోపా యూనియన్ దేశాలు మన మీద విరుచుకుపడ్డాయి. ఈ సమావేశాల్లో మన ప్రతినిధిగా పాల్గొన్న కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ఒక పత్రికతో మాట్లాడుతూ వాణిజ్యేతర అంశాలను ప్రధాన ఎజెండాలోకి రాకుండా చూడగలిగామని చెప్పారు. శాంతి సంధి నిబంధన మనకు అనుకూలంగా ఉన్నందున పెద్దగా ఆందోళన చెందాల్సిన పని లేదని అన్నారు. ఏ లక్ష్యాలతో మన దేశం ఆ సమావేశాల్లో పాల్గొన్నదో వాటి గురించి సంతృప్తితో తిరిగి వచ్చామని, దేశ ప్రయోజనాలను కాపాడామని సంతోషం వెలిబుచ్చారు. శాంతి నిబంధన ఉన్నందున ఆహార ధాన్యాలను నిల్వచేయవచ్చని, పేదలకు ఉచితంగా పంచవచ్చని చెప్పారు. చేపల సబ్సిడీలకు సంబంధించి నిర్వచనాలు సంతృప్తికరంగా లేవన్నారు. మూడు దశాబ్దాలుగా డబ్ల్యుటిఓ సాధించిందేమీ లేనందున అసలు ఈ సంస్థే పనికి మాలిందనే అభిప్రాయం కూడా వెల్లడించిన వారు లేకపోలేదు. బహుళజాతి కార్పొరేట్ సంస్థల మేలు కోసం ధనిక దేశాలు ముందుకు తెచ్చిన ఈ సంస్థ మీద ఇలాంటి వ్యాఖ్యలు వెలువడుతున్నాయంటే పెట్టుబడిదారీ విధాన వైఫల్యానికి బలమైన నిదర్శనంగా చెప్పవచ్చు.

◆

ప్రైవేటు ఫీజులు - ప్రభుత్వ నియంత్రణ?

సమస్య

రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ల ఫీజులు చూస్తే కళ్లు తిరగాల్సిందే. కార్పొరేట్ స్కూళ్లల్లో ఎల్‌కేజీ ఫీజులే సుమారు రూ.50 వేల నుంచి రూ.లక్షన్నర మధ్యలో వసూలు చేస్తున్నారు. ఇంకా విద్యా సంవత్సరం పూర్తి కాకుండానే ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ముసుగులో ఫీజుల మోత మోగిస్తున్నాయి. కొన్ని స్కూళ్లల్లోనైతే అప్పుడే అడ్మిషన్లు పూర్తయినట్లు చెబుతున్నారు.

తమ పిల్లలను నాణ్యమైన చదువులు చదివించాలన్న తల్లిదండ్రుల కోరిక ప్రైవేట్ విద్యా సంస్థలకు మంచి అవకాశంగా తయారైంది. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు తెర తీశారు. పట్టణాల్లో చదవాలంటే హాస్టలు వసతి కూడా వారికి అవసరమవుతుంది. దీంతో స్కూలు, హాస్టల్ పేరుతో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు, ఆ తర్వాత విద్యార్థులకు పాఠశాలను బట్టి రూ. 60 వేల నుంచి సుమారు లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు తాము తక్కువ కాదంటూ కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ఇదే సంప్రదాయానికి దిగాయి. సాధారణ చదువులతో ఐఐటి ఫౌండేషన్ అంటూ మరికొంత నొక్కుతున్నాయి. దీంతో విద్యార్థులను స్కూళ్లలో చేర్పించేందుకు వచ్చి, వెనక్కి వెళ్లలేక చేర్పించే సాహసం చేయలేక తలిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు.

విద్యాహక్కు చట్టం అమలు తుంగలోకి...

విద్యాహక్కు చట్టం సెక్షన్-6 ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడ్మిషన్లు జరగాలి. సెక్షన్-11 ప్రైవేటు యాజమాన్యాలు గవర్నింగ్ బాడీ నిర్ణయించే ఫీజు కంటే ఎక్కువ వసూలు చేయకూడదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి. సెక్షన్ 1, 2 ప్రకారం స్కూల్ స్టాఫ్ సెలక్షన్ కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం టీచర్లను, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించి వారి వివరాలు, విద్యార్హత, వారికి ఇచ్చే వేతనాల వివరాలను నోటీస్ బోర్డ్‌లో పెట్టాలని చట్టం చెబుతుంది. సెక్షన్-12 ప్రకారం టీచర్, విద్యార్థుల నిష్పత్తి 1:20కి మించరాదు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు యాజమాన్యం 25 శాతం సీట్లను ఎస్‌సి, ఎస్‌టి, వికలాంగులకు, మైనారిటీలకు కేటాయించాలి. పాఠశాల యాజమాన్యాలు నోట్ బుక్స్, యూనిఫారాలు, స్కూల్ బ్యాగులు, ఇతర స్టేషనరీని అమ్మరాదు. ఎక్కడ కొనుగోలు చేయాలో కూడా సూచించరాదు. విద్యార్థుల ఫీజు వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచాలి. ఆట స్థలం తప్పనిసరిగా ఉండాలి. మున్సిపాలిటీ పరిధిలో పాఠశాలల్లో 1000 చదరపు మీటర్ల ఆటస్థలం, గ్రామీణ ఇతర ప్రాంతాల్లో 2000 చదరపు మీటర్ల ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. పాఠశాల యాజమాన్యం అభం శుభం తెలియని చిన్నారుల చేతికి స్కూల్ ఫీజుల రసీదులు ఇస్తున్నది. మీ అమ్మానాన్న ఇంకా ఫీజు చెల్లించలేదంటూ వారిని కించ పరుస్తున్నారు. ఫీజు స్లిప్పులను చిన్నారుల చేతికిస్తే జరిమానా ఉంటుంది.




టి. నాగరాజు

అనుమతులు లేకుండా స్కూళ్లను ప్రారంభించ కూడదు. ప్రభుత్వ అనుమతి తోనే ప్రారంభించాలి. ఆరు నెలల్లోపు అనుమతులు పొందాలి. భవనానికి ప్రహరీ ఉండి, గాలి వెలుతురు బాగా వచ్చేలా ఉండాలి. చిన్నారులు నిద్రపోవడానికి ప్రత్యేకంగా విశ్రాంతి గది ఉండాలి. మరుగుదొడ్లు, స్నానాల గదిలో టవలు, సబ్బులు ఉంచి, పరిశుభ్రత చర్యలు పాటించాలి. ప్లే స్కూల్‌కు తప్పనిసరిగా ప్లే స్కూల్ అని బోర్డు పెట్టాలి. ప్రవేశాలు పూర్తయిన తర్వాత తల్లిదండ్రుల కమిటీని నెలలోపు నియమించాలి. ఈ కమిటీని ఏటా మారుస్తుండాలి. ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసి ఆ వివరాలను నమోదు చేయాలి. పిల్లలకు జంక్‌ఫుడ్‌ను అనుమతించకూడదు. పోషకాలతో కూడిన ఆహారాన్ని మాత్రమే ఇవ్వాలి. ఇటువంటి నిబంధనలు చాలా స్కూళ్లు పాటించకుండా నడుపుతున్నాయి. ప్రతి జిల్లాకు జిల్లా విద్యాశాఖ అధికారి పర్యవేక్షణలో కమిటీని ఏర్పాటు చేసి, ఫీజులను నియంత్రించే ఆలోచన చేయాలి. అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేటు పాఠశాలల పైన కఠిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే పాఠశాలల గుర్తింపును రద్దు చేసే విధంగా చర్యలు చేపట్టాలి.

తమ పిల్లలకు ఇంగ్లీష్ మీడియం చదువులు చెప్పించాలనే ఉద్దేశంతో అడ్మిషన్ల కోసం ప్రైవేట్ స్కూళ్లకు వెళుతున్న తల్లిదండ్రులు అక్కడి ఫీజులు చూసి, వాటిని కట్టడం తమ వల్ల కాదని నిరాశతో వెనుదిరిగి వస్తున్న స్థితి తెలుగు రాష్ట్రాలలో నెలకొంది. ప్రభుత్వం ఎన్ని జీవోలు, నిబంధనలు రూపొందించినా తమ రూల్ తమదే అనేలా కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్లు ప్రవర్తిస్తున్నాయి. కొన్ని స్కూళ్లయితే ఒకేసారి మొత్తం అడ్మిషన్ ఫీజు, పాఠశాల ఫీజు కట్టాలనే నిబంధనలను అమలు చేస్తున్నాయి. లేదంటే అడ్మిషన్లు ఇవ్వబోమంటూ విద్యార్థుల తల్లిదండ్రులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. 2024-25కి గాను పలు పాఠశాలల యాజమాన్యాలు ఫీజులు భారీగా పెంచాయి. ప్రస్తుతం ఉన్న ఫీజుల కంటే ఎక్కువగా 10 నుంచి 30 శాతం వరకు ఫీజులు పెంచారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. అంతేకాకుండా ఈ విద్యా సంవత్సరం వార్షిక పరీక్షలు ఇంకా ముగియక ముందే వచ్చే ఏడాదికి కట్టాల్సిన స్కూల్ ఫీజుల విషయంలో కొన్ని కార్పొరేట్, ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రులకు వాట్సాప్ మెసేజ్‌లు, నోటీసులు, మెయిళ్లు పంపడం గమనార్హం. కొత్తగా తీసుకునే అడ్మిషన్లు గడువు తేదీలు ముగిశాయి. విద్యా హక్కు చట్టానికి విరుద్ధంగా స్క్రీనింగ్ టెస్టులు, తల్లిదండ్రులు ఇంటర్వ్యూల ఆధారంగా వారు చేస్తున్న ప్రొఫెషన్ తెలుసుకుని వివక్షాపూరితంగా వ్యవహరిస్తూ అసమానతలు పెంచుతున్నారు.

ప్రతి సంవత్సరం తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, విద్యావేత్తలు, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, జడ్జి కమిటీ సభ్యులుగా ఉన్న 'డిస్ట్రిక్ట్ ఫీ రెగ్యులేషన్ కమిటీ' ఫీజులను నియంత్రణ చేసే నియంత్రణ వ్యవస్థ ఉండాలి. పాఠశాలలను దుకాణాలుగా మార్చి టై, బెల్ట్, పాఠ్యపుస్తకాలు అమ్మడంపైనా నియంత్రణ చేయాలి. ప్రత్యేక చట్టాన్ని ఆమోదించి ప్రతి సంవత్సరం ఫీజులను పక్కాగా అమలు చేయాలి. ప్రభుత్వ పర్యవేక్షణ పెంచాలి. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులను ధిక్కరించిన సంస్థలపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వం కఠిన చట్టాలు రూపొందించాలి. ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, చిన్న విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా ఉద్యమం చేపట్టాల్సి బాధ్యత ఉంది.



ఫీజులపై నియంత్రణ ఏది?

ప్రైవేటు, కార్పొరేట్ ఫీజుల నియంత్రణ కోసం అన్ని రకాల ఉత్తర్వులూ వున్నాయి. కానీ ఆచరణలో అవన్నీ ఉత్తవే. 1994లో వచ్చిన జీవో నెం-1 ప్రైవేటు పాఠశాలలు స్థాపన, నిర్వహణ, అడ్మిషన్లు, ఫీజులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ, తనిఖీలు తదితర విధివిధానాలను స్పష్టం చేస్తున్నాయి. వాటిని అమలు చేయలేమని ప్రైవేటు విద్యాసంస్థలు చెప్పేస్తున్నాయి. 2009లో వచ్చిన జీవో నెం-91లో ఫీజు స్ట్రక్చర్ నిర్వచించబడింది. వాటిని అమలు చేయకుండా ప్రైవేటు యాజమాన్యాలు కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకున్నాయి. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో పేద విద్యార్థుల చదువు కోసం విద్యాహక్కు చట్టం కల్పించిన ఉచిత విద్యకు తీసుకొచ్చిన జీవో నెం 46/2010పై కూడా కోర్ట్ స్టే తీసుకుని వచ్చారు. పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు వినియోగించడం లేదు. షూ, టై, బెల్టు అమ్మే వ్యాపార కేంద్రాలుగా పాఠశాలలు మారినా చర్యలు తీసుకోకుండా అధికారులు చేతులెత్తేశారు. ఈ నేపథ్యంలో ప్రైవేటు, కార్పొరేట్ ఫీజుల నియంత్రణకై అనేక వాదనలు జరుగుతున్నాయి. అటానమస్ హోదా కల్గిన విద్యాసంస్థలలో ప్రభుత్వం జోక్యం చేసుకోరాదని యాజమాన్యం వాదనలు వినిపిస్తున్నాయి. 2002లో "టి.ఎ.పాయ్. వర్సెస్ కర్ణాటక ప్రభుత్వం" 2003లో "ఇస్లామిక్ ఎడ్యుకేషన్ అకాడమీ వర్సెస్ కర్ణాటక ప్రభుత్వం", 2004లో "మోడరన్ స్కూల్ వర్సెస్ ఢిల్లీ ప్రభుత్వం", 2005లో పి.ఎ.ఇనాందారి వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వం" కేసులలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులలో చాలా స్పష్టత వచ్చింది. నాన్ ప్రాఫిట్ సంస్థలైన ప్రైవేటు విద్యాసంస్థలు క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేయకుండా సరైన యంత్రాంగం ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సుప్రీం తెలిపింది. కానీ ఈ మార్గదర్శకాలు ఎక్కడా అమలు కావడం లేదు.

నియంత్రణ చట్టం అవశ్యం

ప్రైవేటు ఫీజుల దందాను నియంత్రించేందుకు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, పంజాబ్ సహా 15 రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తెచ్చాయి. తెలంగాణలో కూడా ఇదే బాట పట్టాలని రాష్ట్ర ప్రభుత్వం తొలుత భావించింది. దాదాపు 11 వేల ప్రైవేటు బడులను నియంత్రణ పరిధిలోకి తేవాలని భావించింది. కానీ ఆచరణలో గత ప్రభుత్వం ఈ కృషి చేయలేదు. రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19(1) ప్రకారం విద్యను ఉచితంగా అందించాలి. ప్రైవేటు విద్యాసంస్థల నిర్వహణలో ఉపాధ్యాయుల జీతాలు ఉంటాయి కాబట్టి...ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఆయా సంస్థల ఎకౌంట్లను సమగ్రంగా పరిశీలించి సరైన కారణాలు ఉన్నప్పుడు మాత్రమే నిర్వహణ ఖర్చులు 15 శాతం మించకుండా పెంచుకునేలా చట్టం చేయాలి. ప్రతి సంవత్సరం తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, విద్యావేత్తలు, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, జడ్జి కమిటీ సభ్యులుగా ఉన్న 'డిస్ట్రిక్ట్ ఫీ రెగ్యులేషన్ కమిటీ' ఫీజులను నియంత్రణ చేసే నియంత్రణ వ్యవస్థ ఉండాలి. పాఠశాలలను దుకాణాలుగా మార్చి టై, బెల్ట్, పాఠ్యపుస్తకాలు అమ్మడంపైనా నియంత్రణ చేయాలి. ప్రత్యేక చట్టాన్ని ఆమోదించి ప్రతి సంవత్సరం ఫీజులను పక్కాగా అమలు చేయాలి. ప్రభుత్వ పర్యవేక్షణ పెంచాలి. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులను ధిక్కరించిన సంస్థలపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వం కఠిన చట్టాలు రూపొందించాలి. ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, చిన్న విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా ఉద్యమం చేపట్టాల్సి బాధ్యత ఉంది.

/ వ్యాసకర్త ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,
సెల్ : 9490098292/

ప్రమాదంలో వన్యప్రాణులు

అడవుల నరికివేత, పోడు వ్యవసాయం, ప్రకృతి వైపరీత్యాలు, అక్రమ సంపాదనకు జంతు వేట, అటవీ సంపద దుర్వినియోగం, పర్యావరణ కాలుష్యం, భూతాపం, ఓజోన్ పొర పలుచబడడం లాంటి కారణాలతో అటవీ జంతుజాలానికి ప్రమాదం పొంచి ఉన్నది. సాధారణ జాతులు, విపత్తులో ఉన్న జాతులు, హానికర స్థితిలో ఉన్న జాతులు, అరుదైన జాతులు, అంతరించి పోయిన జాతులు వంటి పలు రకాలైన వన్యప్రాణులు ప్రమాద హెచ్చరికలు చేస్తున్నాయి. అంతరించి పోయిన వర్గంలో తెలుపు హెరోన్, సైబేరియన్ క్రేన్, తెలుపు వల్చర్, సాఫిష్, రెడ్ టర్టిల్, రాక్ ర్యాట్, పాండిచ్చెరి షార్క్, రీనోసీరోస్, చేపలు తినే మ్నెసళ్ళు మ్నెదలగు పలు జీవజాతులు ఉన్నాయి. వీటి ఆవాసాలను కాపాడడం, అక్రమ వేటను అరికట్టడం, పోడు వ్యవ సాయానికి ప్రత్యామ్నాయాలు వెదకడం, జాతీయ ఉద్యానవనాల ఏర్పాటు, అభయారణ్యాల నిర్వహణ, ఫారెస్ట్ రిజర్వుల అజామాయిషీ, అటవీ చట్టాలను కఠినంగా అమలు చేయడం, అక్రమ అడవుల నరికివేతను అడ్డుకోవడం, అడవుల్లో మానవ రవాణ వ్యవస్థలను చేపట్టకపోవడం, విపత్తులో ఉన్న జీవ జాతుల పునరుత్పత్తికి చర్యలు తీసుకోవడం లాంటి చర్యలు చేపట్టడం ద్వారా వన్యప్రాణుల సంరక్షణకు బీజాలు పడతాయి. జీవవైవిధ్యానికి విఘాతం కలిగితే కరోనా లాంటి విశ్వ మహమ్మారులు విజృంభిస్తాయని మన అనుభవాలు తెలుపుతున్నాయి. భూమిని నివాసయోగ్య గ్రహంగా కాపాడుకున్నపుడే భవిష్యత్ తరాలవారు పర్యావరణ పరిరక్షణతో ఆరోగ్యకర వాతావరణంలో నివసించగలుగుతారు.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
సెల్ : 9949700037

सशस्त्र बल चिकित्सा सेवा के नर्सिंग कॉलेज में शामिल हों
बीएससी (नर्सिंग) पाठ्यक्रम–2024

నర్సింగ్ కళాశాలల్లో చేరండి
AFMS క్రింద
B.Sc (నర్సింగ్) కోర్సు - 2024


सशस्त्र बल चिकित्सा सेवा के नर्सिंग कॉलेज में बीएससी (नर्सिंग) पाठ्यक्रम–2024 के लिए इच्छुक महिला उम्मीदवार का नीट (यूजी) 2024 परीक्षा में सफल होना अनिवार्य हैं। पात्रता, नियम एवं शर्तों की जानकारी रोजगार समाचार में प्रकाशित की जायेगी। यह सूचना इस वेबसाइट **www.joinindianarmy.nic.in** पर भी उपलब्ध होगी।

AFMS క్రింద నర్సింగ్ కళాశాలలో ప్రవేశం కోరుకునే మహిళా అభ్యర్థులు తప్పనిసరిగా NEET (UG) 2024లో అర్హత సాధించి ఉండాలి. అర్హత, నిబంధనలు మరియు షరతులు ఎంప్లాయ్‌మెంట్ న్యూస్/రోజ్‌గార్ సమాచార్ లో నిర్ణీత సమయంలో ప్రచురించబడతాయి. అదే వెబ్‌సైట్ **www.joinindianarmy.nic.in.** వద్ద అందుబాటులోకి కూడా రానుంది

CBC10601/11/0072 /2324

నిరాశా నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్న యువతరం

- నిరుద్యోగం, ధరాఘాతం, ద్రవ్యోల్బణంపై ఆందోళన
- మత సంబంధాల్లో పురోగతిపైనా పెదవి విరుపు



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గత సంవత్సరం డిసెంబరులో నిర్వహించిన యూగవ్–మింట్–సీపీఆర్ మిల్లెనియల్ సర్వే యువతలో నెలకొన్న నిరాశా నిస్పృహలకు అద్దం పట్టింది. రాబోయే ఐదు సంవత్సరాల్లో యువతకు మెరుగైన ఉద్యోగాలు లభిస్తాయని 43% మంది ఆశాభావంతో ఉండగా 57% మంది మాత్రం తమకు ఆలాంటి నమ్మకం ఏమీ లేదని పెదవి విరిచారు. దేశంలో మతపరమైన సంబంధాలు మెరుగుపడతాయని 31% మంది మాత్రమే అభిప్రాయపడ్డారు.

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేస్తామని 79% మంది గట్టిగా చెప్పడం మంచి సంకేతంగా భావించవచ్చు. ముఖ్యంగా 1996 తర్వాత జన్మించిన వారు ఓటు వేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ వయసు వారిలో 75% మంది తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకుంటామని చెప్పారు. 1981కి ముందు జన్మించిన వారిలో ఈ శాతం 85గా ఉండడం గమనార్హం. దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యలకు రాబోయే ఐదు సంవత్సరాల్లో పరిష్కారం లభిస్తుందన్న విశ్వాసం తమకు లేదని ప్రజలు తేల్చి చెప్పారు.

'దేశంలో రాబోయే ఐదేండ్లలో హిందూ, ముస్లింల మధ్య మత సంబంధాలు మెరుగుపడతాయని 31% కంటే ఎక్కువ మంది భావించడం లేదు. సంబంధాలు మెరుగుపడతాయని అనుకుంటున్న వారిలో హిందువులు 31% మంది ఉండగా ముస్లింలు 42% మంది ఉండడం గమనార్హం. పేదరికం తగ్గుతుందని కేవలం 38% మంది మాత్రమే నమ్ముతున్నారు. రాబోయే ఎన్నికల్లో ఎవరు గెలిచినప్పటికీ 2029 నాటికి యువతకు మెరుగైన ఉద్యోగాలు లభిస్తాయని 43% మంది చెబుతుంటే 57% మంది అలాంటి ఆశలేవీ లేవని అంటున్నారు. ప్రపంచంలోని మూడు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థల జాబితాలో భారత్ చేరుతుందని 48% మంది భావిస్తున్నారు' అని సర్వే తెలిపింది. దేశం ఎదుర్కొంటున్న మూడు అతి పెద్ద సమస్యల్లో నిరుద్యోగం ఒకటని 49% మంది అభిప్రాయపడ్డారు. తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో అయితే 54% మంది ఇదే అభిప్రాయంతో ఉన్నారు. 40% మందికి ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం ప్రధాన సమస్యలుగా కన్పించాయి. అవినీతి, మహిళల భద్రత సమస్యలను 34% మంది ప్రస్తావించారు.

దేశంలోని 200 నగరాలు, పట్టణాలకు చెందిన 12,544 మంది ఈ సర్వేలో పాల్గొన్నారు. వారిలో 84% మంది 21 శతాబ్దం ప్రారంభం నాటికి యుక్త వయసుకు చేరుకున్న వారే.

సివిల్ పరీక్షలకు దరఖాస్తులకు గడువు పెంపు

న్యూఢిల్లీ : సివిల్ సర్వీస్ ఎగ్జామినేషన్(సిఎస్ఇ) 2024 పరీక్షకు దరఖాస్తుల గడువును యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యుపిఎస్‌సి) మంగళవారం పొడిగించింది. అఖిల భారత సర్వీసుల్లో 1,056 ఉద్యోగాల భర్తీకి ఫిబ్రవరి 14న యూపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ దరఖాస్తుల గడువు మార్చి 5తో ముగియడంతో ఆ గడువును ఒక్కరోజు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. దీంతోపాటు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లో 150 ఖాళీల భర్తీకి ప్రిలిమినరీ పరీక్ష దరఖాస్తుల గడువును సైతం పొడిగించింది.

यूनियन बैंक Union Bank of India
అస్సెట్ రికవరీ శాఖ
249/3ఆర్‌టి, 1వ అంతస్తు, మెయిన్ రోడ్డు, ఎస్ఆర్ నగర్, హైదరాబాద్-500038. మొబైల్ : 9391315006.

అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2)/రూల్ 8(6)

తేది : 28.02.2024

టు: రుణగ్రహీత : సద్గురు టెక్స్‌టైల్స్, హెచ్ఐజి–214, రోడ్డు నం.2, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ–500072.
యాజమాన్యం : శ్రీమతి. పోతుల శిల్ప, ఫ్లాట్ ఎస్–2, 2వ అంతస్తు, అషుతోష్ రెసిడెన్సీ, హౌ.నం.8-3-684/3/15/1, ఫ్లాట్ నం.53 నవోదయ కో ఆప్ ఇంటి భవనం సొసైటీ, టి.బి.నం.79/75, యల్లారెడ్డిగూడ, హైదరాబాద్–500073 (టిజి).
హామీదారులు : శ్రీ.పోతుల ఆదినారాయణ, ఫ్లాట్ ఎస్–2, 2వ అంతస్తు, అషుతోష్ రెసిడెన్సీ, హౌ.నం.8-3-684/3/15/1, ఫ్లాట్ నం.53, నవోదయ కో ఆప్ హౌస్ బిల్డింగ్ సొసైటీ, టి.బి.నం.79/75, యల్లారెడ్డిగూడ, హైదరాబాద్–500073 (టిజి).
సర్/మేడం,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, హైదరాబాద్ (శ్రీనగర్ కాలనీ శాఖ, యుబిఐ (ఇ–ఎబి), హైదరాబాద్ నుండి ఆతర్వాత ఖాతా బదిలీ చేయబడుతుంది) క్రింద బ్యాంక్‌కు బకాయి ఉన్న రియలైజేషన్ మొత్తం కొరకు శ్రీ.పోతుల ఆదినారాయణకు చెందిన ఆస్తి విక్రయం. ఏదైతే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 క్రింద 03.02.2020 తేదీన అందులో నిర్దేశించబడిన బకాయి మొత్తాన్ని చెల్లించమని పిలుస్తూ డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. నిర్దేశించిన గడువులోపల పేర్కొన్న నోటీసు పూర్తికి మీరు విఫలమైనారు, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ అసెట్స్‌ను 22.07.2020న అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోబడింది. ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా, మీ నుండి చెల్లించాల్సిన మొత్తాన్ని బ్యాంక్‌కు బకాయి మొత్తం చెల్లించలేదు. అందుకని, ఆన్‌లైన్ మోడ్ ద్వారా ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల తరువాత బహిరంగ ఇ–వేలం ద్వారా క్రింద పేర్కొన్న ఆస్తి అమ్మకం జరుగును. ఇ వేలం జరిగే తేదీ మరియు సమయం తో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరాలు దీనిలో నిర్వహించబడే ఇ–వేలం మీకు విడిగా తెలియజేయబడుతుంది. కాబట్టి, మీరు బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు అమ్మకం నోటీసును ప్రచురించే తేదికి ముందు బ్యాంక్ చేసిన ఖర్చులతో కలిపి చెల్లిస్తే, ఆస్తి అమ్మకం పై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టం యొక్క సెక్షన్ 13(8) లో నిర్దేశించిన మీ ఆస్తిని రీడీమ్ చేసుకోవచ్చు. **ఆస్తుల షెడ్యూల్:**
ఎపి., గుంటూరు జిల్లా, కొరిటేపాడు, బ్లాక్ నం.3, కొత్త వార్డు నం.2, మున్సిపల్ పాత వార్డు నం.1, నాయుడుపేట ఏరియా, నాయుడు పేట 2వ లైన్, కొత్త మూల్యాంకనం నం.37677, పాత మూల్యాంకనం నం.7675, హౌ.నం.4-11-1 వద్ద శ్రీ.పోతుల ఆదినాయణ కు చెందిన (తేది : 31.08.2016న (ఎస్ఆర్ఓ–కొరిటేపాడు క్రింద) వైడ్ సేల్ డీడ్ నం.5034/2016 ఉన్న స్థలం మరియు భవనం (రెసిడెన్షియల్) మరియు హద్దులు : ఉత్తరం : గోగిరెడ్డి ప్రకాశరెడ్డికి చెందిన ఆస్తి, దక్షిణం : నాయుడుపేట 2వ లైన్ రోడ్డు, తూర్పు : పోతుల శేషయ్యకు చెందిన ఆస్తి, పడమర : వజ్జు గురువయ్య కాంపౌండ్ గోడ.

(వై.శ్రీలత)
అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రదేశం: హైదరాబాద్
తేది:28.02.2024

డిమాండ్ నోటీసు
ఇడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిస్టర్డ్ ఆఫీసు: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్డు, కలీనా, ముంబయి–400098.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదవబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్")లోని సెక్షన్ 13(2) క్రింద.

దిగువ పేర్కొన్న అసైనర్ ఆర్థిక ఆస్తులను ఇడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ కి కేటాయించారు, ఇక్కడ పేర్కొన్న వివిధ ట్రస్ట్‌ల ట్రస్టీగా దానిస్వంత/దాని సామర్థ్యంతో కూడావ్యవహరిస్తారు (ఇకమీదట "EARC"గా సూచిస్తారు). SARFAESI చట్టం, 2002లోని సెక్షన్–5 ప్రకారం అసైన్‌మెంట్ ఒప్పందాల ప్రకారం, EARC అసైనర్ యొక్క షూస్‌లోకి అడుగుపెట్టింది మరియు అంతర్లీన భద్రతాసెక్యూరిటీ ఇంట్రెస్ట్‌లు, హామీలతో పాటు ఆర్థిక ఆస్తులకు సంబంధించి అసైనర్ యొక్క అన్ని హక్కులు, టైటిల్ మరియు ఇన్‌ఇంట్రస్ట్, రుణగ్రహీత పొందే ఆర్థిక సహాయానికి సంబంధించి తాకట్టుక్తలు EARCలో ఉన్నాయి మరియు EARC సెక్యూర్డు క్రెడిటర్‌గా దాని అన్ని హక్కులను ఉపయోగిస్తుంది.
ఇడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్(''ఇఎఆర్‌సి'') యొక్కఅధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, అధీకృత అధికారి దిగువ ఇచ్చిన వారికి సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించుటకు దిగువ రుణగ్రహీత(లు) కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. పై దానిని అనుసరించి, మరొకసారి నోటీసు ఇవ్వడమేమనగా, ఇఎఆర్‌సి చెల్లించుటకు రుణగ్రహీతలకు, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులల్లోపు ఇక్కడ మొత్తాలు దిగువ పేర్కొనబడ్డాయి, సదరు డిమాండ్ నోటీసులో వివరణాత్మక తదుపరి వడ్డీతో కలిపి, చెల్లింపులు/ లేదా తెలిసిన మేరకు తేదీ(ల) నుండి దిగువ పేర్కొన్న తేదివరకు, సదరు రుణగ్రహీతలచే నిర్వహించబడిన ఏదేనిఇతర పత్రాలు/ వ్రైటింగ్స్‌తో చదవబడు రుణ ఒప్పందాలు క్రింద రుణాలు చెల్లించబడతాయి. రుణంతిరిగిచెల్లింపు కొరకు సెక్యూరిటీగా, దిగువ పేర్కొన్న అసెట్ సంబంధిత సదరు రుణగ్రహీత(ల)ద్వారా ఇఎఆర్‌సికు తాకట్టు పెట్టబడినవి.

క్ర. సం.	రుణగ్రహీతలు /సహ–రుణగ్రహీతల పేరు/ రుణ ఖాతా నెంబర్	డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	ట్రస్ట్ & అసైనర్ వివరాలు
1.	వావిలాల ఏడుకొండలు, వావిలాల బుల్లెమ్మ, సుధాకర్ వావిలాల LAN: HM/0219/H/17/100444	22/02/2024 and Rs. 6,74,358.61	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 438 & గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఆస్తి యొక్క వివరణ: ఆస్తి–1: డోర్ నెం.209/ఏ/సి1, పాత డోర్ నెం.7-6-858, కొత్త మున్సిపల్ డోర్ నెం.36-28-1570, 1వ లైన్, సంజీవయ్య నగర్, సుందర రామయ్య నగర్, గుంటూరు, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్, నాగేంద్రస్వామి దేవాలయం, పిన్ కోడ్–522001లోని 382.5చ.అ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు:5'8" ఉమ్మడి రోడ్డు, పడమర: వావిలాల కొండగురవయ్య ఇల్లు, ఉత్తరం: జాలి చినకోటయ్య ఇల్లు, దక్షిణం: వావిలాల ఆంజనేయులు ఇల్లు.			
6.	జగ్గరాపు సీతారాం బాబు, జగ్గారాపు పద్మావతి, జగ్గారపు సుబ్బారావు LAN: HM/0219/H/18/100032	22/02/2024 and Rs. 19,28,869.40	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 438 & గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఆస్తి యొక్క వివరణ: ఆస్తి–1: గుంటూరు జిల్లా, గుంటూరు ఉప–జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి, గుంటూరు సిటి, నేతాజీ నగర్, గుజ్జనగుండ్ల ఏరియా, కోరెటిపాడు గ్రామం, డోర్ నెం.260/ఏలోని ఆర్‌సిసి బిల్డింగ్ యొక సైట్ 72 1/2చ.గ.లు (440 చ.అ.లు,) డోర్ నెం.1-33-81, అసెస్‌మెంట్ నెం.900/853లోని అస్తి తాకట్టు మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: తోటసుబ్బులు ఆస్తి,331/2.0", దక్షిణం: మునిసిపల్ రోడ్, 19%2.0", పడమర: మున్సిపల్ రోడ్, 33-1/2.0", మరియు ఉత్తరం: శ్రీను ఆస్తి,19-1/2".0".			
8.	గౌరిపర్తి కోటేశ్వరరావు, గౌరిపర్తి వేంకటసుజాత LAN: HM/0053/H/18/100030	22/02/2024 and Rs. 8,61,786.83	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 438 & గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఆస్తి యొక్క వివరణ: ఆస్తి–1: ఆర్.ఎస్.నెం.184/3ఏ2, 184/1డి, డోర్‌నెం.1-31, హైస్కూల్ దగ్గర, రామనపూడి గ్రామం, గుడివాడ మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్రలోని హైస్కూల్ దగ్గర, పిన్ కోడ్–521322లోని 2880.చ.అ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: 15అ.ల ఉమ్మడి దారి, పడమర: కె. అబ్రహం స్థలం, ఉత్తరం: జి.సుబ్రమణ్యం ఇల్లు, దక్షిణం: ఎం.గంగయ్య ఇల్లు.			
10.	భేతాళ కరుణాకర్, భేతాళ మంగ LAN:HM/0385/H/17/100029	22/02/2024 and Rs. 4,67,035.59	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 438 & గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఆస్తి యొక్క వివరణ: ఆస్తి–1: సర్వే నెం:163/5, డోర్‌నెం:3-42 దగ్గర, రజకుల వీధి దగ్గర, మల్లేశ్వరం గ్రామం &పంచాయతీ, బంటుముల్లి మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఆంజనేయస్వామి దేవాలయం, పిన్ కోడ్–534237లోని 586.చ.అ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: కందుల రామారావు, పడమర: 15'0" వెడల్పాటి రోడ్డు, ఉత్తరం:గొర్ల చింతయ్య ఖాళీ స్థలం, దక్షిణం: 20'0" వెడల్పాటి రోడ్డు.			

ఒకవేళ సదరు రుణగ్రహీతలలు పైన చెప్పిన ఇఎఆర్‌సికి చెల్లింపులు చేయుటలో విఫలం చెందినయెడల, చట్టం యొక్క సెక్షన్ 13(4) &వర్తించు రూల్స్ క్రింద పై సెక్యూర్డు అస్తులకు ఎదురుగా ఖర్చులు & పరిణామాలకు లోబడి పేర్కొన్న సదరు రుణగ్రహీత పూర్తి రిస్క్‌పై ఇఎఆర్‌సి చర్య తీసుకుంటుంది. ఎఇఆర్‌సి వారి ముందుస్తు వ్రాతపూర్వకమైన అనుమతిలేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా రూపంలో సదరు ఆస్తుల బదిలీచేయుట నుండి చట్టం క్రింద రుణగ్రహతలు నిషేధించబడినారు. ఎవరైనా వ్యక్తి ఉల్లంఘించిన లేదా ప్రేరేపించిన చట్టం లేదా అందులో పొందుపరిచిన నియమాల యొక్క నిబంధనలు ఉల్లంఘించిన, చట్టం క్రింద జైలు శిక్ష మరియు/లేదా జరిమానా విధించబడును.

తేదీ: 06-03-2024
ప్రదేశం : ముంబయి
సం/- అధీకృత అధికారి
ఇడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున
Edelweiss Asset Reconstruction

ఆకలి కేకలు.. రోజంతా పస్తే..

- **దేశంలో 67 లక్షల మంది చిన్నారులకు నో ఫుడ్**
- **జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే**

న్యూఢిల్లీ : దేశంలో 67 లక్షల మంది చిన్నారులు రోజంతా పస్తులతో కాలక్షేపం చేస్తున్నారు. 24 గంటల పాటు ఆహారం అనేదే లేకుండా కాలం గడుపుతున్నారు. 2019–2021 కాలానికి సంబంధించి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఈ చేదు నిజాన్ని బయటపెట్టింది. దేశంలోని చిన్నారుల్లో 19.3 శాతం మంది రోజంతా ఆకలితో అలమటించిపోతున్నారు. గునియా (21.8 శాతం), మాలి (20.5 శాతం) తర్వాత భారతావని మూడో స్థానంలో నిలవడం సిగ్గుచేటే. పశ్చిమాసియా దేశాలైన గునియా, బెనిన్, లైబేరియా, మాలిలో నెలకొన్న పరిస్థితులే మన దేశంలోనూ కన్పిస్తున్నాయని సర్వే తేల్చింది.

బంగ్లాదేశ్‌లో 5.6 శాతం, పాకిస్తాన్‌లో 9.2 శాతం, డీఆర్ కాంగోలో 7.4 శాతం, నైజీరియాలో 8.8 శాతం, ఇథియోపియాలో 14.8 శాతం మంది చిన్నారులు రోజంతా ఆకలితో నకనకలాడుతుంటే మన దేశంలో ఆ సంఖ్య మరింత అధికంగా ఉండడం గమనార్హం. చిన్నారులకు ఆహారం లభించకపోవడంతో పాటు తల్లులు తమ పిల్లలకు అవసరమైన పాలను అందించలేకపోవడం దీనికి కారణమేనని బాలల పౌష్టికాహార అంశాలకు సంబంధించిన ఆరోగ్య నిపుణులు అభిప్రాయపడ్డారు. ఆరు నెలల వయసు నుండి 24 నెలల వయసు వరకూ ఉన్న పిల్లల్లో 19.3% మందికి రోజులో 24 గంటలూ పాలు లేదా ఘన ఆహారం లేదా సెమీ ఘన ఆహారం లభించడం లేదు.

ప్రపంచంలోని 92 నిరుపేద, పరిమిత ఆదాయం కలిగిన దేశాల్లో పరిశోధకులు సర్వే నిర్వహించారు. ఈ దేశాల్లో రోజంతా ఆహారం లభించని చిన్నారుల్లో 99 శాతం మంది తల్లి పాలు తాగుతున్న వారే. వీరికి ఆహారం లభించకపోయినప్పటికీ కొంతమేర కేలరీలు అందుతున్నాయి. అయితే ఆరు నెలల వయసున్న చిన్నారులకు తల్లి పాలు సరిపోవు. వారికి అవసరమైన పౌష్టికాహారం తల్లి పాల ద్వారా మాత్రమే లభించదు. వారికి తల్లి పాలతో పాటు అదనపు ఆహారం ద్వారా ప్రొటీన్లు, శక్తి, విటమిన్లు, ఖనిజాలు అందించాల్సి ఉంటుంది.

రోజంతా ఆహారం లభించని చిన్నారులు దక్షిణాసియాలోనే ఎక్కువగా ఉన్నారని సర్వే తెలిపింది. ఆ ప్రాంతంలో 80 లక్షల మంది రోజంతా పస్తులతో గడుపుతుంటే వారిలో ఒక్క భారతదేశంలోనే 67 లక్షల మంది ఆకలి మంటలతో బాధపడుతున్నారు. 'ఆరు నెలల వయసున్న పిల్లలకు ఆహారాన్ని అందించడం తేలికైన పని కాదు. అందుకు సమయం, శక్తి అవసరం. గ్రామాలు, పట్టణాల్లో ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలు ఆదాయం కోసం రోజంతా పని చేయాల్సి వస్తుంది. వారికి తమ పిల్లలకు కావాల్సిన అదనపు ఆహారాన్ని అందించడం సాధ్యం కావడం లేదు' అని పిల్లల వైద్యుడు, ప్రజారోగ్య నిపుణుడు వందన ప్రసాద్ తెలిపారు.

भारत सरकार
कारपोरेट कार्य मंत्रालय
त्वरित कॉर्पोरेट समापन प्रसंस्करण केंद्र (सी-पेस),
आई.आई.सी.ए. बिल्डिंग, 7वीं मंज़िल,
प्लाट P-6,7,8, से.-5, आई.एम.टी.
मानेसर, गुडगाँव, हरियाणा - 122050.
Email: roc.cpace@mca.gov.in

सत्यमेव जयते

Government of India
Ministry of Corporate Affairs
Centre for Processing Accelerated Corporate Exit (C-PACE)
IICA Building, 7th Floor,
Plot P-6,7,8, Sector-5, IMT Manesar,
Gurgaon, Haryana - 122050.
Email: roc.cpace@mca.gov.in

FORM No. STK
PUBLIC NOTICE
[Pursuant to sub-section (2) and sub-section (4) of section 248 of the Companies Act, 2013 and rule 7 of the Companies (Removal of Names of Companies from the Register of Companies) Rules, 2016]
Public Notice: ROC/C-PACE/STK-2/248(2)/778 **Date: -21.02.2024**
Reference:
(1) In the matter of striking off or removal of names of (3) companies in Andhra Pradesh state/Roc under section 248 of the Companies Act, 2013 in respect of:

Work Item	CIN	Company Name
AA6762054	U45203AP2015PTC097990	BRAVERN CONSTRUCTIONS PRIVATE LIMITED
AA6807434	U74999AP2019PTC113122	DRIVE AND EARN COMMUTE SERVICES PRIVATE LIMITED
AA6802509	U01135AP2021PTC117392	PUREGRO SPICES AND FARMS PRIVATE LIMITED

(2). Notice is hereby given that the Registrar of Companies had received applications from the above-mentioned companies under section 248(2) of the Companies Act, 2013 for removal of its/their name (s) from the register of companies either on the ground that they have failed to commence business within one year of their incorporation or on the ground that the company(ies) is/are not carrying on any business or operation for a period of two immediately preceding financial years and has/have not made any application (s) within such period for obtaining the status of a dormant company under section 455 of the Companies Act, 2013 or the company(ies) have obtained the status of dormant company/subscribers to the memorandum have not paid the subscription which they had undertaken to pay at the time of incorporation of a company and a declaration to this effect has not been filed within one hundred and eighty days of its incorporation under subsection (1) of section 10A/ have not been carrying on any business or operations, as revealed after the physical verification carried out under sub-section (9) of section 12, but it/they do not wish to continue its/their registration as companies and have, therefore, requested for removal/strike off of its/their names from the register of companies.
(3) Accordingly, the Registrar of Companies proposes to remove or strike off the names of the above-mentioned companies from the Register of Companies.
(4) Any person objecting to the proposed removal or striking off name of the companies from the register of companies may send his or her objection to the office address mentioned here above within thirty days from the date of publication of this notice.

(Harihara Sahoo)
REGISTRAR
Centre for Processing
Accelerated Corporate Exit

cbc-07123/11/0491/2324

ఎట్టకేలకు 'మిచౌంగ్' పరిహారం

- **నేడు రైతుల ఖాతాల్లో జమ**

ప్రజాశక్తి–అనకాపల్లి ప్రతినిధి

మిచౌంగ్ తుపాను పంట నష్ట పరిహారం రైతుకు ఎట్టకేలకు అందనుంది. బుధవారం రైతుల ఖాతాల్లో ఆ మొత్తాన్ని ప్రభుత్వం జమచేయనుంది. డిసెంబరులో వచ్చిన తుపానుకు పంట నష్టం తీవ్రంగా జరిగింది. అయితే, నష్టాన్ని గుర్తించడంలో ప్రభుత్వం పెట్టిన షరతులు రైతును కుంగదీశాయి. కష్టకాలంలో రైతును ఆదుకోవాల్సిందిపోయి, పరిహార చెల్లింపును తగ్గించేలా నిబంధనలు అమలుచేసింది. గతేడాది ఖరీఫ్ ఆరంభం నుంచి రైతుకు కష్టం తప్పలేదు. సకాలంలో వర్షాల్లేక పూర్తిస్థాయిలో సాగుచేయని పరిస్థితి నెలకొంది. కరువు పరిస్థితులు నెలకొన్నా, ప్రభుత్వం కరువు జిల్లాగా ప్రకటించలేదు. కనీసం అతి తీవ్ర వర్షాభావం, పంట సాగుచేయని మండలాలను కూడా కరువుగా గుర్తించలేదు. కొద్దిపాటి వర్షాలకు, జలాశయాల కింద వరి పంటవేసినా డిసెంబరులో కురిసిన భారీ వర్షాలకు పంట పాడైంది. చివరకు పెట్టిన పెట్టుబడి చేతికిరాని పరిస్థితి వచ్చింది. అయినా రైతును ఆదుకోవాలన్న ఆలోచన ప్రభుత్వానికి రాలేదు. పంట నష్టం అంచనాలో పెట్టిన షరతులతో వాస్తవ రైతులందరికీ పరిహారం అందడంలేదు. జిల్లాలో గత డిసెంబరులో వచ్చిన మిచౌంగ్ తుపానుతో వ్యవసాయ, ఉద్యాన పంటలకు సంబంధించి 28,247 మంది రైతులకు చెందిన రూ.11.29 కోట్ల విలువైన పంట నష్టం జరిగినట్లు అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. 27,833 మంది రైతులకు చెందిన 16,413 ఎకరాల్లో రూ.11.16 కోట్ల విలువైన వరి పంట నష్టం జరిగింది. 58.92 ఎకరాల్లో నాలుగు లక్షల విలువైన చెరకు దెబ్బతింది. 33 శాతానికిపైగా నష్టపోయిన పంటను గుర్తించడంతో పంట నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందడంలేదు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం మధ్యాహ్నం 2.30 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిహారం నిధులు విడుదలచేసి రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారని జిల్లా వ్యవసాయశాఖాధికారి మోహనరావు తెలిపారు.

భీమునిపట్నం : డిసెంబర్‌లో వచ్చిన మిచౌంగ్ తుపాను ప్రభావంతో భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో వరి పంట తీవ్రంగా దెబ్బతింది. ఆనందపురం మండలంలో 188 మంది రైతులకు చెందిన 101.88 ఎకరాల వరి పంట దెబ్బతింది. అందుకు ప్రభుత్వం రూ.7 లక్షలా వేయి 403 పరిహారం ఇవ్వనుంది. భీమిలి మండలంలో 210 మంది రైతులకు చెందిన 184.03 ఎకరాల వరి పంట దెబ్బతింది. అందుకు ప్రభుత్వం రూ.12 లక్షలా 66 వేలా 684 పరిహారం ఇవ్వనుంది. పద్మనాభం మండలంలో 196 మంది రైతులకు చెందిన 154.39 ఎకరాల వరి పంట దెబ్బతింది. అందుకుగాను ప్రభుత్వం రూ.10 లక్షలా 60 వేలా 382 పరిహారం ఇవ్వనుంది.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ)
ఉయ్యూరు బ్రాంచి (63960) కాటూరు రోడ్డు, ఉయ్యూరు - 521165

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST
డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : 1) శ్రీమతి రామవత్ శారద, తండ్రి : వెంకటేశ్వర్లు, డి.నెం. 54-16-8/26డి, జిఎఫ్., అనురాగ్ రెసిడెన్సీ, వెంకటేశ్వర నగర్, 2వ లైన్, లయోల కాలేజి, లయోల గార్డెన్స్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి – 520008. **2) శ్రీ మడిబోయిన వెంకటేశ్వర్లు (లేటు రమావత్ శారద గారికి చట్టపరమైన వారసులు)** డి.నెం. 54-16-8/26డి, జిఎఫ్., అనురాగ్ రెసిడెన్సీ, వెంకటేశ్వర నగర్, 2వ లైన్, లయోల కాలేజి, లయోల గార్డెన్స్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి – 520008. **3) శ్రీ ఈస్లావతు శ్రీ (లేటు రమావత్ శారద గారికి చట్టపరమైన వారసులు)** డి.నెం. 54-16-8/26డి, జిఎఫ్., అనురాగ్ రెసిడెన్సీ, వెంకటేశ్వర నగర్, 2వ లైన్, లయోల కాలేజి, లయోల గార్డెన్స్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎపి – 520008.

నేచర్ ఆఫ్ లిమిట్	ఋణ మంజూరు (లక్షల్లో)	ది. 29-01-2024 నాటికి బకాయి మొత్తము (రూ.)
Union Home Loan (TLU15) 639606650000064	30.47 Lakhs	Rs. 28,31,297/-
Union Mortgage Plus (TLU40) 639606920000003	25.00 Lakhs	Rs. 23,11,944/-

ప్రాథమిక హామీ : షెడ్యూల్ –1 : శ్రీ కృష్ణా జిల్లా, విజయవాడ, విజయవాడ తూర్పు జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్ అధికార పరిధి, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, గుణదల, కృష్ణా జిల్లా, విజయవాడ, లయోల గార్డెన్స్, వెంకటేశ్వర నగర్, రోడ్డు నెం. 2, అసిస్‌మెంట్ నెం. 296307, డోర్ నెం. 54-16-8/26డి, మున్సిపల్ వార్డు నెం. 33డి, గుణదల ఆర్.ఎస్.నెం. 452/1ఎ వద్ద మొత్తం 457.07 చ॥గ॥లు లేదా 382.15 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఆస్తి అందలి అవిభక్త వాటా 30.00 చ॥గ॥లు లేదా 25.083 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము. **హద్దులు : తూర్పు :** అన్నె టవర్స్ ఆస్తి, **దక్షిణం :** చెరుకూరి కిరణ్ గారి ఆస్తి, **పడమర :** కలిదిండి కుసుమ గారి ఆస్తి, **ఉత్తరం :** మున్సిపల్ రోడ్డు. **పై నాలుగు సరిహద్దుల మధ్య 457.07 చ॥గ॥లు లేదా 382.15 చ॥మీ॥ల స్థలము అందలి అవిభక్త వాటా 30.0 చ॥గ॥లు లేదా 25.083 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము మాత్రమే.**
షెడ్యూల్–బి : పైన తెలిపిన షెడ్యూల్–ఎ ఆస్తి నందు నిర్మించిన 'అనురాగ్ రెసిడెన్సీ' నందు గ్రౌండ్ ఫ్లోర్ నందు గల ఫ్లాట్ నెం. జి.ఎఫ్–1కి చెందిన నివాస ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్ మరియు మెట్లు, **దక్షిణం :** చెరుకూరి కిరణ్, **పడమర :** కామన్ బాత్‌రూమ్ మరియు జనరేటర్ కోసం ఉంచిన స్థలము, **ఉత్తరం :** పార్కింగ్ స్థలము.

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు – మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి – నిరర్ధక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **హోమ్ లోన్ మరియు మార్టిగేజ్ ప్లస్ లోన్స్ క్రింద మా ఉయ్యూరు యు.బి.ఐ. బ్రాంచి** వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమై నందున మీ **ఖాతాను ది. 29-01-2024** న నిరర్ధక ఆస్తిగా **(NPA)** వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్స్, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది 29-01-2024 నుండి తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించ వలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
3) SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 31-01-2024 **సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

'వందేభారత్ ' పెరుగులో ఫంగస్

- ప్రయాణీకుడు ఫిర్యాదు

న్యూఢిల్లీ : హైస్పీడ్ వందే భారత్ రైలుపై కేంద్ర ప్రభుత్వం ఎంతో గొప్పగా ప్రచారం చేస్తున్నా ..ఈ రైళ్లలోని భోజన సదుపాయలపై తరచూ ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. తాజాగా ప్రయాణికుడు హర్షద్ తోప్కర్‌కు చేదు అనుభవం ఎదురైంది. హర్షద్ మంగళవారం డెహ్రాడూన్ నుంచి ఢిల్లీలోని ఆనంద్‌విహార్‌కు బయలుదేరాడు.

రైల్వే సిబ్బంది తీసుకొచ్చిన భోజనంలో వడ్డించిన పెరుగులో ఫంగస్ ఉండడంతో షాక్‌కి గురయ్యాడు. పాడైన పెరుగు ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేస్తూ.. వందే భారత్ నుంచి ఇలాంటి నాసిరకం సేవలను ఆశించడం లేదని రైల్వే శాఖకు ఫిర్యాదు చేశాడు. ఉత్తర రైల్వే, రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అధికార ఖాతాలకు ట్యాగ్ చేశాడు. వైరల్‌గా మారిన ఈ పోస్టుపై భారత రైల్వే స్పందించింది. అతని ప్రయాణ వివరాలను తెలియజేయాలని.. వాటి ఆధారంగా దర్యాప్తు చేస్తామని బదులిచ్చింది.

మరోవైపు ఉత్తర రైల్వే కూడా ఈ పోస్టుపై స్పందించిస్తూ.. ప్రయాణికుడికి కలిగిన అసౌకర్యాన్ని పరిశీలించాల్సిందిగా ఇండియన్స్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్‌కు ట్యాగ్ చేసింది. గతంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. గత నెల దిల్లీ నుంచి వారణాసికి వెళ్తున్న ఓ ప్రయాణికుడికి నాసిరకమైన భోజనాన్ని అందించారు. భోజనం సరిగా లేనందుకు తాను చెల్లించిన మొత్తాన్ని రిఫండ్ చెల్లించాలని రైల్వే శాఖను కోరాడు. అంతకుముందు మరో ప్రయాణికుడి భోజనంలో బొద్దింక రావడంతో చర్చనీయాంశంగా మారింది.

AXIS BANK LIMITED
5-2-183/184, మోడి స్క్వేర్, 3వ అంతస్తు, ఆర్.పి.రోడ్, సికింద్రాబాద్ బ్రాంచ్.
డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్(3)తో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద) ఏదైతే, మీ విజ్ఞప్తి మేరకు, దిగువ పేర్కొనబడిన వ్యక్తి(లు), **యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్** వారి పేరున వివిధ ఆస్తులను హామీగాచూపి ఆర్థిక సహాయం రూపేనా సమయానుసారం వివిధ రుణ సౌకర్యాల మంజూరును పొందియున్నారు. బ్యాంకు పేరున హామీగా టైటిల్ డీడ్స్‌ను డిపాజిట్ చేయుట రూపేనా మీచే తాకట్టుపెట్టిన ఆస్తి(లు) వివరాలు క్రింద పేర్కొనబడినవి. ఆ విధంగా బ్యాంకుకు బాకీయున్న డెట్‌ను తిరిగి చెల్లించుటలో మీరు విఫలం చెందియున్నందున, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీచేయబడిన మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాలు నాన్ పెర్ఫామింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. బ్యాంకుకు బాకీయున్న డెట్ బకాయిలను తిరిగిచెల్లించవలసిందిగా కోరుతూ రిజిస్టర్డు పోస్టు ద్వారా మీకు డిమాండ్ నోటీసులు పంపబడినవి, అది తపాలా శాఖచే వెనుదిరిగినవి, కావున ఈ నోటీసు జారీచేయబడుతుంది.

క్ర. సం.	దరఖాస్తుదారు/సహ–దరఖాస్తుదారు/ హామీదారుల పేరు/ రుణ ఖాతా నెంబరు	బకాయి రూ.లలో	ఈక్విటబుల్ తాకట్టుకు ఆఫర్‌చేసిన ఆస్తులు
1	**1) శ్రీ వెల్లంకి విజయ కృష్ణ, తండ్రి శ్రీ. వెల్లంకిగాంధీ బాబు,** ఫ్లాట్ నెం.501, కెఎస్ఎన్ రీడెన్సీ, హాల్‌మార్క్, శిల్పా పార్క్ లేఅవుట్, కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణ–500084. ఇక్కడ కూడా: **శ్రీ వెల్లంకి విజయ కృష్ణ, తండ్రి శ్రీ. వెల్లంకి గాంధీ బాబు,** డోర్ నెం.4-2-64/1, ఎన్ఎఫ్‌సికాలనీ, బండ్లగూడ జాగీర్, రాజేంద్ర నగర్, హైదరాబాద్, తెలంగాణ–500030. **2) శ్రీమతి వెల్లంకి జయశ్రీ (సహ–దరఖాస్తుదారు), భర్త శ్రీ వెల్లంకి గాంధీబాబు,** ఫ్లాట్ నెం.సి–1, డోర్‌నెం.40-9/4-33సి, ప్రణిత అపార్ట్‌మెంట్స్, మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీ, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ –520010. ఇక్కడా కుడా: **శ్రీమతి వెల్లంకి జయశ్రీ,** కెరాఫ్ మెసర్స్ స్వర్ణధార డిజైనర్స్, డోర్ నెం.59-13-33, 1వ లేన్, గాయత్రీనగర్, విజయవాడ, ఆం.ప్ర–520010. **నాన్–పెర్ఫార్మింగ్ అసెట్ (ఎన్‌పిఏ) తేదీ: 09-07-2023 డిమాండ్ నోటీసు తేదీ: 25-01-2024**	25.01.2024 నాటికి మొత్తం బకాయి **రూ. 14,19,300/– (రూపాయలు పద్నాలుగు లక్షల పందొమ్మిదివేల మూడువందలు మాత్రమే),** ఈ మొత్తంలో చెల్లింపు తేది వరకు కాంట్రాక్చువల్ వడ్డీరేటుతో 26.01.2024 నుండి దానిపై తదుపరి వడ్డీతోకలిపి 25.01.2024 వరకు వడ్డీతోకలిపి ఉంది.	<u>**స్థలం వివరణ (ఐటం నెం.01 యొక్క షెడ్యూలు):**</u> కృష్ణా జిల్లా పరిధిలో, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, పటమట సబ్–రిజిస్ట్రార్, మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ, ఆర్.ఎస్. నెం.22/1తో నివాసిత ఫ్లాట్ ఆస్తి మొత్తం. **సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** చెరకుపల్లి శ్రీనివాస్ ఆస్తి, **దక్షిణం:** సుభోద్య అపార్ట్‌మెంట్ ఆస్తి, **తూర్పు:** వల్లూరి చలపతి ఆస్తి, **పడమర:** 33'-0" వెడల్పు రోడ్డు. పై సరిహద్దుల మధ్య స్థిరాస్తి యొక్క 947.06చ.గ.లు లేదా 791.86 చ.మీ.లకు గాను 55.70చ.గ.లు లేదా 46.58చ.మీ.ల విడదీయలేని స్థల భాగంతోఉంది. <u>**స్థలం వివరణ (ఐటం నెం.02 యొక్క షెడ్యూలు):**</u> ఎస్ఆర్ఓ పటమట, ఆం.ప్ర వారి సమక్షంలో రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.6134/ 2015 (పాత పత్రం నెం.2709/1997) ఆధారంగా **వెల్లంకి జయశ్రీ** వారిపేరున 132చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ఫ్లాట్ ప్లింత్ ఏరియా, 150చ.అ.లు ఉమ్మడి ఏరియా 50చ.అ.ల పార్కింగ్ ఏరియా విస్తీర్ణపు డోర్ నెం.40-9/4-31/1తో మున్సిపల్ నెం.26, పాత అసెస్‌మెంట్ నెం.26814/11, దార్మిల పాతఅసెస్‌మెంట్ నెం.26814సి/11 & న్యూ అసెస్‌మెంట్ నెం.224687తో ఐటం నెం.1 కొలతల ప్రకారం నిర్మించిన ప్రణిత అపార్ట్‌మెంట్‌లోని 1వ అంతస్తులోని నివాసిత ఫ్లాట్ నెం.సి–1 మొత్తం భాగం. సరిహద్దులు, **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:**ఒపెన్ టు స్కై, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **తూర్పు:** ఫ్లాట్ నెం.బి1, **పడమర:**ఒపెన్ టు స్కై.

ఒకవేళ పై పేర్కొన్న వ్యక్తులైన మీరు, ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు యొక్క నియమాలలో పైన పేర్కొన్నట్లుగా తదుపరి వడ్డీ& ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులతో మీరు పై పేర్కొన్న బాకీ మొత్తంను తిరిగి చెల్లించుటలో విఫలం చెందినచో, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సదరు చట్టంలోని ఇతర వర్తించు నియమాలు, అన్ని లేదా ఏదేని అధికారాలను బ్యాంకు వినియోగిస్తుంది. చట్టంలోని ఏదేని ఇతర నియమాల క్రింద అవసరమైనట్లు అట్టి ఇతర చర్యలు లేదా చట్టబద్ధ ప్రక్రియలు ప్రారంభించుటకు బ్యాంకు అధికారాలకు పక్షపాతం లేకుండా అ నోటీసు జారీచేయబడినది.

తేదీ: 06-03-2024, ప్రదేశం: హైదరాబాద్ **సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**



15, 16 తేదీల్లో నోటిఫికేషన్?

- ఏడు దశల్లో ఎన్నికలు

తిరువనంతపురం : 2024 లోక్‌సభ ఎన్నికల తేదీని ఈ నెల రెండో వారంలో ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఈ నెల 15, 16 తేదీల్లో నోటిఫికేషన్ వెలువడుతుందని, 2019 ఎన్నికల మాదిరిగానే ఏడు దశల్లో ఓటింగ్ జరుగుతుందని సమాచారం. మొదటి దశ ఏప్రిల్ రెండో వారంలో ఉంటుందని కొన్ని జాతీయ వార్తా సంస్థలు నివేదించాయి. ఈ నెల 14 నుంచి ప్రవర్తనా నియమావళి అమల్లోకి రానుందని, అందుకే ప్రధానమంత్రి అధికారిక కార్యక్రమాలు ఈ తేదీలల్లోపు జాబితా చేయబడ్డాయని వార్తా సంస్థలు తెలిపాయి. లోక్‌సభ ఎన్నికలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించవచ్చో లేదో తెలుసుకోవడానికి కమిషన్ ప్రతినిధులు ఈ నెల 12-13 తేదీల్లో జమ్మూకాశ్మీర్‌లో పర్యటిస్తున్నారు.

జిల్లా ఎన్నికల అధికారులకు పంపిన సర్క్యులర్‌లో లోక్‌సభ ఎన్నికల తేదీని ఏప్రిల్ 16, 2024గా పేర్కొన్నారు. తరువాత, ప్రధాన ఎన్నికల అధికారి ఒక సర్క్యులర్ ద్వారా ఇది ఎన్నికల తేదీ కాదని, ప్రణాళిక మరియు సూచన కోసం సిద్ధం చేయడానికి ఇచ్చిన తేదీ అని స్పష్టం చేశారు.

కాగా, 195 మందితో కూడిన జాబితాను బిజెపి ఇప్పటికే విడుదల చేసింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, అమిత్ షా, ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. మరోవైపు ఇండియా వేదికలో సీట్ల పంపకం చర్చలు జరుగుతున్నాయి. తాము బీజేపీలా తొందరపడడం లేదని కాంగ్రెస్ వివరించింది. ఆమ్ ఆద్మీ పార్టీ సహా ఇతర పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో అభ్యర్థుల జాబితాను వామపక్షాలు ఇప్పటికే విడుదల చేశాయి.

జంట ఏనుగుల హల్‌చల్

- పంట పొలాలపై దాడి

ప్రజాశక్తి-రామకుప్పం (చిత్తూరు జిల్లా)

చిత్తూరు జిల్లా రామకుప్పం మండలంలోని ముద్దనపల్లి, బిరుగుండ్లపల్లి గ్రామాల్లోని అటవీ శివారు ప్రాంతాల్లో జంట ఏనుగులు హల్‌చల్ చేశాయి. సోమవారం రాత్రి పలువురు రైతులకు చెందిన వరి, టమోట, మిరప, పంటలను తిన్నంత తిని, తొక్కి నాశనం చేశాయి. వ్యవసాయ పరికరాలను ధ్వంసం చేశాయి. వేలల్లో పంట నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటవీ అధికారులు ఏనుగులు అటవీ లోతట్టు ప్రాంతాలకు మళ్ళిచేందుకు టపాకాయలు, బాణాసంచా పేల్చి విశ్వప్రయత్నం చేశారు. పంటలపై ఏనుగులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని అటవీ ప్రాంత ప్రజలు, బాధిత రైతులు కోరుతున్నారు.

సరిహద్దు చెక్‌పోస్టులో 4కిలోల బంగారం పట్టివేత

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్

చిత్తూరులోని తడుకుపేట చెక్‌పోస్టు వద్ద మంగళవారం నిర్వహించిన తనిఖీలో నగరి సీఐ సురేష్, రెవిన్యూ సిబ్బంది 4కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు. దీనిపై సీఐ మాట్లాడుతూ చెన్నై నుంచి తిరుపతికి వెళ తున్న వాహనంలో స్వాధీనం చేసుకున్న నగలకు సంబందిత బిల్లులు ఉన్నాయిని అయితే బంగారం వివరాలను జీఎస్టీ అధికారులకు తెలపడం జరిగిందని వారి పరిశీలన అనంతరం బంగారం వ్యాపార పరమైందా లేదా అన్న అంశాన్ని నిర్ధారించుకొని కేసు నమోదుచేస్తామన్నారు.

ధర్మవరం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేనే : పరిటాల శ్రీరామ్

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేది తానే అని పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మండల పరిధిలోని రావులచెరువు గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు రూపొందించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ధర్మవరంలో టిడిపి జెండా ఎగుర వేసేది కూడా తానే అని అన్నారు. ఎవరో మాట్లాడే గాలి మాటలు అసలు పట్టించుకోవద్దని, ఎలాంటి అనుమా నాలకు తావు ఇవ్వరాదని అన్నారు. ధర్మవరం లో ఎలాంటి గందరగోళానికి తావు లేదని కచ్చితంగా ఈసారి టిడిపి జెండా ఎగరవేయ డం ఖాయమని మరోసారి స్పష్టం చేశారు.

తాగునీరందించాలని రోడ్డెక్కిన మహిళలు

ప్రజాశక్తి - మొగల్తూరు

పశ్చిమగోదావరి జిల్లా మొగల్లూరు మండలంలోని కెపిపాలెం సౌత్ పంచాయతీ పరిధిలోని కొండేటివారి మెరకకు చెందిన హరిజనపేటకు నెల రోజులుగా తాగునీరు సరిగా అందడం లేదంటూ ఆ గ్రామ మహిళలు ఖాళీ బిందెలతో మంగళవారం రోడ్డెక్కారు. ఈ సందర్భంగా సిపిఎం నేత యడ్ల చిట్టిబాబు మాట్లాడారు. పంచాయతీ అధికారులకు తాగునీటి సమస్యపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు.

ఎలుకా కొరకకే ప్లీజ్ ..

- కేజీబీవీలో విద్యార్థుల పాట్లు
- వరుస ఎలుక కాట్లుతో బెంబేలు
- మంగళవారం స్థానిక ఆసుపత్రిలో చికిత్స
- ఎలుకల నియంత్రణలో అధికారుల చర్యలు శూన్యం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి



పగలంతా తరగతి గదిలో పాఠాలు విన్న ఆ విద్యార్థులు రాత్రిల్లో హాస్టల్ గదిలోకి వెళ్లాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. నిద్రిస్తున్న సమయంలో చేతులు, కాళ్లపై ఎలుకలు కొరుకుతుండటంతో ఆ విద్యార్థుల్లో కలవరం మొదలైంది. రాత్రంతా కిచకిచ్.. కిచకిచ్.. అంటూ గదుల్లో ఆ ఎలుకలు స్వైరవిహారం చేస్తున్నాయని విద్యార్థుల వేదన. ఇదీ బైరెడ్డిపల్లి కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల పడుతున్న పాట్లు. ఇంత జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు, తల్లిదండ్రులు వాపోతున్నారు. నియంత్రించేందుకు కనీస చర్యలు చపట్టడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లే..

హాస్టల్ గదుల్లో ఎలుకలు ఉన్న విషయం అధికారుల దృష్టిలోనూ ఉంది. అయినా చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. వస్తువులనూ పాడు చేస్తున్నాయి. ఎలుక కాట్లుకు గురైన విద్యార్థులు, విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పుకొని కన్నీరు పెట్టుకుంటున్నారు. ఇటీవల ఎలుకలు కొరకడంతో విద్యార్థులు స్థానిక వైద్యశాలలో వైద్యం అందుకున్నారు. మంగళవారం 9మంది 9వ తరగతి విద్యార్థులు ఎలుక కాట్లుకు గురవడంతో తల్లిదండ్రులు వారిని బైరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఆసుపత్రికి వచ్చిన విద్యార్థులను చూసి అక్కడి వారు అధికారుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. ఎలుకల కోసం పాములు వస్తే ఎంటి పరిస్థితి అని ఒకింత ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతకీ అధికారులు పట్టించుకోలేదని, ఉన్నతాధికారులైనా స్పందించి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. విషయం బయటకు చెప్పినట్లు తెలిస్తే ఉపాధ్యాయులు, పాఠశాల అధికారులు వేధిస్తారని విద్యార్థులు భయభ్రాంతులకు గురైయ్యారు.

ఇళ్లల్లో ఉన్నట్టే హాస్టల్లోనూ ఉన్నాయ్..


- స్వరూప, ఎస్‌వో, కేజీబీవీ పాఠశాల, బైరెడ్డిపల్లి

అందరి ఇళ్లల్లో ఎలుకలు ఉన్నట్లే హాస్టల్లోనూ ఉన్నాయి. కొంత మంది విద్యార్థులు ఎలుక కాట్లుకు గురవ్వడంతో వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి ఆసుపత్రిలో చికిత్స చేయించాం.

ప్రపంచానికి భారత్ ఆశాకిరణం

- కుటుంబపాలన ప్రజాస్వామ్యానికి విరోధి
- పటేల్‌గూడ బహిరంగ సభలో ప్రధాని మోడీ

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో


పటేల్‌గూడ బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

ప్రపంచానికి భారతదేశం ఆశా కిరణంగా మారిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. తెలుగు ప్రజలు ఇతర దేశాల్లో కీలక భూమిక పోషిస్తున్నారని, ఇది మనకు చాలా గర్వకారణమని పేర్కొన్నారు. మంగళవారం ఆయన తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా పటేల్‌గూడలో పలు అభివృద్ధి పనులు, ఘట్‌కేసర్-శేరిలింగంపల్లి ఎంఎంటిఎస్ రైలు, పలు రహదారుల ప్రారంభోత్సవాల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ జమ్మూకశ్మీర్ నుంచి తమిళనాడు వరకు ప్రాంతీయ పార్టీల కుటుంబాలు బాగుపడ్డాయని, ప్రతిభ ఉన్న నాయకులను ఆ పార్టీలు ఎదుగనివ్వలేదని విమర్శించారు. కుటుంబపాలన ప్రజాస్వామ్యానికి విఘాతం అని, వారిలోనే అభద్రతాభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. తనకు కుటుంబమే లేదనే వాదన సరైంది కాదన్నారు. దేశంలోని ప్రతి కుటుంబమూ తనకు ముఖ్యమేనని పేర్కొన్నారు. ఈ సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపి లక్ష్మణ్, బిజెపి ఎల్‌పి నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి, జహీరాబాద్ ఎంపి బిబి.పాటిల్, బిజెపి నేతలు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి : సినీనటుడు సుమన్

ప్రజాశక్తి - వీరఘట్టం (పార్వతీపురం మన్యం జిల్లా)

విద్యాభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని సినీ నటుడు సుమన్ అన్నారు. వీరఘట్టం మండలంలోని కత్తులకవిటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మనబడి, నాడు నేడు కింద పాఠశాలల అభివృద్ధి చేయడంతో పాటు అమ్మ ఒడి, విద్యా దీవెన, జగనన్న విద్యా కానుక వంటి పథకాలు అందజేసి బడుగు, బలహీన వర్గాలకు మెరుగైన విద్య అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చేరి ఉన్నత శిఖరాలు అవలంభించాలని విద్యార్థులకు సూచించారు. మరి కొద్ది రోజుల్లో జరగనున్న పదో తరగతి పరీక్షలకు సిద్ధపడుతున్న విద్యార్థులు చక్కగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని సూచించారు. అలాగే గ్రామంలో సత్యసాయిబాబా మందిరాన్ని సందర్శించారు.

తప్పుడు ఆరోపణలతో పరువు తీస్తున్నారు

- కలెక్టర్, ఎస్‌పిలకు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సంధ్యారాణి ఫిర్యాదు

ప్రజాశక్తి - సాలూరు

తన కులంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ తన పరువు, ప్రతిష్టలకు భంగం కలిగిస్తున్న వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి జి.సంధ్యారాణి కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్‌పి విక్రాంత్ పాటిల్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం గ్రీవెన్స్‌సెల్‌లో ఆమె నేరుగా కలెక్టర్, ఎస్‌పిలను కలిసి ఫిర్యాదు అందజేశారు. పదేపదే తాను ఎస్‌టి కాదంటూ తప్పుడు ఫిర్యాదులు చేస్తున్న చెల్లూరి జోగయ్య, ఆయనతో చేయిస్తున్న న్యాయవాది రేగు మహేష్‌పై ఆమె ఫిర్యాదు చేశారు. 1999, 2009 ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు తన ప్రత్యర్థి, ఇప్పటి డిప్యూటీ సిఎం రాజన్నదొర న్యాయవాది రేగు మహేష్ తాను ఎస్‌టి కాదని పేర్కొంటూ ఫిర్యాదులు చేశారని చెప్పారు. ఎన్నికల సమయంలోనే తాను ఎస్‌టి కాదని ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. రాజకీయంగా తనను ఎదుర్కోలేక తన కులంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వృద్ధురాలైన తన తల్లిని, తనను మానసిక క్షోభకు గురి చేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. ఈ ఫిర్యాదులు వెనుక ఎవరు వున్నారో తేల్చి తగిన చర్యలు తీసుకోవాలని సంధ్యారాణి కోరారు.

పోలీసులకు రక్షణ ప్రభుత్వ బాధ్యత

- డిప్యూటీ సిఎం రాజన్న దొర

ప్రజాశక్తి - కురుపాం/జియ్యమ్మవలస (పార్వతీపురం మన్యం జిల్లా)

ప్రజలకు మంచి జరగాలంటే పోలీసులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి పి.రాజన్న దొర అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలం చినమేరంగిలోనూ, కురుపాం మండలం కురుపాంలో ఒక్కొక్కటి రూ.2.50 కోట్లతో నిర్మించిన పోలీసు స్టేషన్లను, కురుపాంలోని శివన్నపేటలో రూ.12 కోట్లతో నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను రాజన్నదొర మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల కోసం అహర్నిశలు కష్టపడుతూ ప్రజలకు రక్షణ కల్పించడంలో పోలీసుశాఖ కీలక పాత్ర పోషిస్తుందని, అటువంటి పోలీస్ వ్యవస్థకు మంచి మౌలిక వసతులు కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అత్యవసరమైన ఆ దిశగా ఆధునాత రంగాలతో కూడిన పోలీస్ భవనాలను ప్రభుత్వం నిర్మించిందన్నారు.

గిరిజన విద్యార్థులకు వరం ఏకలవ్య పాఠశాల

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఉండాలనే లక్ష్యంతో ప్రతి పాఠశాల రూపురేఖలు మార్చి నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తుందని రాజన్నదొర అన్నారు. కురుపాంలో గిరిజన విద్యార్థులకు రూ.12 కోట్ల వ్యయంతో ఏకలవ్య పాఠశాల నిర్మించినట్టు తెలిపారు. గిరిజన విద్యార్థులు విద్యాభివృద్ధి చెందడమే లక్ష్యంగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే పి.పుష్ప శ్రీవాణి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే మౌలిక వసతుల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గిరిజన ప్రాంతాల్లో అన్ని గ్రామాలకు రహదారులు, తాగునీరు, తదితర మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పనిచేస్తు న్నామని తెలిపారు. కార్యక్రమంలో విశాఖ పట్నం రేంజ్ డిఐజీ విశాల్ గున్నీ, కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్‌పి విక్రాంత్ పాటిల్, ఎఎస్‌పి డాక్టర్ ఒ.దిలీప్ కిరణ్, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారి జె.శాంతీశ్వర రావు, జిల్లా వైసిపి అధ్యక్షులు ఎస్.పరీక్షిత్‌రాజు, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు భువనేశ్వరి.. 7న లోకేష్ రాక

ప్రజాశక్తి-అనంతపురం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో టిడిపి ముఖ్య నాయకుల పర్యటనలు పెరిగాయి. ఈ నెల 4న పెనుకొండలో జరిగిన రా..కదిలిరా సభలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. తాజాగా చంద్రబాబు సతీమణి భువనేశ్వరి నిజం గెలవాలి పేరుతో చేపట్టిన యాత్రలో భాగంగా బుధవారం కళ్యాణదుర్గం, కణేకల్లు మండలాల్లో పర్యటించనున్నారు. కళ్యాణదుర్గం మండల పరిధిలోని కొండాపురం, ముద్దినాయనపల్లి, కణేకల్లు మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామాల్లో పర్యటించనున్నారు. ఈ గ్రామాల్లో చంద్రబాబు నాయుడు అరెస్టు సందర్భంగా మరణించిన టిడిపి కార్యకర్తల కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆర్థిక సాయం అందించనున్నారు. ఇక ఈ నెల 7న శంఖారావం కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పర్యటించనున్నారు. ఈ పర్యటనలకు సంబంధించి ఆయా నియోజకవర్గాల్లో టిడిపి శ్రేణులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

దొంగతనం చేశాడనే నెపంతో నిప్పు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ఏలూరులోని కొత్త బస్టాండ్ ఆవరణలో దారుణం చోటుచేసుకుంది. దొంగతనం చేశాడనే నెపంతో కట్టేసి.. కాళ్లపై పెట్రోలు పోసి నిప్పంటించారు. వివరాల్లోకి వెళితే ఏలూరు శుభం వారి వీధి, గిలకల గేటు ప్రాంతానికి చెందిన కర్రిముజ్జి బిర్లా గోపి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. సోమవారం రాత్రి 12 గంటల 30 నిమిషాలకు ఏలూరు కొత్త బస్టాండ్ సమీపంలో బిర్యాని కొనుక్కొని తింటూ ఉండగా గుర్తుతెలియని వ్యక్తి వచ్చి తనకు కూడా బిర్యాని పెట్టమని అడిగాడు. ఇద్దరూ కలిసి బిర్యాని తిన్న తర్వాత ఆ గుర్తు తెలియని వ్యక్తి ఎదురుగా ఉన్న ముఠా పని చేసే వ్యక్తిని చూపించి అతని వద్ద నా ఫోను ఉందని ఆ ఫోను తీసుకురమ్మని చెప్పగా గోపి ముఠా వ్యక్తి దగ్గరకు వెళ్లి అతని జేబులోని ఫోను తీసి ఇతనికి ఇవ్వగానే అతను పారిపోయాడు. వెంటనే ఆ ముఠా పని చేసే వ్యక్తి గోపిని పట్టుకుని పలువురు ముఠా సభ్యులతో కలిసి బస్సుకు కట్టివేసి దాడి చేశారు. అంతట ఆగకుండా అతని కాళ్లపై పెట్రోల్ పోసి నిప్పు అంటించారు. అనంతరం అతని ఫోన్ లాక్కొని వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి వారు అక్కడి నుండి వెళ్లిపోయారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ఆటోలో జిల్లా కేంద్ర సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కేసును ఏలూరు మూడో పట్టణ పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ

ప్రజాశక్తి-చీపురుపల్లి (విజయనగరం జిల్లా)

రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. విజయనగరం జిల్లా చీపురుపల్లిలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంకును ఆయన మంగళవారం ప్రారంభించారు. అరబిందో ఫార్మా ఫౌండేషన్ సమకూర్చిన రూ.90లక్షలు సిఎస్ఆర్ నిధులతో ఈ బ్లడ్‌బ్యాంకును నిర్మించారు. అవసరమైన పరికరాలను అందించారు. సామాజిక బాధ్యత నిధులతో బ్లడ్‌బ్యాంకును నిర్మించిన అరబిందో ఫౌండేషన్‌ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. అరబిందో చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ బ్లడ్ బ్యాంకు వల్ల ఏడాదికి సుమారు 3వేల మందికి సకాలంలో రక్తాన్ని అందించి ప్రాణాలు నిలిపేందుకు ఆస్కారం కలుగుతుందని చెప్పారు. కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, డిసిహెచ్ఎస్ గౌరీశంకర్, ఆర్‌డిఒ బి.శాంతి, జెడ్‌పిటిసి వలిరెడ్డి శిరీష, వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసరావునాయుడు, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాయక్, అరబిందో ఫార్మా ఫౌండేషన్ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.నిత్యానందరెడ్డి, డైరెక్టర్ పి.శరత్ చంద్రారెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు కెఆర్‌డి ప్రసాద్, కార్యదర్శి కె.సత్యం, మేనేజింగ్ కమిటీ సభ్యులు బివి గోవిందరాజులు, రెడ్డి రమణ, సర్పంచ్ ఎం.సుధారాణి తదితర స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

గీతం వర్సిటీని 'పెన్ స్టేట్' బృందం సందర్శన

ప్రజాశక్తి -మధురవాడ : అమెరికాలోని ప్రభుత్వరంగ విశ్వవిద్యాలయాలలో ఒకటైన పెన్సిల్వేనియాలోని పెన్ స్టేట్ విశ్వ విద్యాలయం బృందం మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. పెన్ స్టేట్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ వ్యవహారాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఒమిక్‌అన్సారీ, మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రే వెంకటరామణ్, జీవశాస్త్రాల ప్రొఫెసర్ డాక్టర్ సాయిరామ్ రుద్రభట్ల, విద్యార్థి వ్యవహారాల విభాగం సీనియర్ డైరెక్టర్ డాక్టర్ టోడ్ క్లార్క్, గీతంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధపట్టం, గీతం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం మాట్లాడుతూ, భారత ప్రభుత్వ నూతన విద్యా విధానానికి అనుగుణంగా కోర్సుల రూపకల్పనతో పాటు పరిశోధనలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రూ.100 కోట్లతో పరిశోధన కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. గీతం విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాల ద్వారా 53 అండర్ గ్రాడ్యుయేట్, 59 పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు నిర్వహిస్తున్నామని, స్థానిక పరిశ్రమలతో మెరుగైన సంబంధాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. గీతంలో ఏటా 417 కంపెనీలు ప్రాంగణ నియామకాలు చేపడుతున్నాయని తెలిపారు. పెన్ స్టేట్ విశ్వ విద్యాలయంతో బోధన, పరిశోధన సహకారానికి ఆసక్తితో ఉన్నామని పేర్కొన్నారు.

పెన్ స్టేట్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ వ్యవహారాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఒమిక్‌అన్సారీ మాట్లాడుతూ, తమ విశ్వవిద్యాలయం 140కి పైగా కోర్సులు నిర్వహిస్తోందని వీటిలో 50 దేశాలకు చెందిన 10 వేల మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారని తెలిపారు.

జాతీయ స్థాయి క్యారమ్స్ పోటీలకు హారిక ఎంపిక

ప్రజాశక్తి -కశింకోట (అనకాపల్లి)



జాతీయస్థాయి క్యారమ్స్ పోటీలకు అనకాపల్లి జిల్లా కశింకోటలోని జంటపురెడ్డి తుని సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ ఎంఎస్‌కె.హారిక ఎంపికయ్యారు. ఇటీవల 51వ రాష్ట్ర స్థాయి క్యారమ్స్ ఛాంపియన్‌షిప్‌లో హారిక మొదటి స్థానం సాధించారు. దీంతో ఏప్రిల్ 6 నుండి 10వ తేదీ వరకు మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ మేరకు జె.తుని సచివాలయంలో మంగళవారం హారికను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొన అరుణ, కార్యదర్శి మేరీ జోన్స్, సిబ్బంది కొన వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇవిఎంల పనితీరుపై అవగాహన

- ఇసిఐఎల్ సీనియర్ డిజిఎం ఎపి రాజు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఇవిఎం) నిర్వహణపై, పనితీరు, వినియోగంపై అవగాహన పెంచుకోవాలని ఇసిఐఎల్ సీనియర్ డిజిఎం ఎపి రాజు తెలిపారు. ఇవిఎంల పనితీరుపై నోడల్ అధికారులకు ఇసిఐఎల్ అధికారులు ఆన్‌లైన్‌లో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్ నుంచి సీనియర్ డిజిఎం ఎపి రాజు, ఇంజినీర్ సిజి ఆదిత్య రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయంలో రెండో రౌండ్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా మాట్లాడారు. ఈ ఏడాది ఫిబ్రవరి 9న జరిగిన మొదటి రౌండ్ శిక్షణ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నిర్వహణ, వాటి వినియోగంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఇవిఎం నోడల్ అధికారులకు, సాంకేతిక సహాయకులకు ఇసిఐఎల్ అధికారుల బృందం సమగ్ర అవగాహన కల్పించిందన్నారు. అయితే క్షేత్ర స్థాయిలో ఇవిఎంల వినియోగంలో అధికారులకు, సాంకేతిక సహాయకులకు ఎదురైన సమస్యలు, సందేహాలను నివృత్తి పర్చేందుకు నెల రోజుల తదుపరి రెండో రౌండ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇవిఎంల నిర్వహణలో సాధారణంగా ఎదురయ్యే సాంకేతిక సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకోవాలో మరోసారి ఇసిఐఎల్ అధికారుల బృందం వివరించింది. అదనపు ప్రధాన ఎన్నికల అధికారి ఎమ్ఎన్ హరేంధిర ప్రసాద్ నేతృత్వంలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన ఇవిఎం నోడల్ అధికారులు, సాంకేతిక సహాయకులతోపాటు అరుణాచల్‌ప్రదేశ్, ఒడిశా, సిక్కిం రాష్ట్రాలకు చెందిన అధికారులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు.

టాటా క్యాపిటల్ లిమిటెడ్
TATA
రిజిష్టర్డు ఆఫీసు చిరునామా: టాటా క్యాపిటల్ లిమిటెడ్, 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్‌సుల బిజినెస్ పార్క్, గణ్‌పత్రావ్ కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
బ్రాంచ్ ఆఫీసు: టాటా క్యాపిటల్‌లిమిటెడ్, 3వ అంతస్తు, పున్నయ్య& వజ్రమ్మ కాంప్లెక్స్, నెం.59-6-17, కంచుకోటవారి వీధి, రామచంద్ర నగర్, పాలిటెక్నిక్ పోస్ట్, విజయవాడ-520008.

స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8(1)తో చదవగల అనుబంధం-4 ప్రకారం)

మేము, **టాటా క్యాపిటల్ లిమిటెడ్** (ఇకమీదట "టిసిఎల్-(ట్రాన్స్‌ఫెరీగా పేర్కొనబడును), **టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** (ఇకమీదట "టిసిఎఫ్ఎస్ఎల్-(ట్రాన్స్‌ఫెరర్ పేర్కొనబడును) ద్వారా నేషనల్ కంపెనీ లాట్రిబ్యునల్, ముంబయి వారిచే జారీచేసిన తేది.24 నవంబర్, 2023నాటి ఉత్తర్వుల ప్రకారం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట 'చట్టం'గా పేర్కొనబడును)లోని సెక్షన్ 13(4) క్రింద దిగువ నోటీసును మీకు పంపిస్తూ మా **రిజిష్టర్డు ఆఫీసు: టాటా క్యాపిటల్ లిమిటెడ్, 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్‌సుల బిజినెస్ పార్క్, గణ్‌పత్రావ్ కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013** వద్ద కలిగియుండి కంపెనీల చట్టం, 2012 ("సదరు స్కీమ్")లోని సెక్షన్ 66తో చదవగల సెక్షన్ 230 నుండి 232 మరియు ఇతర వర్తించు నియమాలక్రింద ట్రాన్స్‌ఫెరర్‌గా **టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** ("టిసిఎఫ్ఎస్ఎల్") మరియు ట్రాన్స్‌ఫెరీగా **టాటా క్యాపిటల్ లిమిటెడ్** ("టిసిఎల్") మధ్య స్కీమ్ ఆఫ్ అరెంజ్‌మెంట్ ఆమోదించబడినది.

ఏదైతే, క్రింది సంతకందారు ది **టాటా క్యాపిటల్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు వడ్డీ, తదుపరి వడ్డీ, చార్జీలు, ఖర్చులతోపాటుగా నోటీసు పేర్కొన్న మొత్తం **రుణ ఖాతా నెంబరు: TCFLA0454000010986666** లోని **రూ.66,01,559/- (రూపాయలు అరవైఆరు లక్షల ఒకవెయ్యి ఐదువందల యాభై తొమ్మిది మాత్రమే)** లను తిరిగిచెల్లించవలసిందిగా **1) శ్రీ కదిరి బాలకృష్ణ, తండ్రి వెంకట్ నరసయ్య,** డోర్ నెం. 32-10-3జి, గుమ్మడివారి వీధి, మొగలిరాజపురం, విజయవాడ, పిన్-520010, ఆంధ్రప్రదేశ్. **మరియు** చిరునామా: డోర్ నెం.4-164, మహాలక్ష్మి నగర్, 3వ క్రాస్ రోడ్, పోరంకి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్- 521137 మరియు **2) శ్రీమతి కదిరి అరుణకుమారి, భర్త కదిరి బాలకృష్ణ,** ఎస్, డోర్‌నెం.32-10-3జి, గుమ్మడివారి వీధి, మొగలిరాజపురం, విజయవాడ, పిన్-520010, ఆంధ్రప్రదేశ్, **మరియు:** చిరునామా: డోర్ నెం.4-164, మహాలక్ష్మి నగర్, 3వ క్రాస్ రోడ్, పోరంకి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521137 వారిని కోరుతూ **తేది.8 జులై, 2022 నాటి డిమాండ్ నోటీసు** జారీచేయబడినది.

రుణగ్రహీత, మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలంచెందియున్నందున, ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటి ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **28 ఫిబ్రవరి, 2024న స్వాధీనంలోకి తీసుకున్నారు.**

ప్రత్యేకించి రుణగ్రహీత, మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **టాటా క్యాపిటల్ లిమిటెడ్** వారికి **21 ఫిబ్రవరి, 2024** నాటికి **రూ.88,02,534/- (రూపాయలు ఎనభైఎనిమిది లక్షల రెండువేల ఐదువందల ముప్పైనాలుగు మాత్రమే)**లను చెల్లింపు తేది వరకు దానిపై తదుపరి వడ్డీ, చార్జీలు, ఖర్చులను చెల్లించుటకులోబడి ఉంటాయి.

(సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీత శ్రద్ధ వహించవలసిందిగా కోరబడుచున్నది.

ఆస్తి యొక్క షెడ్యూలు:
బూరెలవారి వీధి, పాత గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని టిఎస్ నెం.479, బ్లాక్ నెం.4లోగల 172చ.గ.ల కలిగియున్న ఇంటి నెం.16-18-41 గల స్థిరాస్తి మొత్తం భాగం మరియు దాని సరిహద్దులు: **సరిహద్దులు: తూర్పు:** ఎ.కోటి వీరయ్య &ఇతరుల ఆస్తి-71.6అ.లు, **దక్షిణం**: ఎం వెంకట నరసింహారావు ఆస్తి-27.0 అ.లు, **పడమర**: కె వెంకల్లు ఆస్తి-33.9 అ.లు, **మళ్లీ దక్షిణం:** కె వెంకల్లు ఆస్తి-7.0అ.లు, **మళ్లీ దక్షిణం**: కె వెంకల్లు ఆస్తి-32.0అ.లు, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్-21.0అ.లు

ప్రదేశం: గుంటూరు
తేది: 05-03-2024
సం/- శ్రీ.పి.మాధవ్ (అధీకృత అధికారి)
టాటా క్యాపిటల్ లిమిటెడ్

GRIHUM HOUSING FINANCE
గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో పూనావాల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది)
నమోదిత కార్యాలయం: 602, 6వ అంతస్తు, జీరో ఒన్ ఐటి పార్క్, ఎస్ఆర్. నం.79/1, ఘోర్పడి, ముంధ్వా రోడ్, పూణే-411036
అనుబంధం IV
[రూల్ 8(1) చూచుట]స్వాధీనత నోటీసు (స్థిరాస్తికొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడిన పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ 17 నవంబర్, 2023 నుండి గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది) (గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది మరియు వాస్తవంలో జి ఇ మనీ హౌసింగ్ ఫైనాన్స్ పబ్లిక్ అన్‌లిమిటెడ్ కంపెనీ తో విలీనం చేయబడింది) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "సదరు చట్టం"గా సూచించబడుతుంది) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద అధికారాలు అధ్యాయనం చేస్తూ, పైన కార్పొరేట్/రిజిష్టర్ కార్యాలయం యొక్క ఇకపై సెక్యూర్ క్రెడిటార్‌గా సూచించబడే అధీకృత అధికారి సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించుటకు దిగువ రుణగ్రహీతలను పిలుస్తూ దిగువ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

రుణగ్రహీతలు మొత్తం తిరిగిచెల్లించుటలో విఫలమైనారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తిని 29 ఫిబ్రవరి, 2024న దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకోవడమైనదని రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారు మొత్తం మరియు దానిపిమ్మట వడ్డీని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క చార్జ్‌కు లోబడి జరుపవలెను. సెక్యూర్డ్ అస్సెట్స్ విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు అహ్వానించడమైనదని రుణగ్రహీతలు శ్రద్ధ వహించవలెను. స్వాధీనత తీసుకున్న ఆస్తి వివరాలు దిగువన ఇవ్వబడినాయి:

క్ర. సం	రుణగ్రహీతల పేరు	ఆస్తి వివరణ	స్వాధీనం తీసుకున్న తేది	డిమాండ్ నోటీసు చట్టబద్ధత తేది	డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)
1.	తురక చిన్న ప్రకాశరావు, తురక ప్రసన్న	ఆంధ్రప్రదేశ్-522034, గుంటూరు జిల్లా, గుంటూరు, గోరంట్ల, వై.ఎస్.ఆర్. విగ్రహం వద్ద ఉన్న తనఖా ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సెల్ డో.నం.469/3సి, డో.నం.6-38/2. హద్దులు : తూర్పు : టి.చిన్నయ్య ఇల్లు, పడమర : జల సుబ్బారావు ఇల్లు, ఉత్తరం : 10'0" వెడల్పు రోడ్డు, దక్షిణం : 12'0" వెడల్పు రోడ్డు.	29/02/2024	13/09/2023	లోన్ నెం.: HM/0219/H/16/100339, రూ.13,23,664.82/- (పదమూడు లక్షల ఇరవై మూడు వేల ఆరు వందల అరవై నాలుగు రూపాయల ఎనభై రెండు పైసలు మాత్రమే) 13/09/2023 నాటికి చెల్లించవలసిన మొత్తంతో పాటు రియలైజేషన్ వరకు 17.31 శాతం పి.ఎ. వడ్డీ.

ప్రదేశం: గుంటూరు
తేది: 06.03.2024
సం/- అధీకృత అధికారి
గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనవాల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడింది)

HINDUJA HOUSING FINANCE
హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
CIN U65922TN2015PLC10093
కార్పొరేట్ కార్యాలయం : 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదాపేట, చెన్నై-600015, ఇండియా
రీజనల్ కార్యాలయం : 2వ అంతస్తు, టి19 టవర్స్, కర్బల మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్-తెలంగాణ-500003.
www.hindujahousingfinance.com

అనుబంధం-IV స్వాధీనత నోటీసు (స్థిరాస్తి)

ఏదైతే, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(2) మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, (2002 యొక్క యాక్ట్ నం.54) కింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి తనకు అందించిన అధికారాలను ఉపయోగించుకుంటూ డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది. రుణగ్రహీతలు/హామీదారులకు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తాన్ని చెల్లించాలని సదరు నోటీసులో పేర్కొనడం జరిగింది. రుణగ్రహీతలు/హామీదారులు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు, దిగువసంతకందారుడు క్రింద వివరించిన ఆస్తిని సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువుతూ సెక్షన్ 13 (4) కింద భౌతికంగా స్వాధీనం చేసుకోవడం జరిగింది.

క్ర. సం.	లోన్ నం. రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతల పేర్లు మరియు చిరునామా	బకాయి మొత్తం	ఓటిఎస్ నాటికి మొత్తం	డిమాండ్ నోటీసు తేది	భౌతిక స్వాధీనతా తేది
1	AP/VWD/VJDA/A000000140 & AP/VWD/VJDA/A000000584 1. శ్రీ. శ్రీహరి రావు చునుమోలు, తండ్రి. వెంకటేశ్వరరావు చునుమోలు, (రుణగ్రహీత), 2. శ్రీమతి. వెంకటలక్ష్మి చునుమోలు, భర్త. శ్రీహరిరావు చునుమోలు (సహ రుణగ్రహీత) నివాసం : డో.నం.3-26, దొండపాడు, గుడివాడ (రూరల్), గుడివాడ, కృష్ణాజిల్లా, ఎ.పి.-521301.	రూ.21,12,508/- (ఇరవై ఒక్క లక్షల పన్నెండు వేల ఐదు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే)	28-12-2023	13-07-2023	02-02-2024 11.00 hrs - 14.00 hrs
	ఆస్తి వివరణ : అంశం నం.1 : (డాక్యుమెంట్ నం.2584/1995) కృష్ణాజిల్లా, గుడివాడ మండలం, దొండపాడు గ్రామం మరియు గ్రామపంచాయతీలో ఉన్న ఆర్.ఎస్.నం.213/6 లో సైట్ విస్తీర్ణం ఎసి.0.06 సెంట్లు. లేదా 290.04 చ.గ.లు. మొత్తం బయట విస్తీర్ణం ఎసి. 0.34 సెంట్లు. తో పాటు అన్నీ సౌలభ్య హక్కులు. ఉన్న హద్దులు : తూర్పు : ఉప్పలూరి వెంకటేశ్వరరావు, తండ్రి. గురవయ్య ఆస్తి, దక్షిణం : తమ్మారెడ్డి పాపారెడ్డి ఆస్తి, పడమర : బజార్, ఉత్తరం : హక్కుదారు ఆస్తి. అంశం నం.2 : (డాక్యుమెంట్ నం.2585/1995) కృష్ణాజిల్లా, గుడివాడ మండలం, దొండపాడు గ్రామం మరియు గ్రామపంచాయతి లో ఉన్న ఆర్.ఎస్.నం.213/6 లో సైట్ విస్తీర్ణం ఎసి. 0.03 సెంట్లు. లేదా 145.20 చ.గ.లు. మొత్తం విస్తీర్ణం ఎసి 0.34 సెంట్లు. తో పాటు అన్నీ సౌలభ్య హక్కులు, ఉన్న హద్దులు : తూర్పు : ఉప్పలూరి వెంకటేశ్వరరావు, తండ్రి.గురవయ్య ఆస్తి, దక్షిణం : దాసరి లక్ష్మీశ్వరరావు ఆస్తి, పడమర : బజార్, ఉత్తరం : పున్నపు కృష్ణ ఆస్తి.				

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఆస్తితో వ్యవహరించవద్దని హెచ్చరిస్తూ, మరియు ఆస్తికి సంబంధించినఏదైనా లావాదేవీలు దానిపై వడ్డీతో పాటు ఇక్కడ పేర్కొన్న మొత్తానికి హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ చార్జీకి లోబడి ఉంటాయని తెలియజేస్తున్నారు.

ప్రదేశం: విజయవాడ తేది: 06.03.2024
సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్., తరఫున

ఉన్నత విద్య అందని ద్రాక్షే...!

- కళాశాలలకు దూరమవుతున్న ముస్లిం మైనారిటీలు
- సామాజిక, ఆర్థిక పరిస్థితులే కారణం
- కానరాని ప్రభుత్వ మద్దతు
- ఉత్తరాదిలో కంటే దక్షిణాదిలోనే బెటర్



న్యూఢిల్లీ : ముస్లిం మైనారిటీలు క్రమేపీ ఉన్నత విద్యకు దూరమైపోతున్నారు. ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బీహార్‌లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఈ రాష్ట్రాల్లో ముస్లిం జనాభా గణనీయంగా ఉన్నప్పటికీ ఉన్నత విద్యా సంస్థల్లో చేరుతున్న వారి సంఖ్య బాగా తక్కువగా ఉంటోంది. 'భారత్‌లో ముస్లింల విద్య' అనే అంశంపై జరిపిన ఓ అధ్యయనం ఈ విషయాన్ని బయటపెట్టింది. 2020-21, 2021-22లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు.

దక్షిణాది రాష్ట్రాల్లో...

2016-17లో దక్షిణాది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 17,39,218 మంది ముస్లిం విద్యార్థులు కళాశాలల్లో ప్రవేశం పొందారు. వీరి సంఖ్య 2019-20 నాటికి 21,00,860కి పెరిగింది. అయితే ఆ తర్వాతి సంవత్సరం ఈ సంఖ్య 8.53% తగ్గింది. అంటే 1,79,147 మంది ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యారన్న మాట. 18-23 సంవత్సరాల మధ్య వయసున్న ముస్లిం విద్యార్థుల స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్) జాతీయ సగటు 8.41%. వీరిలో పురుషుల (8.44%) కంటే మహిళలే (9.43%) ఎక్కువగా ఉన్నారు. దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్నాటక, తమిళనాడు, తెలంగాణలోనూ, కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ ముస్లిం విద్యార్థుల జీఈఆర్ అధికంగా ఉంది. ఇందులో తెలంగాణ 34% జీఈఆర్‌తో అగ్రస్థానంలో ఉండగా 28% జీఈఆర్‌తో తమిళనాడు రెండో స్థానంలో నిలిచింది. అక్షరాస్యతకు నిలయమైన కేరళలో 20% ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. కర్నాటక 15.78% జీఈఆర్‌తో నాలుగో స్థానంలో ఉంది. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేవలం 10% ముస్లిం విద్యార్థులు మాత్రమే కళాశాలలకు వెళుతున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ రాష్ట్రంలో 9.56% మంది ముస్లిం జనాభా ఉంది.

దక్షిణాదిలోని కేంద్ర పాలిత ప్రాంతాల విషయానికి వస్తే పాండిచ్చేరిలో 25% మంది ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. లక్షదీవుల జనాభాలో 96% మంది ముస్లింలే అయినప్పటికీ అక్కడ 4% మంది మాత్రమే కళాశాలలకు వెళుతున్నారు.

ఉత్తరాదిలో...

ఉత్తరాదిలోని హిందీ ప్రాంతాలైన ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్, ఢిల్లీలో సగటున సుమారు 7% మంది ముస్లిం విద్యార్థులు మాత్రమే ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే ఇది 12 శాతం పాయింట్లు తక్కువ. జార్ఖండ్ (15%), ఉత్తరాఖండ్ (12.48%) రాష్ట్రాలలో మాత్రమే ముస్లిం విద్యార్థులు రెండంకెల సంఖ్యలో కళాశాలలకు వెళుతున్నారు. యూసీసీని అమలు చేస్తున్న తొలి రాష్ట్రం ఉత్తరాఖండ్‌లో 13%కి పైగా ముస్లిం మహిళా విద్యార్థులు కాలేజీలలో ప్రవేశం పొందారు. హిందీ రాష్ట్రాలన్నింటిలోనూ ఇదే అధికం. ఢిల్లీలో 7.09%, ఛత్తీస్‌గఢ్‌లో 7%, మధ్యప్రదేశ్‌లో 6.57%, బీహార్‌లో 6.13%, ఉత్తరప్రదేశ్‌లో 5.43%, రాజస్థాన్‌లో 5.08%, హర్యానాలో 4.49% ముస్లిం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు.

సామాజిక, ఆర్థిక సూచికల్లో వ్యత్యాసాలే కారణం

దక్షిణాది, ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థుల సామాజిక, ఆర్థిక సూచికల్లో వ్యత్యాసాలు ఉన్నాయని మౌలానా ఆజాద్ నేషనల్ ముస్లిం యూనివర్సిటీ (మనూ) ప్రొఫెసర్ కేఎం జియాయుద్దీన్ చెప్పారు. తలసరి ఆదాయంలో దక్షిణాది రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయని తెలిపారు. చాలా కాలం క్రితమే కర్నాటకలో రిజర్వేషన్ విధానం అమలులోకి వచ్చిందని, ఈ విధానం కారణంగా అట్టడుగు వర్గాలు, వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయని వివరించారు. ఈ రాష్ట్రాలలో పాఠశాలలు, కళాశాలల సంఖ్య కూడా ఎక్కువేనని అన్నారు. విద్యా నాణ్యత, పర్యవేక్షణ సైతం మెరుగ్గానే ఉందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలలో మైనారిటీల పట్ల వివక్ష లేదని, అక్కడ వారు సురక్షితంగా ఉంటారని ఢిల్లీ జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. అక్కడి సమాజాలలో అంతర్గత కూర్పు సమతూకంగా ఉంటుందని అన్నారు. హిందీ ప్రాంతాల్లో ఉన్నత విద్యా సంస్థల్లో ముస్లిం విద్యార్థుల ప్రవేశాలు తక్కువగా ఉండడానికి అక్కడ నెలకొన్న రాజకీయ వాతావరణం కూడా కారణమేనని వివరించారు.

ఇవీ కారణాలే

కళాశాలల్లో ముస్లిం విద్యార్థుల ప్రవేశాలు తక్కువగా ఉండడానికి మరికొన్ని కారణాలు కన్పిస్తున్నాయి. వారికి బ్యాంకుల నుండి మద్దతు తక్కువగా ఉంటుంది. రుణాలు లభించవు. ఆదాయాలు తక్కువగా ఉండడం, ఆస్తులు లేకపోవడం, మనుగడ కోసం తాపత్రయ పడాల్సి రావడం వల్ల ఉన్నత విద్యలో ప్రవేశాలు తగ్గిపోతున్నాయి. ప్రభుత్వాలు ముస్లిం మైనారిటీల కోసం పథకాలనైతే ఆర్భాటంగా ప్రకటిస్తాయి కానీ వాటి అమలుపై దృష్టి సారించడం లేదు. ప్రైవేటు విద్యా సంస్థల్లో తమ పిల్లల్ని చేర్చే ఆర్థిక స్తోమత మైనారిటీలకు లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశం లభించకపోతే చదువుకు స్వస్తి చెప్పాల్సిందే.

ఆంధ్రప్రదేశ్‌లో సెకండరీ విద్య తర్వాత ముస్లిం విద్యార్థుల్లో ఎక్కువ మంది చదువుకు గుడ్‌బై చెబుతున్నారు. కర్నాటక, కేరళ రాష్ట్రాలు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. బీహార్, జార్ఖండ్‌లో 20%కి పైగా డ్రాపవుట్లు నమోదవుతున్నాయి. రాజస్థాన్, హర్యానా, యూపీలో కూడా పరిస్థితి దాదాపు అలాగే ఉంది. పులి మీద పుట్రలా 2022-23 నుండి మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్‌ను రద్దు చేయాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మైనార్టీలను వేధిస్తున్న పాలకులను ఓడించి ప్రగతిశీల శక్తులను గెలిపించాలని విద్యావేత్తలు కోరుతున్నారు. అలాగే ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం విద్యార్థులను ఆదుకునేందుకు ప్రభుత్వాలు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని కోరుతున్నారు.



యుపిలో పోలీసు కాల్పుల్లో చనిపోయిన పదో తరగతి విద్యార్థి సోమేష్ కుమార్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు సుభాషిణి అలీ

ఉత్తరప్రదేశ్‌లో దళితులపై బిజెపి దమనకాండ

- పార్క్ అభివృద్ధి పేరిట జరిగిన దారుణంపై సిపిఎం దిగ్భ్రాంతి
- పోలీసు కాల్పుల్లో చనిపోయిన విద్యార్థి కుటుంబానికి పరామర్శ

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లో దళితులపై బిజెపి ప్రభుత్వం దమనకాండ సాగిస్తోందని సిపిఎం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రాంపూర్ జిల్లాలో సిలాయ్ బరగావ్ గ్రామంలో పార్కు అభివృద్ధి పేరిట ఇటీవల అక్కడి యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం పోలీసులతో స్థానికులపై తీవ్ర అణిచివేత దాడులకు పాల్పడింది. లాఠీఛార్జీ, కాల్పులతో విరుచుకుపడింది. ఈ ఏడాది ఫిబ్రవరి 27న జరిగిన ఈ దుర్మార్గమైన దాడిలో పదో తరగతి చదువుతున్న సోమేష్ కుమార్ అనే ఒక దళిత విద్యార్థి చనిపోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బాధిత దళిత కుటుంబాలను సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు సుభాషిణీ అలీ నేతృత్వంలోని బృందం ఈ నెల 4న పరామర్శించి ధైర్యం చెప్పింది. న్యాయం జరిగేవరకూ తమతో కలిసి పోరాడుతామని భరోసా కల్పించింది. కాల్పుల్లో మరణించిన విద్యార్థి సోమేష్ కుటుంబానికి తక్షణమే నష్టపరిహారం చెల్లించి, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ బృందంలో పొలిట్‌బ్యూరో సభ్యురాలు సుభాషిణి అలీతో పాటు కేంద్ర కమిటీ సభ్యులు విక్రమ్ సింగ్, మొరదాబాద్ జిల్లా కార్యదర్శి థాన్ సింగ్, రాంపూర్ జిల్లాకి చెందిన జావేద్ ఖాన్, షాబూ ఖాన్ వున్నారు.

యోగి సర్కార్ మనువాదీ దుర్మార్గమే

ఈ మొత్తం వ్యవహారంలో జరిగిందంతా చాలా దారుణమైనదని, రాంపూర్ అధికార యంత్రాంగం నిర్లక్ష్యమే ఇందుకు కారణమని సిపిఎం ప్రతినిధి బృందం అభిప్రాయపడింది. పైగా ఇదంతా మాఫీ చేసేందుకు అధికారులు యత్నిస్తున్నారు. ఎస్‌డిఎంని, ఒక పోలీసు అధికారిని బదిలీ చేశారు. కానీ అదేమి శిక్ష కాదని ప్రతినిధి బృందం వ్యాఖ్యానించింది. యుపి ప్రభుత్వ మనువాదీ, అణచివేత పాల్పాన్ని బహిర్గతం చేస్తున్న ఈ సంఘటనను సిపిఎం ఖండిస్తోందని ప్రతినిధి బృందం ఒక ప్రకటనలో పేర్కొంది. నష్టపరిహారంగా సోమేష్ కుటుంబానికి కోటి రూపాయిలు చెల్లించాలని డిమాండ్ చేసింది. వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగమివ్వాలని కోరింది. అంబేద్కర్ పార్క్‌ను నిర్మించి, అందులో అంబేద్కర్ విగ్రహంతో పాటూ సోమేష్ కుమార్ విగ్రహాన్ని కూడా పెట్టాలని డిమాండ్ చేసింది.

హేమంత్ సోరెన్‌కు రాంచీ కోర్టు సమన్లు

రాంచీ : జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) సీనియర్ నేత హేమంత్ సోరెన్‌పై కక్షసాధింపు చర్యలు కొనసాగుతున్నాయి. భూకుంభకోణం కేసులో ఇటీవల ఆయనను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఇడి నోటీసులను ధిక్కరించినందుకు ప్రాథమికంగా దోషిగా నిర్ధారిస్తూ హేమంత్ సోరెన్‌కు రాంచీకోర్టు సమన్లు జారీ చేసింది. ఏప్రియల్ 3న సోరెన్‌ను కోర్టు ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. 'ఇడి నివేదికల ఆధారంగా ఐపిసి, 1860లోని సెక్షన్ 174 కింద ప్రాథమిక నేరంగా పరిగణించింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973లోని సెక్షన్ 204 ప్రకారం.. నిందితుడు హేమంత్ సోరెన్‌ను విచారించేందుకు తగిన ఆధారాలున్నాయి" అని రాంచీ కోర్టు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కృష్ణ కాంత్ మిశ్రా నోటీసుల్లో పేర్కొన్నారు. మనీలాండరింగ్ ఆరోపణలపై సోరెన్‌ను జనవరి 31న రాంచీలోని తన నివాసం నుండి ఇడి అరెస్ట్ చేసింది. అరెస్టుకు ముందు ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

యుపి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ చైర్‌పర్సన్ తొలగింపు

న్యూఢిల్లీ : యుపి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ చైర్‌పర్సన్‌ను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం తొలగించింది. ఇటీవల ప్రశ్నాపత్రం లీక్ కావడంతో పోలీస్ కానిస్టేబుల్ నియామక పరీక్ష రద్దైన సంగతి తెలిసిందే. యుపి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ చైర్‌పర్సన్ రేణుకా మిశ్రాను తొలగించినట్లు యుపి ప్రభుత్వం పేర్కొంది. పరీక్ష రద్దైన కొద్దిరోజుల అనంతరం ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం.

జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ రాజీనామా

కోల్‌కతా : కోల్‌కతా హైకోర్టు జడ్జి పదవికి జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ రాజీనామా చేశారు. మంగళవారం ఉదయం హైకోర్టులోని ఛాంబర్‌కు చేరుకున్న ఆయన తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు. సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి డివై చంద్రచూడ్, కోల్‌కతా చీఫ్ జస్టిస్ టిఎస్ శివజ్ఞానమ్‌లకు కూడా రాజీనామా లేఖలను పంపారు. తాను గురువారం బిజెపిలో చేరనున్నట్లు ప్రకటించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్‌లోని తమ్లుక్ నియోజకవర్గం నుండి అభిజిత్ ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నట్లు సమాచారం.

తిరిగి సమ్మెలోకి జర్మనీ రైల్వే కార్మికులు

బెర్లిన్ : తమ డిమాండ్ల సాధన కోసం బుధవారం నుండి తిరిగి సమ్మెలోకి వెళ్లనున్నట్లు జర్మనీలోని యూనియన్ ఆఫ్ జర్మన్ మెషినిస్ట్స్ (జిడిఎల్) సోమవారం ప్రకటించింది. బుధవారం గూడ్స్ కార్మికులు, గురువారం పాసింజర్ ప్రయాణికులు 35 గంటల వ్యవధితో సమ్మెలోకి వెళ్లనున్నట్లు జిడిఎల్ తెలిపింది. 38 పనిగంటలను 35 గంటలకు తగ్గించాలని జిడిఎల్ నేత క్లాస్ వెసెల్స్కీ పేర్కొన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ వారానికి 35 పని గంటల గురించి తెలుసుకోవాలని అన్నారు. పూర్తి వేతనంతో, పని గంటలను తగ్గించాలంటూ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్లపై ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలమైనట్లు యూనియన్ ప్రతినిధులు తెలిపారు. మానవ వనరుల, న్యాయవ్యవహారాల డైరెక్టర్ డ్యూయిష్ బాన్ ప్రవేశపెట్టిన 'అనుచిత ప్రతిపాదనల' కారణంగా చర్చలు నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదన '2026 వరకు జీతం పెరుగుదల లేకుండా వారానికి పని గంటలను 37కి తగ్గించడం'గా ఉందన్నారు. ఈ ప్రతిపాదన కార్మికులను అపహాస్యం చేయడమేనన్నారు.

ఇజ్రాయిల్‌లో క్షిపణి దాడి : భారతీయుడు మృతి

- అప్రమత్తంగా వుండాలంటూ భారత ఎంబసీ హెచ్చరిక



న్యూఢిల్లీ : ఇజ్రాయిల్ దాడులకు ప్రతిగా లెబనాన్‌కి చెందిన హిజ్బుల్లాలు జరిపిన రాకెట్ దాడిలో భారతీయుడు ఒకరు మరణించినట్లు భారత్‌లోని ఇజ్రాయిల్ ఎంబసీ మంగళవారం తెలిపింది. ఉత్తర ఇజ్రాయిల్‌లో లెబనాన్ సరిహద్దుల్లో గల పళ్ళతోటలో ఈ దాడి చోటు చేసుకుంది. శతఘ్ని విధ్వంసక రాకెట్ దాడిలో మొత్తంగా ఏడుగురు గాయపడగా, వీరిలో థాయిలాండ్ జాతీయులు కూడా వున్నారని మీడియా వార్తలు తెలిపాయి. చనిపోయిన వ్యక్తిని కేరళలోని వాడి నివాసి అయిన నిబిన్ మాక్స్‌వెల్ (31)గా గుర్తించారు. నిబిన్‌కు భార్య, కుమార్తె వున్నారు.

వెళ్ళింది జనవరిలోనే

జనవరిలోనే నిబిన్ ఇజ్రాయిల్ వెళ్ళారని ఆయన కుటుంబం తెలిపింది. ఆయన సోదరుడు నివిన్ కూడా ఇజ్రాయిల్‌లోనే పనిచేస్తున్నారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ దుర్వార్త వార్తను కుటుంబానికి చేరింది. నిబిన్ ఒక పొలంలో పనిచేస్తున్నాడని ఆయన తండ్రి తెలిపారు. ఈ సంఘటనతో ఇజ్రాయిల్‌లో భద్రతా పరిస్థితులు ఎంత అధ్వాన్నంగా వున్నాయో మరోసారి స్పష్టమైంది. ఇజ్రాయిల్ సరిహద్దు ప్రాంతాల్లో నివసించే భారతీయులు అప్రమత్తంగా వుండాలని, సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఇజ్రాయిల్‌లోని భారత ఎంబసీ కోరింది.

లోక్‌సభ ఎన్నికల తరువాత రాహుల్‌గాంధీకి సమన్లు

- అస్సాం సిఎం

గౌహతి : భారత్ జోడో న్యాయ్ యాత్రలో హింసాత్మక ఘటనల కేసులో రాహుల్ గాంధీకి లోక్‌సభ ఎన్నికల తరువాత సమన్లు జారీ చేస్తామని, పోలీసు విచారణకు భౌతికంగా హాజరుకావాల్సి ఉంటుందని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ మంగళవారం తెలిపారు. 'ఎవరైనా సరే చట్టాన్ని ఉల్లంఘించినప్పుడు సమన్లు జారీ చేయబడతాయి. రాహుల్‌గాంధీకి కూడా సమన్లు వెళ్తాయి' అని శర్మ అన్నారు. ఈ కేసులో కాంగ్రెస్ ఎమ్మెల్యే జాకీర్ హుస్సేన్, అస్సాం పిసిసి చీఫ్ భూపేన్‌కుమార్ బోరాలకు సమన్లు జారీ చేయడం 'విచారణ యొక్క ప్రారంభం' మాత్రమేనని ముఖ్యమంత్రి అన్నారు. జనవరిలో గౌహతిలోని ప్రధాన వీధుల్లో భారత్ జోడో యాత్ర సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు బారికేడ్లు ధ్వంసం చేసినట్లు ఆరోపిస్తూ పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి విదితమే.

మీడియా పై మితవాద జేవియర్ ఉక్కుపాదం

- వెల్లువెత్తిన కార్మికుల నిరసన

బ్యూనస్ ఎయిర్స్ : అర్జెంటీనాలోని ఏకైక జాతీయ మీడియా సంస్థ 'టిఇఎల్ఎఎం' (తెలం)ను మితవాద అధ్యక్షులు జేవియర్ మిలే సోమవారం మూసివేశారు. ఆ సంస్థ వెబ్‌సైట్‌ను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు మిలే ప్రభుత్వం ప్రకటించింది. దీంతో జర్నలిస్టులు, వర్కర్లను ఏడురోజుల పాటు విధుల నుండి తొలగించారు. ఈ నిషేధాన్ని వ్యతిరేకిస్తూ కార్మికులు సోమవారం నిరసన ప్రదర్శన యత్నించగా భద్రతా బలగాలు అడ్డుకున్నాయి. దేశ రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లోని వార్తాసంస్థ భవనం ముందు సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు నిరసన ప్రదర్శనకు టెలం కార్మికులు పిలుపునిచ్చారు. వారికి మద్దతుగా వేలాది మంది ప్రజలు భవనం వద్దకు చేరుకున్నారు. అయితే కార్మికులను, మద్దతుదారులను మిలే ప్రభుత్వపు భద్రతా బలగాలు అడ్డుకున్నాయి. భవనం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశాయి. అయినప్పటికీ కార్మికులు వెనుతిరగలేదు. అక్కడే తమ నిరసనను వ్యక్తం చేశారు. సోమవారం అర్ధరాత్రి మీడియా సంస్థ భవనాన్ని చుట్టుముట్టారు. అధ్యక్షుడి చర్య భావప్రకటనా స్వేచ్ఛపై దాడిగా కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 40 ఏళ్లలో ప్రజాస్వామ్యంలో భావప్రకటనా స్వేచ్ఛపై ప్రభుత్వ అత్యంత తీవ్రమైన దాడి చేస్తోందని కార్మికులు ఓ బహిరంగ ప్రకటనలో పేర్కొన్నారు. సమాఖ్య, నిర్దిష్టమైన సమాచారాన్ని అందించే కీలకమైన వార్తా సంస్థపై మిలే ప్రభుత్వం ఆంక్షలు విధించడంతో తెలం వర్కర్లు తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ప్రముఖ జర్నలిస్ట్ విక్టర్ హుగో మోరాల్స్ పేర్కొన్నారు. తెలం మీడియాను మూసివేస్తున్నట్లు జేవియర్ మిలే గత శుక్రవారం ప్రకటించిన సంగతి తెలిసిందే.



ఎన్నికల బాండ్ల రద్దు ప్రక్రియకు విఘాతం కల్గించడమే



తమిళనాడులో కన్యాకుమారిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాగర్‌కోయిల్ బ్రాంచ్ వద్ద ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే వెల్లడించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న ప్రజలు

(మొదటి పేజీ తరువాయి)

సంక్లిష్టమైన ప్రక్రియ అని, వచ్చే జూన్ 30వరకు గడువు కావాలని కోర్టును ఎస్‌బిఐ కోరింది. కేంద్ర ప్రభుత్వం తమ గొప్పగా చెప్పుకుంటున్న 'డిజిటల్ ఇండియా' కాలంలో అత్యాధునిక బ్యాంకింగ్ ఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇచ్చిన గడువే చాలా ఎక్కువ అని, ఇప్పుడు అది కూడా చాలదంటూ ఎన్నికల తర్వాత చూస్తామంటూ ఎస్‌బిఐ కోరడం పట్ల సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. ఎన్నికల బాండ్లను 'చట్టబద్ధమైన రాజకీయ అవినీతి'గా మార్చేసుకొని బిజెపి కోట్లకు పడగలెత్తిన నేపథ్యంలో ఆ అవినీతిని రక్షించుకునే దుర్మార్గమైన ఎత్తుగడల్లో భాగంగానే ఎస్‌బిఐ ద్వారా బిజెపి ఈ దొడ్డిదారి వ్యూహాలు పన్నుతోందని విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఎన్నికల బాండ్ల వ్యవహారంలో అతిపెద్ద లబ్దిదారు బిజెపినే అన్నది కాదనలేని సత్యం. 2022-23 చివరినాటికి మొత్తంగా ఈ పథకం ద్వారా రూ.12 వేల కోట్లు రాగా అందులో 6500కోట్లు బిజెపికే వెళ్లాయి. ఇటువంటి కీలకమైన విషయంలో వివరాల అందచేతకు నాలుగు మాసాల సమయం కావాలని ఎస్‌బిఐ కోరడాన్ని ప్రతిపక్ష నేతలు, ప్రముఖులు పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎస్‌బిఐ అడిగిన జూన్ 30కల్లా లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ కూడా ముగిసిపోతుంది.

కోర్టు ధిక్కరణే : ఏచూరి

ఎన్నికలు ముగిసిన తర్వాత ఎన్నికల బాండ్ల వివరాలను ఇవ్వగలమంటూ ఎస్‌బిఐ గడువు కోరడాన్ని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రశ్నించారు. చివరాఖరున గడువు పొడిగించాలని కోరడం, అది కూడా ఎన్నికల తర్వాత తేదీకి ఇవ్వగలమని చెప్పడం కచ్చితంగా కోర్టు ధిక్కరణే అవుతుందని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'చట్టబద్ధమైన రాజకీయ అవినీతి"ని రక్షించే ఎత్తుగడగా ఎస్‌బిఐ చర్యను ఆయన విమర్శిచారు. ఇప్పటికే అందుబాటులో వున్న డేటాను మొత్తంగా ఒకచోట పొందుపరిచేందుకు ఎన్నికలు ముగిసే వరకు ఎస్‌బిఐ గడువు కోరడంలోనే ఏదో మతలబు దాగుందని, అదేంటో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల బాండ్లను చట్టబద్ధమైన అవినీతిగా మార్చేసుకున్న బిజెపి ఎత్తుగడలకు ఎస్‌బిఐ చర్య తోడ్పడుతుందని ఏచూరి విమర్శించారు. ఎన్నికల బాండ్ల రద్దు ప్రక్రియకు ఇది విఘాతం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.

దాచిపెట్టేందుకే : ఖర్గే

మోడీ ప్రభుత్వం తన అనుమానాస్పదమైన కార్యకలాపాలను దాచిపెట్టడానికే ఎస్‌బిఐని ఉపయోగించుకుంటోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. దాతలకు సంబంధించిన 44,434 ఆటోమేటెడ్ డేటా ఎంట్రీలను కేవలం 24 గంటల్లో వెల్లడించవచ్చని, మ్యాచ్ చేయవచ్చని నిపుణులు చెబుతున్నారని తెలిపారు. అటువంటపుడు ఈ సమాచారాన్ని క్రోడీకరించేందుకు ఎస్‌బిఐ నాలుగు మాసాలు అదనంగా సమయం కావాలని ఎందుకు కోరుతోందని ప్రశ్నించారు.

ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ కూడా దీనిపై తీవ్రంగా స్పందించారు. ఈ కంప్యూటర్ యుగంలో కూడా కొద్దిమంది కార్పొరేట్ల వివరాలను ఇవ్వడానికి ఏకంగా నాలుగు మాసాల గడువు కావాలని ఎస్‌బిఐ కోరడం విచిత్రంగా వుందన్నారు. శివసేన (యుబిటి) నేత సంజయ్ రౌత్ మాట్లాడుతూ, మోడీ డిజిటల్ ఇండియాను అవమానించిన ఎస్‌బిఐ చైర్మన్, డైరెక్టర్లను శిక్షించాలన్నారు.

కోర్టు ధిక్కారం కాదా ?


సుప్రీం ఇచ్చిన గడువుకు ఆఖరి రోజున ఎస్‌బిఐ గడువు పెంచాలని కోరడం విచిత్రంగా వుందని ప్రముఖ కాలమిస్ట్ సుహాస్ పాల్షికర్ అన్నారు. కోర్టు ధిక్కరణకు పాల్పడినందుకు ఎస్‌బిఐ ఉన్నతాధికారులను సుప్రీం జైలుకు పంపుతుందా? అని ఆయన ప్రశ్నించారు.

సిగ్గుచేటైన వ్యవహారం : డిఎంకె

ఎస్‌బిఐ చర్య ఊహించిందేనని సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వ్యాఖ్యానించారు. ఎస్‌బిఐ ద్వారా మోడీ ప్రభుత్వం ఈ పిటిషన్ వేసిందని అన్నారు. సుప్రీం తీర్పు ఇచ్చినపుడే ఇది ఊహించానని కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వి ట్వీట్ చేశారు. ఎన్నికల్లోగా బిజెపి దాతల వివరాలు బహిర్గతం కాకుండా ఎస్‌బిఐపై ఒత్తిడి వుండి వుంటుందని తృణమూల్ కాంగ్రెస్ నేత మహువా మొయిత్రా పేర్కొన్నారు. ఇది సిగ్గు చేటైన ప్రహసనమని డిఎంకె విమర్శించింది. ఎన్నికల బాండ్ల కోసమే కంప్యూటర్లను ఏర్పాటు చేయడానికి కోటిన్నర రూపాయిలు ఖర్చు పెట్టిన ఎస్‌బిఐ మూడు వారాల్లోగా దాతలు, స్వీకర్తల వివరాలను వెల్లడించలేకపోయిందా? ఇది సిగ్గుచేటైన విషయమని అన్నారు.

స్థంభించిన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్

- లాగిన్ విఫలం, ఆకస్మిక లాగౌట్లతో తిప్పలు
- హ్యాకింగ్ ఆందోళనలతో హడలెత్తిన వినియోగదారులు



న్యూఢిల్లీ : మెటా సంస్థకు చెందిన ప్రముఖ సోషల్ మీడియా వేదికలు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, థ్రెడ్స్, మెసెంజర్ సర్వీసులన్నీ మంగళవారం కొన్ని గంటల పాటు స్థంభించాయి. ఆకస్మిక ఖాతాలు వాటికవే లాగౌట్ అవ్వడం, లేదా లాగిన్ సమయంలో తీవ్ర అంతరాయం ఏర్పడంతో వినియోగదారులు తిప్పలు పడ్డారు. లాగౌట్, లాగిన్ విఫలం సందేశాలతో వినియోగదారులు తమ ఖాతాలను ఎవ్వరైనా హ్యాకింగ్ చేశారేమోనని తీవ్ర ఆందోళనపడ్డారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచే అంతరాయాలు ప్రారంభమయ్యాయి. దీంతో అనేక మంది మరో సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల నుంచి ఆకస్మాత్తుగా లాగవుట్ అవుతున్నామని, లేదా వీటిని లాగిన్ అవ్వడం సాధ్యంకావడం లేదని ఫిర్యాదు చేశారు. కొన్ని గంటల తర్వాత అంతరాయాలపై మెటా సంస్థ స్పందించింది. సేవా లోపాలు తమ దృష్టికి వచ్చాయని, పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని మెటా కమ్యూనికేషన్స్ ప్రతినిధి ఆండీ స్టోన్ తెలిపారు. ఎంత సమయం పడుతుందనే విషయాన్ని ఆయన వెల్లడించలేదు.

సివిల్ దుస్తుల్లోనూ అవసరం లేదు

- మాల్దీవుల అధ్యక్షుడు ముయిజు

మాలె : భారత సైనిక సిబ్బందిని తాము ఏ రకంగానూ అనుమతించబోమని మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజు తెలిపారు. సాంకేతిక సిబ్బంది పేరిట వారంతా (భారత సైన్యం) మాల్దీవుల్లో మకాం వేసేందుకు వస్తున్నారని, అలాంటి ఆలోచనలు విరమించుకోవాలని ఆయన కోరారు. 'భారత సైన్యం వెళ్ళిపోలేదు. యూనిఫారాలు మార్చుకొని సాధారణ సివిల్ దుస్తుల్లో తిరిగి వస్తున్నారు. మన హృదయాల్లో సందేహాలు రేకెత్తించే, అబద్దాలను వ్యాప్తి చేసే అటువంటి ఆలోచనలను అనుమతించం' అని ముయిజు పేర్కొన్నారు. సైనికులు ఎంతమంది వున్నారో ఆ సంఖ్యకు సమానంగా సాంకేతిక సిబ్బందిని పంపుతామన్న షరతుపైనే మాల్దీవుల నుండి బలగాలను తొలగించేందుకు భారత్ అంగీకరించింది. అయితే భారత సైనిక బలగాల స్థానంలో వచ్చిన సాంకేతిక బృందం కూడా వెళ్ళిపోవాలని ముయిజు కోరుతున్నారు.

బిసిలకు 50 ఏళ్లకే పింఛను


(మొదటి పేజీ తరువాయి)

అప్‌గ్రేడ్ చేయడం, షరతులు లేకుండా విదేశీ విద్య అమలు, పిజి విద్యార్థులకు కూడా ఫీజురీయంబర్స్‌మెంట్ మెరిట్ పునరుద్ధరణ, స్టడీ సర్కిల్, విద్యోన్నతి పథకాలు పున:ప్రారంభిస్తామని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి నలుగురు రెడ్లతో పెత్తందారీ రాజకీయాలను చేస్తున్నారని తెలిపారు. మంగళగిరిలో 20 వేల టిడ్కో ఇళ్లు నిర్మించడంతోపాటు మంగళగిరిలో నివాసం ఉండే ప్రతి ఒక్కరికీ హక్కులు కల్పిస్తూ ఇంటి పట్టాలు ఇస్తామని చెప్పారు. అమరావతి (తాడేపల్లి) పరిధిలో యువన్ను ఎత్తివేస్తామని, తద్వారా భూములు అమ్ముకోవచ్చన్నారు. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

శాసించే స్థాయికి బిసిలు : పవన్‌కల్యాణ్

బిసిలకు సాధికారత ఉండాలని, యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి రావాలని జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సంపద సృష్టించే స్థాయికి ఎదిగేలా బిసిలకు అండగా ఉంటామని చెప్పారు. మత్స్యకారుల కోసం తీర ప్రాంతంలో ప్రతి 30 కిలోమీటర్లకు ఒక జెట్టీ ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. వైసిపి పాలనలో 300మంది బిసిలను చంపేశారని, వైసిపిలో ఉన్న బిసి నేతలు కూడా పునరాలోచించుకోవాలని సూచించారు. బడ్జెట్‌లో మూడో వంతు బిసిలకే అనిచెప్పి పూర్తిగా విస్మరించారన్నారు. బిసిలకు రక్షణ చట్టం అవసరమని, అందుకే తాను మద్దతు తెలిపానన్నారు. టిడిపి, జనసేన ప్రభుత్వం వడ్డెర కులస్థులకు ఆర్థిక పరిపుష్టి కల్పించడానికి ప్రాధాన్యం ఇస్తుందని పవన్ తెలిపారు. బిసిలు ఐక్యంగా ఉండి టిడిపి, జనసేన కూటమిని గెలిపించుకోవాలని కోరారు. గంగవరం నిర్వాసితులు సహా అందరికీ న్యాయం చేస్తామన్నారు. తమ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మత్స్యకారుల పిల్లలకు ఆదర్శపాఠశాలలు నిర్మిస్తామని వెల్లడించారు. ఈ సభలో సీనియర్ నేతలు అచ్చెన్నాయుడు, యనమల రామకృష్ణుడు, కొణతాల రామకృష్ణ, కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణరావు, నిమ్మల కిష్టప్ప, బీదా రవిచంద్ర, కాలవ శ్రీనివాసులు, గౌతు శిరీష, కిమిడి కళా వెంకటరావు, కూన రవికుమార్, పితాని సత్యనారాయణ, శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పంచుమర్తి అనూరాధ, దువ్వారపు రామారావు, జనసేన నేతలు పోతిన మహేష్, బి.శ్రీనివాసయాదవ్, బొమ్మిడి నాయకర్, సిహెచ్ శ్రీనివాస్ ప్రసంగించారు.

మనతోపాటు పెంచండి!



కాకి కడవ కథ మారిందా
చూడండోయ్ మీరు!
పాపం దాహం వేసే పక్షికి
పెట్టండోయ్ నీరు!

వేసవి ఎండలు కాలే కత్తులు
తిరగొద్దోయ్ మీరు
చేతి సంచిలో సీసా నిండా
పట్టుకొండోయి నీరు!

డాబా మీద పక్షుల కోసం
డబ్బాతో నీరుంచండి!
పశువులు, పక్షులు
మన సహజీవులు
మనతో పాటు పెంచండి!

కాకులు లేని లోకంలో
కానరావు ఏ దారులు?
కేకి నృత్యములు
చేయని అడవులు
అడవులు కావు ఎడారులు!

పిల్లల్లారా! పాపల్లారా!
పిట్టలనే ప్రేమించండి
చెట్టు తోడ మాట్లాడండి
పుట్ట చెవిని సడి చేయండి
కప్పగంతులను కొలవండి
చేప సంతులను పెంచండి

కొంగ తపస్సుకు భంగము వలదు
మడిలో జొరబడవద్దండి!
గడబిడ చేయుట మానండి
బాలల్లారా! బంతుల్లారా
ప్రకృతి వాసం మనదండి
ప్రకృతి రక్షణ మనదండి
సాటిజీవులే సోదరులంటూ
ఊరూ వాడా చాటండి!

- కిలపర్తి దాలినాయుడు,
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
రామభద్రపురం.

నేను గీసిన బొమ్మ





నైదాన సిద్ధు,
3వ తరగతి,
ఎంపిపి స్కూలు, పురోహితుని వలస,
సాలూరు,
మన్యం జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

రుతుక్రమంపై కోవిడ్ ప్రభావం

కోవిడ్ మనకు ఎన్నో పాఠాలు నేర్పింది. గుణపాఠాలూ చెప్పింది. రుతుక్రమం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిందని ఎన్నో అధ్యయనాలు వెలుగుచూశాయి. తాజాగా మరో పరిశోధన కూడా ఆ విషయాన్ని మరోసారి రుజువుచేసింది. జిందాల్ గ్లోబల్ బిజినెస్ స్కూల్, ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కరణ్ బాబర్ లింగ ఆధారిత విద్య, ఆరోగ్యంపై చేసిన తాజా పరిశోధనలో ఎన్నో అంశాలు వెలుగుచూశాయి.

కోవిడ్ సమయంలో అత్యంత ప్రభావవంత ప్రాంతాలు, స్వల్ప ప్రభావంత ప్రాంతాలుగా విభజించి లాక్‌డౌన్ విధించారు. అత్యవసరాల సరఫరాపై ప్రభుత్వాలు, స్వచ్ఛందసంస్థలు శక్తివంచన లేకుండా కృషి చేసినా సామాన్యులు ఎంతోమంది ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా నిత్యవసరాల జాబితాలో లభించని శానిటర్ల ప్యాడ్ల కొరత వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు గురయ్యారు. ఇదే ఇప్పుడు పెను ప్రమాదానికి దారి తీసింది. తాజా సర్వేలో కోవిడ్ సమయంలో లోపించిన రుతుక్రమ ఆరోగ్య ప్రభావం ఇప్పటికీ వెంటాడుతూనే ఉందని తేలింది.

కఠిన లాక్‌డౌన్ నిబంధనలు అమలులో ఉన్న ప్రాంతాల్లో, స్వల్ప నిబంధనలు ఉన్న ప్రాంతాలతో పోల్చిచూసినప్పుడు రుతుక్రమంలో ఉన్న బాలికల్లో కఠిన నిబంధనలు ఉన్న చోట 53 శాతం మందికి శానిటరీ ప్యాడ్లు అందలేదు. దీంతో 2020 కోవిడ్ సమయంలో ఆ ప్రాంతాల్లో శానిటరీ ప్యాడ్ల వినియోగం 16 శాతానికి పడిపోయింది. గ్రామీణ జిల్లాల్లో ఈ నిష్పత్తి మరింత దిగజారి 25 శాతానికి చేరుకుంది.




'లాక్‌డౌన్ సమయంలో శానిటరీ ప్యాడ్ల లభ్యత చాలా కష్టమైంది. మార్కెట్లోని దుకాణాలు మూసివేయబడ్డాయి. దీంతో మాకు వేరే మార్గం కనిపించలేదు' అని నాటి పరిస్థితిని గుర్తుచేసుకుంది తూర్పు బీహార్ ప్రాంత హార్డియా గ్రామ నివాసి 19 ఏళ్ల యువతి. ఈ అనుభవం ఆమెది మాత్రమే కాదు.. ఎంతోమంది ఆ సమయంలో ఇబ్బందులు పడ్డారు. 'మా గ్రామంలో శానిటరీ ప్యాడ్లను పంపిణీ చేయాలని నేను, నా స్నేహితులు ఎంతో ప్రయత్నించాం. కానీ అవి సాధారణ రోజుల్లో కంటే ఎక్కువ ధరకు విక్రయించారు' అని ఆమె చెబుతోంది.

'డిస్పోజబుల్ ప్యాడ్లను బ్లాక్ మార్కెట్‌లో అమ్మారు. నేను రెట్టింపు ధర ఇచ్చి కొనుగోలు చేయాల్సి వచ్చింది' అని తన అనుభవాన్ని చెప్పింది 27 ఏళ్ల మరో యువతి.

మన దేశంలో అనాదిగా రుతుక్రమం చుట్టూ ఎన్నో అపోహలు ఉన్నాయి. రుతుక్రమ పరిశుభ్రత, ఆరోగ్యంపై చాలా మందికి అవగాహన లేదు. రుతుక్రమంలో ఉండడం పవిత్రతకు భంగం కలిగించడమన్న ధోరణి సమాజంలో పాతుకుపోయింది. ఈ అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని దేశంలో 2011 నుండి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. పాఠశాలల్లో శానిటరీ ప్యాడ్ల పంపిణీ చేశారు. అయితే కోవిడ్ సమయంలో మళ్లీ పరిస్థితులు మొదటికి వచ్చాయి. ముఖ్యంగా రుతుక్రమ ఆరోగ్యం తీవ్రంగా ప్రభావితమైంది. మార్కెట్లో ఉత్పత్తులు లభించక, పాత పద్ధతులనే చాలామంది అనుసరించారు. ఈ ప్రభావం వారి జననేంద్రీయ ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. లాక్‌డౌన్ తరువాత ఈ సమస్యలతో ఆస్పత్రులకు వచ్చేవారి సంఖ్య పెరిగిందని పరిశోధనలో తేలింది.

కోవిడ్ సమయంలో వనరులన్నీ వైరస్ వ్యాప్తి నిరోధ అంశాల వైపే మళ్లించారు. శానిటరీ ప్యాడ్లను పూర్తిగా విస్మరించారు. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతోందని పరిశోధన స్పష్టం చేసింది. ఒత్తిడి, దీర్ఘకాలిక సమస్యలు వేధిస్తున్న ఎందరో కోవిడ్ సమయంలో రుతుక్రమంలో సరైన వసతులు లభించకపోవడం వల్లనే అని ప్రొఫెసర్ చెబుతున్నారు.

ఇల్లు చల్లగా ఉండాలంటే ...



మార్చి నెలకే ఎండలు మండిపోతున్నాయి. ముందుముందు వాతావరణం మరింత వేడెక్కుతుంది. దీంతో నగర ప్రజానీకం ఉక్కపోతతో సతమతమవ్వడం ఖాయం. ఈ పరిస్థితుల్లో ఇంటి వాతావరణంలో కొన్ని మార్పులు చేసుకుంటే వేసవి ఉష్ణోగ్రతల నుండి కొంత ఉపశమనం పొందవచ్చు.

మొక్కలు పెంచాలి..

- వేసవి కాలంలో ఇల్లు చల్లగా ఉండాలంటే.. ముందుగా ఇంట్లో ఉండే వేడి బయటకు వెళ్లాలి. అలాగే బయట వేడి ఇంట్లోకి రాకుండా చూసుకోవాలి. ఇంటి చుట్టు పెద్ద పెద్ద మొక్కలు ఉంటే పరవాలేదు. అలా లేని వాళ్లు కిటీల వద్ద, గుమ్మాల వద్ద కుండీల్లో మొక్కల్ని పెంచుకుంటే ఎండ వేడి ఇంట్లోకి పెద్దగా రాదు. అలాగే ఇంటి లోపల కూడా మొక్కలను పెంచుకుంటే మంచి గాలి అందుతుంది.

తెలుపు వస్త్రాలను ఉపయోగించాలి :

- వేసవి కాలంలో వీలైనంత వరకూ తెలుపు రంగు చేనేత వస్త్రాలను ధరించాలి. తెలుపు దుస్తులు ఎండ వేడి నుంచి కాపాడతాయి. ఇంటికి కూడా తెలుపు రంగు ఉన్న డోర్లు ఉపయోగించడం మంచిది. వీటి వలన ఇంట్లోకి ప్రవేశించే వేడి తగ్గుతుంది.

ఐస్ క్యూబ్స్‌ని ఉంచాలి :

- ఇంట్లో ఫ్యాన్‌కి ఎదురుగా లేదా.. కిటికీల దగ్గర ఓ చిన్న పాత్రలో ఐస్ క్యూబ్స్ వేసి ఉంచితే, ఫ్యాన్ నుంచి, కిటికీల నుంచి వచ్చే వేడి గాలి.. గదిని చల్లగా మార్చుతుంది.
- ఇంట్లో ఎక్కువ కాంతిని ఇచ్చే లైట్ల కంటే.. తక్కువ కాంతిని ఇచ్చే లైట్లను ఉపయోగించడం మేలు. ఎక్కువ కాంతి లైట్లు.. అధిక వేడిని ఉత్పత్తి చేస్తాయి. దీని వల్ల కూడా ఇంట్లో వేడి ఎక్కువగా ఉంటుంది.

కర్బూజ భలే మజా!

వేసవిలో శరీరం కోల్పోయే నీటిని తిరిగి అందించడంలో కర్బూజ పండు బాగా ఉపయోగపడుతుంది. ఈ కాలంలో తరచూ కర్బూజని తీసుకోవడం ద్వారా శరీరానికి కావల్సిన పోషకాలను అందించవచ్చు. ఇందులోని ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం.



- కర్బూజాలో అత్యధికంగా 92 శాతం నీరు ఉంటుంది. దప్పిక తీర్చటంతో పాటు శరీరంలోని నీటిశాతాన్ని కాపాడి తక్షణ శక్తినిస్తుంది. వేసవిలో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడానికి, వేడి తగ్గించడానికి సహాయపడుతుంది.
- కర్బూజాలో ఎ, సి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. పోషక విలువలు ఎక్కువగా ఉండటం వల్ల శరీరంలో ఫ్లూయిడ్స్‌ను బ్యాలెన్స్ చేస్తాయి.
- ఒక కప్పు కర్బూజ ముక్కల్ని తింటే 40 శాతం లైకోపెన్ లభిస్తుంది. దీనివల్ల గుండె సమస్యలు దరిచేరవు. అధిక రక్తపోటు తగ్గించటంతో పాటు రక్తంలోని చక్కెర శాతాన్ని బ్యాలెన్స్ చేసి డయాబెటిస్‌ను నియంత్రిస్తుంది.
- కర్బూజలో కొలెస్ట్రాల్ ఉండదు. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. కర్బూజా విత్తనాల్లో ఉండే పొటాషియం బెల్లీ ఫ్యాట్ కరగడానికి సహాయపడుతుంది.
- వేసవిలో కర్బూజ పండు ముక్కలతో పాటు జ్యూస్ తాగటం వల్ల మెరుగైన ఆరోగ్యం పొందవచ్చు. కర్బూజ తినడం వల్ల కిడ్నీలో రాళ్లు కరిగిపోతాయని నిపుణులు సూచిస్తున్నారు. అజీర్తి, ఎగ్జియా, యూరిన్ ఇన్ఫెక్షన్ వంటి సమస్యలకు కర్బూజ చక్కటి పరిష్కారం.
- కర్బూజలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే వైట్ బ్లడ్ సెల్స్ ఉత్పత్తి చేయడానికి, ఇన్ఫెక్షన్స్‌తో పోరాడటానికి, అల్సర్ల నివారణకు సహాయపడుతుంది.
- కర్బూజలో ఉండే డైటరీ ఫైబర్ మలబద్ధక సమస్యను నివారిస్తుంది. ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల నరాలు, కండరాలు ఉత్తేజమవుతాయి. దీనివల్ల ప్రశాంతంగా నిద్ర పడుతుంది.
- కర్బూజా తొక్కలో ఉండే పోషకాలు పంటి నొప్పిని నివారిస్తాయి. నీటిలో కర్బూజా తొక్కను ఉడికించి, ఆ నీటితో మౌత్‌వాష్ చేసుకుంటే పంటినొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది.



'భీమా' పూర్తిగా పోలీస్ స్టోరీనే

భీమా సినిమా మొత్తం పోలీస్ స్టోరీగానే సాగుతుందని హీరో గోపీచంద్ చెప్పారు. ఎ.హర్ష దర్శకత్వంలో ఆయన నటించిన చిత్రం ప్రచార కార్యక్రమంలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'కో ప్రొడ్యూసర్ శ్రీధర్, హర్షను పరిచయం చేయటంతో ఆయన్ని ఒక పోలీస్‌స్టోరీ కావాలని అడిగాను. ఆయన భీమా స్టోరీ చెప్పారు. ఇందులో ఉన్న సెమీ ఫాంటసీ ఎలిమెంట్ బాగా నచ్చడంతో ఈ సినిమా చేశాను. ఇంతకుముందు నేను చేసిన 'గోలీమార్' గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో ఉంటే, 'ఆంధ్రుడు' ప్రేమపై ఆధారపడి వుంటుంది. కానీ భీమా పూర్తిగా పోలీస్ స్టోరీ. ఇది పూర్తిగా కమర్షియల్ మూవీ. ఇందులో అన్ని ఎమోషన్స్ ఉంటాయి' అని వివరించారు.

సాహస యాత్రలా సాగింది చాందిని



'గామి సినిమా ప్రయాణమంతా ఓ సాహస యాత్రలా సాగింది. నేను ఈ ప్రాజెక్టు మొదటి రోజు నుంచి ఉన్నాను. వారణాసి, కశ్మీర్, హిమాలయాలు.. ఇలా ఎన్నో సుందర ప్రదేశాల మధ్య సాగింది. కుంభమేళాలో అఘోరాల మధ్య కూడా చిత్రీకరణ జరిగింది' హీరోయిన్ చాందినీ చౌదరి చెప్పారు. విష్వక్‌సేన్ ప్రధాన పాత్రలో విద్యాధర్ కాగిత తెరకెక్కించిన చిత్రం 'గామి'. కార్తీక్ శబరీష్ నిర్మించారు. ఈ సినిమా ఈనెల 8న విడుదల కానుంది. ఈ సందర్భంగా చాందినీ చౌదరి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'కొన్ని కథలు విన్నప్పుడు నన్ను నేను నియంత్రించుకోలేను. 'గామి' కథ విన్నప్పుడు నాకు అలాంటి అనుభూతే కలిగింది. నా మనసుకు చాలా తృప్తినిచ్చిన చిత్రమిది' అని వివరించారు.

'లక్కీ భాస్కర్' సుమతి



దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతోన్న తాజా చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో వస్తోన్న ఈ ప్రాజెక్టులో మీనాక్షి చౌదరి నటిస్తున్నట్లు గతంలోనే ప్రకటించారు. తాజాగా ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ని చిత్రబృందం విడుదలచేసింది. ఈ చిత్రంలో ఆమె సుమతి అనే పాత్రలో కనిపించనున్నట్టుగా పరిచయం చేశారు. ఈ చిత్రానికి జివి ప్రకాష్ సంగీతం అందిస్తుండగా సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ 4 సినిమాస్ నిర్మాణం వహిస్తున్నారు.


రికార్డ్ బ్రేక్ సక్సెస్ ఖాయం



రికార్డ్ బ్రేక్ సినిమా నిజంగా సక్సెక్ కావటం ఖాయమని దర్శకుడు చదలవాడ శ్రీనివాసరావు అన్నారు. శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర ఫిలిమ్స్ బ్యానర్‌పై చదలవాడ పద్మావతి నిర్మించిన చిత్రమిది. ఈనెల 8న సినిమా విడుదల సందర్భంగా విశేషాలను మీడియాకు వెల్లడించారు. "బిచ్చగాడు తర్వాత కంటెంట్ ఉన్న సినిమాలను ప్రజలు ఆదిరిస్తున్నారు. బడ్జెట్ పెద్దదా? చిన్నదా? అని కూడా చూటం లేదు. అందుకే ప్రజల మనసుకి హత్తుకునే విధంగా చాలా ఖర్చుపెట్టి ఈ సినిమాను నిర్మించాం. గ్రాఫిక్స్ అద్భుతంగా వచ్చాయి." అని చెప్పారు. ఈ సినిమాలో నిహార్, నాగార్జున, రగ్గా ఇఫ్తాకర్, సత్యకృష్ణ, సంజన, తుమ్మల ప్రసన్న కుమార్, శాంతి తివారీ, కాశీ విశ్వనాథ్ తారాగణంగా ఉన్నారు.

మల్టీస్టారర్‌గా 'ఎన్‌బీకే-109'

బాలకృష్ణ చేయబోతున్న 'ఎన్‌బీకే 109' చిత్రం మల్టీస్టారర్‌గా రాబోతోంది. ఈ చిత్రంలో బాలకృష్ణతో పాటు దుల్కర్ సల్మాన్, అడివి శేషు నటించనున్నారు. దర్శకుడు పరశురామ్ దగ్గర పనిచేసిన ఓ యువ దర్శకుడు చెప్పిన కథ నచ్చడంతో ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందనేది తాజా సమాచారం. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు వెల్లడికానున్నాయి.





తెరపైకి మళ్లీ 'తారే జమీనే' కాంబో

బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ కొంతకాలంగా ఏ సినిమాల ప్రకటన చేయలేదు. తాజాగా ఆయన కొత్త ప్రాజెక్ట్‌కి సంబంధించిన ఓ ఫొటో ఒకటి బయటకు వచ్చింది. ఈ ప్రాజెక్ట్ కోసం 16 ఏళ్ళ కాంబినేషన్‌ని.. అమీర్ ఇప్పుడు మళ్ళీ రిపీట్ చేస్తున్నారు. 2007లో విడుదలైన 'తారే జమీన్' చిత్రంలో నటించిన ఎనిమిదేళ్ల బాలుడు 'దార్శీల్ సఫారీ'తో కలిసి ఆయన స్క్రీన్ పంచుకోనున్నారు. ఈ రీ యూనియన్ గురించి దార్శీల్ ఒక పోస్ట్ చేశారు.. '16 ఏళ్ళ తరువాత మళ్ళీ ఇప్పుడు కలిసి నటించబోతున్నాం. ఎమోషనల్‌గా ఉంది. మరో నాలుగు రోజుల్లో దీనికి సంబంధించిన అనౌన్స్‌మెంట్ రాబోతుంది. ఎదురు చూస్తూ ఉండండి' అని దార్శీల్ తన ఇన్‌స్టాలో రాసుకొచ్చారు.

గెలవాలంటే చెమటోడ్చాల్సిందే..!

- **రేపటినుంచి భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య ఐదో టెస్ట్**

హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం



ధర్మశాల: భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య ఐదో, చివరి టెస్ట్ గురువారం నుంచి ప్రారంభం కానుంది. ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి టెస్ట్ ఓడిన టీమిండియా.. ఆ తర్వాత జరిగిన మూడు టెస్టుల్లో ఘన విజయం సాధించి సిరీస్‌ను ఇప్పటికే కైవసం చేసుకుంది. హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ చివరి సెషన్ బౌలర్లకు సహకరించనుంది. ప్ర ఇక్కడి వాతావరణం -4డిగ్రీల సెంటీగ్రేడ్‌కు పడిపోతుంది. అలాగే సాయంత్రంపూట చిరుజల్లులు కురిసే ఛాన్స్ ఉంది. ఇక్కడి వాతావరణం చల్లగా ఉండడంతో బౌలర్ల ఆధిపత్యం చెలాయించొచ్చు. మ్యాచ్ జరిగే ఐదురోజుల్లో రెండురోజుల తప్పనిసరిగా చిరుజల్లులు కురిసే అవకాశముందని ఇక్కడి వాతావరణ శాఖ ముందే హెచ్చరించింది. పూర్తి మ్యాచ్ సూర్యకిరణాల వెలుగుతో జరగడం కష్టం. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ పేసర్లపై భారం వేయగా.. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఈ టెస్ట్‌కు బుమ్రాకు విశ్రాంతి నిచ్చాడు. రోహిత్ కూడా పేసర్లనే నమ్ముకుంటే సిరాజ్, ముఖేష్, ఆకాశ్ దీప్‌లలో ఇద్దరికి చోటు దక్కడం ఖాయం. 2017లో చివరిసారిగా ఈ మైదానంలో భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్‌లో భారత్ 8వికెట్ల తేడాతో ఆసీస్‌ను చిత్తుచేసింది. రవీంద్ర జడేజాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించగా.. అతడు నాలుగు వికెట్లు తీయడంతోపాటు 63పరుగులు చేసి టీమిండియా గెలుపులో కీలకపాత్ర పోషించాడు.

రింకూ సింగ్‌కు పిలుపు..

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్తు సంపాదించాలంటే ఇంగ్లండ్‌ను ఆఖరి టెస్ట్‌లోనూ చిత్తుచేయాలని రోహిత్ సేన భావిస్తోంది. ఈ క్రమంలో బిసిసిఐ ఆఘ మేఘాలమీద ధర్మశాలకు టీమిండియా నయా ఫినిషర్ రింకూ సింగ్‌ను పిలిపిచ్చింది. టెస్టు జట్టులో రింకూ భాగం కానప్పటికీ భారత జట్టుతో కలిసి సందడి చేశాడు. ఫొటో షూట్‌లలో పాల్గొన్నాడు. జూన్‌లో జరగనున్న టి20 ప్రపంచకప్ కోసం ఈ ఫొటో సెషన్ జరుగుతున్నట్లు సమాచారం. వరల్డ్ కప్‌కు ఎంపికయ్యే ప్రాబబుల్స్‌తో ఫొటో సెషన్‌ను బిసిసిఐ నిర్వహించింది. ఐపీఎల్‌తో పాటు ఇటీవల జరిగిన దక్షిణాఫ్రికా, అఫ్గానిస్థాన్ టీ20 సిరీస్‌లో రింకూ సత్తాచాటిన విషయం తెలిసిందే. మ్యాచ్‌లను ముగించే సత్తా ఉన్న రింకూ టాలెంట్‌కు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ రాహుల్ ద్రవిడ్ ఫిదా అయ్యారు. దీంతో టి20 మెగాటోర్నీలో రింకూ స్థానం ఖరారైనట్లు పరోక్షంగా తెలుస్తోంది.

ఇంగ్లండ్ టెస్టు సిరీస్ ముగిసిన అనంతరం మార్చి 22 నుంచి జరగనున్న ఐపిఎల్‌లో భారత ఆటగాళ్లు పాల్గొననున్నారు. ఐపిఎల్ ముగిసిన తర్వాత వరల్డ్ కప్ కోసం అమెరికా, వెస్టిండీస్‌కు టీమిండియా పయనం కానుంది.

గెలుపు నీదా.. నాదా..?

విదర్భ-మధ్యప్రదేశ్ రంజీ సెమీస్..

నాగ్‌పూర్: రంజీట్రోఫీ రెండో సెమీస్‌లో గెలుపు ఇరుజట్లను ఊరిస్తోంది. రెండో ఇన్నింగ్స్‌లో విదర్భ జట్టు 402పరుగులకు ఆలౌట్ కావడంతో మధ్యప్రదేశ్ ముందు 321పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో మధ్యప్రదేశ్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో నాల్గోరోజు ఆట ముగిసే సమయానికి 6వికెట్లు నష్టపోయి 228పరుగులు చేసింది. మరో 93పరుగులు చేస్తే మధ్యప్రదేశ్‌కు, మరో నాలుగు వికెట్లు కూల్చితే విదర్భ జట్టుకు విజయం దక్కనుంది. మరో రోజు ఆట మిగిలి ఉన్న ఈ మ్యాచ్‌లో ఏ జట్టును గెలుపు వరించేనన్నది ఇప్పుడు ఆసక్తికరం. 321 పరుగుల లక్ష్య ఛేదనలో భాగంగా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి మధ్యప్రదేశ్.. 228 పరుగులకు 6 కీలక వికెట్లు కోల్పోయింది. తొలి ఇన్నింగ్స్‌లో విదర్భ.. 170 పరుగులకు ఆలౌట్ కాగా.. మధ్యప్రదేశ్ 252 పరుగులు చేసింది. 82 పరుగుల తొలి ఇన్నింగ్స్ లోటుతో రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన విదర్భ.. 402 పరుగుల భారీ స్కోరు సాధించింది. యశ్ రాథోడ్ (141), అకాశ్ వాడ్కర్ (77), అమన్ మోఖాడె (59)లు రాణించారు. ఫలితంగా విదర్భ.. మధ్యప్రదేశ్ ఎదుట 321 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. భారీ ఛేదనలో మధ్యప్రదేశ్‌కు ఆరో ఓవర్లోనే తొలి షాక్ తగిలింది. హిమాన్షు మంత్రి(8) త్వరగానే ఔటయ్యాడు. కానీ రెండో వికెట్‌కు యశ్ దూబే(94), హర్ష్ గాలి(67)106 పరుగులు జోడించారు. ఈ జోడీని యశ్ ఠాకూర్ విడదీశాడు. ఆ తర్వాత వచ్చిన ఆటగాళ్లలో ఒక్కరు కూడా 20 పరుగులు కూడా చేయలేదు. సాగర్ సోలాంకి (12), శుభ్‌మన్ ఎస్ శర్మ (6), వెంకటేశ్ అయ్యర్ (19) లు విఫలమయ్యారు. నాలుగో రోజు ఆట మరో మూడు ఓవర్లలో ముగుస్తుందనగా 94 పరుగులు చేసి సెంచరీ దిశగా సాగుతున్న యశ్ దూబేను సర్వతె ఔట్ చేయడంతో మధ్యప్రదేశ్ ఆరో వికెట్ కోల్పోయింది. ఇక ఆ జట్టులో మిగిలింది టెయిల్‌ఎండర్లే. రంజీ రెండో సెమీస్‌లో తమిళనాడును ఓడించిన ముంబయి ఇప్పటికే ఫైనల్ చేరిన విషయం విధితమే.

డబుల్స్‌లో భారత షట్లర్లు శుభారంభం

ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ



పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత డబుల్స్ జోడీలు శుభారంభం చేశాయి. మంగళవారం జరిగిన ఫ్రెంచ్ ఓపెన్ సూపర్-750 తొలిరౌండ్ పోటీలో పురుషుల జంట టాప్‌సీడ్ సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి-చిరాగ్ శెట్టి జోడీ 21-13, 24-22తో కేవలం 47 నిమిషాల్లోనే 12వ ర్యాంకర్ మలేషియా జంటపై విజయం సాధించారు. తొలి సెట్‌ను సునాయాసంగా నెగ్గిన సాత్విక్-చిరాగ్‌కు రెండో సెట్‌లో అనూహ్యంగా ప్రతిఘటన ఎదురైంది. పోటాపోటీగా సాగి ఆ గేమ్‌లో సాత్విక్ జంట 24-22తో చేజిక్కించుకొని రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లారు. రెండోరౌండ్‌లో మలేషియాకే చెందిన డబుల్స్ జోడీతో తలపడనున్నారు. ఇక మహిళల డబుల్స్‌లో త్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ జోడీ కూడా శుభారంభం చేసింది. తొలిరౌండ్‌లో 16-21, 21-19, 21-17తో భారత్‌కే చెందిన అశ్విని పొన్నప్ప-తానీసా కాస్ట్రోను చిత్తుచేశారు.

సుమిత్ నగాల్ బోణి

న్యూయార్క్ : భారత టెన్నిస్ స్టార్ ఆటగాడు సుమిత్ నగాల్ మరో విజయం సాధించాడు. అమెరికాలో జరుగుతున్న ఇండియన్ వెల్స్‌లో బోణీ కొట్టాడు. తొలిసారి ఈ టోర్నీలో తలపడుతున్న నగాల్.. అమెరికాకు చెందిన స్టెఫాన్ డొస్టానిక్‌ను వరుససెట్లలో ఓడించాడు. 97వ ర్యాంకర్ అయిన నాగల్ 'వైల్డ్ కార్డ్' ఎంట్రీతో ఈ టోర్నమెంట్‌లో ప్రవేశించి.. స్టెఫాన్‌ను రెండు సెట్లలోనే చిత్తుచేశాడు. 68 నిమిషాల పాటు సాగిన పోరులో 6-2, 6-2తో ఓడించి ఫైనల్ క్వాలిఫయింగ్ రౌండ్‌కు అర్హత సాధించాడు. ఫైనల్ రౌండ్‌లో దక్షిణకొరియాకు చెందిన సియాంగ్ చాన్ హాంగ్‌ను నగాల్ ఢీకొట్టనున్నాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68